7-009316

Vol. III
No. 1

29th February, 1980,
(Friday)
10 Phalgun, 1901 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | Pages |
|---|---|
| Oral Answers to Questions. | .. 1 |
| Short Notice Question and Answer. | .. 23 |
| Written Answer to Question. | .. 25 |
| Matter Under Rule 329: | |
| re: Arrest of 42 Persons of Bodlada Village of Mahaboobabad Taluk, Warangal District. | .. 25 |
| Business of the House. | .. 28 |
| Papers Laid on the Table. | .. 32 |
| Annual Financial Statement (Budget) for 1980-81. | .. 33 |
| Non-official Business: | |
| Non-official Resolution: | |
| re: Steps to improve the living conditions of the Agricultural Labourers. | .. 68 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1981

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker : | .. | Sri D. Kondaiah Chowdary. |
| Deputy Speaker : | .. | Sri K. Prabhakar Reddy. |
| Panel of Chairmen : | .. | 1. Smt. D. Indira. |
| | | 2. Sri A. Eswara Reddy. |
| | | 3. Sri K. Govinda Rao. |
| | | 4. Sri N. Ganapati Rao. |
| | | 5. Sri P. Goverdhan Reddy. |
| | | 6. Sri K. B. Siddaiah |
| Secretary : | .. | Sri E. Sadasiva Reddy. |
| Joint Secretary : | .. | Sri D. L. Narasimham. |
| Deputy Secretary : | .. | Sri M. Ramanadha Sastry. |
| Assistant Secretaries : | .. | 1. Sri S. Purnananda Sastry. |
| | | 2. Sri Md. Ghouse Khan. |
| | | 3. Sri T. L. Balaram. |
| | | 4. Sri M. Viswanatham. |
| | | 5. Sri J. V. Ramana Murthy. |
| | | 6. Sri P. Bashaiah. |
| | | 7. Sri A. V. G. Krishna Murthy. |
| Chief Reporter : | .. | Sri Habeeb Abdur Rahman. |

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

Speaker: .. Sri D. Kondiah Chowdary.

Deputy Speaker: .. Sri K. Prabhakar Reddy.

Panel of Chairmen: ..
1. Sri A. Eswara Reddy.
2. Smt. M. N. Vijayalakshmi Devi.
3. Sri S. Alwar Dass.
4. Sri K. B. Siddayya.
5. Sri S. Sambiah.
6. Sri K. Govinda Rao.

Secretary: .. Sri E. Sadasiva Reddy.

Joint Secretary: .. Sri D. L. Narasimham.

Assistant Secretaries:
1. Sri M. Ramanadha Sastry.
2. Sri S. Purnananda Sastry.
3. Sri R.N. Sharma.
4. Sri Md. Ghouse Khan.
5. Sri T. L. Balaram.
6. Sri M. Vishwanatham.
7. Sri P. Bashaiah.
8. Sri A. V. G. Krishna Murthy.
9. Sri V. S. R. Sarma.

Chief Reporter .. Sri Habeeb Abdur Rahman.

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

Speaker : .. Sri D. Kondaiah Chowdary.

Deputy Speaker : .. Sri K. Prabhakar Reddy.

Panel of Chairmen : .. 1. Smt. D. Indira,
2. Sri A. Eswara Reddy.
3. Sri K. Govinda Rao.
4. Sri N. Ganapati Rao.
5. Sri P. Goverdhan Reddy.
6. Sri K. B. Siddaiah.

Secretary : .. Sri B. Sadasiva Reddy.

Joint Secretary : .. Sri D. L. Narasimham.

Deputy Secretary : .. Sri M. Ramanadha Sastry.

Assistant Secretaries : .. 1. Sri S. Purnananda Sastry.
2. Sri Md. Ghouse Khan.
3. Sri T. L. Balaram.
4. Sri M. Viswanatham.
5. Sri J. V. Ramana Murthy.
6. Sri P. Bashaiah.
7. Sri A. V. G. Krishna Murthy.

Chief Reporter : . Sri Habeeb Abdur Rehman.

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

Speaker : .. Sri D. Kondaiah Chowdary.

Deputy Speaker : .. Sri K. Prabhakar Reddy.

Panel of Chairmen : .. 1. Smt. D. Indira.

2. Sri A. Eswara Reddy.
3. Sri K. Govinda Rao.
4. Sri N. Ganapati Rao.
5. Sri P. Goverdhan Reddy.
6. Sri K. B. Siddaiah

Secretary : .. Sri E. Sadasiva Reddy.

Joint Secretary .. Sri D. L. Narasimham.

Deputy Secretary : Sri M. Ramanadha Sastry.

Assistant Secretaries :

1. Sri S. Purnananda Sastry.
2. Sri Md. Ghouse Khan.
3. Sri T. L. Balaram.
4. Sri M. Viswanatham.
5. Sri J. V. Ramana Murthy.
6. Sri P. Bashaiah.
7. Sri A. V. G. Krishna Murthy.

Chief Reporter : .. Sri Habeeb Abdur Rahman.

# THE ANDRHA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| Speaker : | .. Sri D. Kondaiah Chowdary. |
| Deputy Speaker : | .. Sri K. Prabhakar Reddy. |
| Panel of Chairmen : | .. 1. Smt. D. Indira. |
| | 2. Sri A. Eswara Reddy. |
| | 3. Sri K. Govinda Rao. |
| | 4. Sri N. Ganapati Rao. |
| | 5. Sri P. Goverdhan Reddy. |
| | 6. Sri K. B. Siddaiah. |
| Secretary : | .. Sri E. Sadasiva Reddy. |
| Joint Secretary : | .. Sri D. L. Narasimham. |
| Deputy Secretary : | .. Sri M. Ramanadha Sastry. |
| Assistant Secretaries : | .. 1. Sri S. Purnananda Sastry. |
| | 2. Sri Md. Ghouse Khan. |
| | 3. Sri T. L. Balaram. |
| | 4 Sri M. Viswanatham. |
| | 5. Sri J. V. Ramana Murthy. |
| | 6. Sri P. Bashaiah. |
| | 7. Sri A. V. G. Krishna Murthy. |
| Chief Reporter : | .. Sri Habeeb Abdur Rahman. |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| Speaker : | Sri D. Kondaiah Chowdary. |
| Deputy Speaker : | Sri K. Prabhakar Reddy. |
| Panel of Chairmen : .. | 1. Smt. D. Indira.<br>2. Sri A. Eswara Reddy.<br>3. Sri K. Govinda Rao.<br>4. Sri N. Ganapati Rao.<br>5. Sri P. Goverdhan Reddy.<br>6. Sri K. B. Siddaiah. |
| Secretary .. | Sri H. Sadasiva Reddy. |
| Joint Secretary : .. | Sri D. L. Narasimham. |
| Deputy Secretary : .. | Sri M. Ramanadha Sastry. |
| Assistant Secretaries : .. | 1. Sri S. Purnananda Sastry.<br>2. Sri Md. Ghouse Khan.<br>3. Sri T. L. Balaram.<br>4. Sri M. Viswanatham.<br>5. Sri J. V. Ramana Murthy.<br>6. Sri P. Bashaiah.<br>7. Sri A. V. G. Krishna Murthy. |
| Chief Reporter : | Sri Habeeb Abdur Rahman. |

CONTENTS—(Contd.)

PAGES

Papers Placed on the Table. .. 556

Annual Financial Statement (Budget) for 1980-81:
Voting of Demand for Grants. .. 556

Half-an-Hour Discussion:

re. Removal of the Restrictions Imposed by the Government on "Food-for-Work" Programme. .. 569

Non-official Businesss:

Non-official Resolution:

re: Steps to improve the Living conditions of the Agricultural Labourers. .. 582

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Thirteenth Day of the Sixth Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 29th February, 1980.

The House met at Half-Past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Scheme for Production of Barrack Blankets

146—

*2830-Q.—Sri Poola Subbaiah (Markapur): —Will the Minister for Rural Development and Village Industries be pleased to state:

(a) whether it is a fact that plenty of raw meterial is available in Telengana and Rayalaseema regions for the production of Barrack Blankets;

(b) whether the Director of Khadi and Village Industries Commission has suggested any scheme for production of ten lakh barrack blankets in our State by the Wool Societies;

(c) whether he has also suggested that necessary finishing plants would also be set-up by the commission once significant levels of production were reached; and

(d) if so, the steps taken by the Government for the production of the barrack blankets?

గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి. శేషావతారం) :-(ఎ) అవునండీ.

(బి) మనరాష్ట్రంలో, ఉన్న సంఘాల ద్వారా 65 వేల బ్యారక్ దుప్పట్ల తయారీకి మాత్రం (పది లక్షలు కాదు) బొంబాయిలోని, ఖాదీ-గ్రామ పరిశ్రమల కమీషన్ డైరెక్టరు ఒక పథకాన్ని సూచించారు.

(సి) అవునండీ.

(డి) రాష్ట్రంలో బ్యారక్ దుప్పట్ల తయారీకి అవసరమయిన చర్యల గురించి ఖాదీ-గ్రామ పరిశ్రమలకమీషను 1978 జూలై లో జరిపినసమావేశంలో చర్చించడం జరిగింది. ఈ దుప్పట్ల తయారీని చేపట్టేందుకు గాను, రాష్ట్ర ఖాదీ బోర్డు,

*An asterisk before the name indicates confirmation by the Member.

వరంగలులోను, కరీంనగర్ జిల్లా ముల్కానూరులోను గల ఉన్ని చేనేత సహకార సంఘాలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. కొత్త యూనిట్లను ప్రారంభించడానికి ఉత్పత్తిని పెంపొందింపజేయడానికి కూడా చర్యలు తీసుకోవడం జరుగుచున్నది.

శ్రీ పూల సుబ్బయ్య:— బ్లాంకెట్, కంబళ్లు తయారీలో వెనుకబడడం వల్ల కర్ణాటకవారు తయారుచేసి ఆ ప్రాంతంలో ఉండే వారికి అమ్మి లక్ష రూపాయలు మన రాష్ట్రం నుండి తీసుకొని పోతున్నారు. మనకు ముడి పదార్థం పుష్కలంగా వున్నది. మెషినరి సెటప్‌లో విఫలం అయిన కారణంచేత అది జరుగుతున్నది. తక్షణమే డబ్బు కేటాయింపు చేసి పనికి పూనుకుంటారా?

శ్రీ పరకాల శేషావతారం:— మన రాష్ట్రంలో ఉండే ఉన్ని 85 వేల బ్లాంకెట్స్ తయారు చేయడానికి వనరులు ఉన్నాయి. డిఫెన్స్ డిపార్టుమెంట్ వారు యిచ్చే ఆర్డర్స్ అన్నీ ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ వారికి యిస్తారు. వారు ఎంతసేపు కాపిటల్ ఎక్స్‌పెండిచర్‌కు కావలసిన సహాయం వారు ఏమీ చేయడం లేదు. కేవలం వర్కింగ్ కాపిటల్‌కు కావలసిన సహాయం చేస్తున్నారు. అది కూడ ఖాదీబోర్డు ద్వారా చేస్తున్నారు. అందుచేత ఎక్కువ సొసైటీలు దీనిలో పాల్గొనలేక పోతున్నాయి. ఖాదీ అనే సరికి హాండ్‌స్పన్‌గా ఉండేటటువంటి ఈ దారం తగినంత నాణ్యత కలిగి ఉండడం లేదు. దానివల్ల డిఫెన్స్ డిపార్టుమెంట్ నుంచి రిజెక్టు అయి వస్తున్నాయి. ఆ రిజెక్టు అయి పోవడం వల్ల నష్టం సంభవించడం జరిగింది. హాండ్‌స్పన్ దారం కాకుండా వేరే తీసేటటువంటి అవకాశం కల్పిస్తే తప్ప, మిల్ మేడ్ దారం క్రింద తయారు చేస్తే తప్ప దీనికి గట్టితనం ఉండడం లేదు. రిజెక్షన్స్ తగ్గడం లేదు. వూల్ ఎపెక్స్ సొసైటి వారు టేకప్ చేసి ఆ కార్యక్రమాన్ని కూడ నిర్వర్తించడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. అదీ జరుగుతున్న కథ

శ్రీ పూల సుబ్బయ్య:— వర్కింగ్ కాపిటల్ యిస్తున్నారు. కాపిటల్ ఎక్స్‌పెండిచర్ యివ్వడం లేదు అన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం యివ్వవచ్చుగదా? లక్షల కంబళ్ళు, వేల సంఖ్యలో పని కల్పించేటటువంటి కుటీర పరిశ్రమకు వారు వర్కింగ్ కాపిటల్ యిస్తే కాపిటల్ ఎక్స్‌పెండిచర్ మనం పెట్టుకోవచ్చుగదా? అది ఎందుకు ప్రభుత్వం ఆలోచన చేయడం లేదు.

శ్రీ పి. శేషావతారం:— ప్రభుత్వం కాపిటల్ ఎక్స్‌పెండిచర్ యిచ్చి ఈ వర్తకాలను చేసేది లేదు. ఏదైనా బ్యాంక్ ద్వారా రుణ సహాయం యిప్పించే అవకాశం కలుగుతుంది. ఆ విధంగా సంస్థలు ముందుకు వస్తే మన ప్రయత్నం మనకు ఉంటుంది.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్):— ఏ ప్రాంతంలో అధికంగా సున్నితమైన విలువ అయిన బొచ్చు దొరుకుతుందో చెప్పగలరా? ధోల్‌పేటలో కుటీర పరిశ్రమల ద్వారా గొంగళ్ళు తయారు చేస్తున్నారు. బజారులో మహారాష్ట్ర నుంచి వచ్చేదాని పోటీకి ఆగలేక కుటీర పరిశ్రమల నుంచి ఉత్పత్తి చేసినవి ఆగిపోతున్నాయి. దాని గురించి ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ పి. శేషావతారం :— కావలసిన బొచ్చు అంతా తిరుపతిలో దొరుకుతుంది. మన రాష్ట్రంలో మహబూబ్‌నగర్, నల్లగొండ, నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి; కర్నూలు, అనంతపురం జిల్లాలలో విస్తృతంగా దొరుకుతుందనేది భోగట్టా. అయితే ఖాదీ విలేజ్ యిండస్ట్రీస్ కమిషన్ ఫారమ్ అయిన దగ్గర నుంచి, బ్లాంకెట్సు కార్యక్రమము తీసుకొన్న దగ్గర నుంచి క్వాలిటి ఆఫ్ వూల్ దక్షిణ ప్రాంతంలో దొరకడం లేదని, మిలిటరీకి కావలసిన సరుకుమాత్రం ఉత్తరాది నుంచి దిగుమతి చేసుకోవలసి ఉంటుందని దిగుమతి చేసుకొని ప్రాసెస్ చేసి తయారు చేసే సరికి ఖర్చు ఎక్కువ అవుతున్నది. రేటు పెరుగుతున్నది. అందుచేత కాంపిటిషన్‌లో యిబ్బంది పడవలసి వస్తున్నది. కాబట్టి సివిల్ బ్లాంకెట్స్ తయారు చేయడానికి మాత్రమే మన వూల్ ఎక్కువగా ఉపయోగపడుతున్నది.

శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లె):—మన ఉన్ని చాల నాణ్యమైనది అని తమకు తెలుసు. మహబూబ్‌నగర్, నల్లగొండ ఈ ప్రాంతాలలో తయారు అవుతున్న ఉన్ని చాల నాణ్యమైనది. బైట కూడ చాల ఖరీదు వున్నది. అయితే ప్రాసెసింగ్, ఫినిషింగ్ ప్లాంట్ అనేది లేకపోవడంతో బైట వారితో పోటీ చేయలేకుండా వున్నాము. మిలిటరి వారు తీసుకోవడం లేదు. ఫినిషింగ్, ప్రాసెసింగ్, ఈ రెండు ప్లాంట్‌లు పెట్టడానికి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందా?

శ్రీ పి. శేషావతారం :— ఉన్నాయి. ఫినిషింగ్, అండ్ రెయిజింగ్ ప్లాంట్ మన గవర్నమెంట్ ఎసిస్టుచేసి ఏర్పాటు చేయడం జరిగింది. Khadi and Village Commission has since informed that forty microns of wool should be issued for manufacture of blankets. ఆ పార్టీ మైక్రోన్ ఆఫ్ వూల్ అనేది కావలసి వుంటుందని This quality of wool is not available in the South.

శ్రీ పూల సుబ్బయ్య:—బ్యాంక్ నుంచి లోన్ ఇప్పిస్తాము అంటే మనం ఏదైనా యినీషియేటివ్ తీసుకొని వారికి యిప్పిస్తే తయారు చేయడానికి పూనుకుంటారుగాని మనం ఏదైనా యినిషియేటివ్ తీసుకోకుండా యిస్తారు అంటే వేగ్‌గా వుంటుంది. కనుక దయచేసి నిర్దిష్టంగా యిన్‌స్ట్రక్షన్స్ ఈ సందర్భంగా యిస్తారా?

శ్రీ పి. శేషావతారం:— ఇచ్చాము. అలాగ వూల్ ఎపెక్స్ సొసైటి వారు ఆర్డర్స్ తెచ్చుకున్నారు. వారి ఆర్డర్స్ ఫుల్‌ఫిల్ చేయడం కోసం గవర్నమెంట్ వారు ఎసిస్టు చేసి ఫినిషింగ్ అండ్ రెయిజింగ్ ప్లాంట్ వారికి ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వం తోడ్పడింది.

## Adoption of Lottery System on the Tickets Purchased by Passengers of A.P.S.R.T.C. Buses in Twin Cities

147—

*2610 Q.—Sri Kasu Venkata Krishna Reddy (Narasaraopet):— Will the Minister for Transport be pleased to state :

(a) whether there is any proposal before the Government for adopting lottery system on the tickets purchased by the Passengers of

A.P.S.R.T.C. buses in the twin cities of Hyderabad and Secunderabad so that it may be an incentive for the passengers in purchasing tickets; and

(b) whether the Government are aware of any other State which is adopting the said system?

రవాణ, చిన్నతరహా నీటిపారుదల శాఖ మంత్రి (శ్రీ ఎ. వెంగళరెడ్డి):—

(ఎ) లేదండి.

(బి) మన ప్రభుత్వానికి తెలిసినంతవరకు ఈ పద్ధతిని ఏ రాష్ట్రం అమలుపరుచుట లేదు.

శ్రీ పూల సుబ్బయ్య :— నో మినిష్టర్ కాకూడదు. ఎస్ మినిష్టర్ కావాలి. ఇప్పుడు చాల మంది టికెట్స్ కొనుక్కోకుండా పోయేవారు ఉన్నారు. మన పట్టణాలలో కూడ యిది జరుగుతున్నది. అట్లాంటప్పుడు ఈ స్కీమ్‌ను యిన్‌సెంటివ్‌గా పెట్టడం మంచిది. అది ఎందుకు ఆలోచన చేయకూడదు? ఇతర రాష్ట్రాలలో నో అయినా మనం ఎస్ అని చెప్పి అమలు పరచవచ్చు గదా? ఈ స్కీమ్‌ను ఎందుకు చేయడం లేదు?

శ్రీ ఎ. వెంగళరెడ్డి :— వేరే మెథడ్స్ ఎడాప్ట్ చేస్తున్నాము.

Keeping of Boards Indicating The Places of Bus Stops

148—

*2889-Q.—Sri V.Narayanappalanaidu (Ghajapathinagaram):— Will the Minister for Transport be pleased to state:

(a) Whether the R.T.C. authorities will make necessary arrangements to keep boards indicating the places of stops and request stops where R.T.C. buses will halt in various routes;

(b) whether the Government will issue necessary instructions to R.T.C. authorities to make such arrangements immediately, in view of the public convenience; and

(c) If not, the reasons there for?

The Minister for Transport (Sri A. Vengal Reddy) :—(a) Yes, Sir. The Corporation exhibits boards and fixes stage-posts to indicate the places of stops (Stages) and request stops where the Corporation buses will halt to pick up or set down passengers. Instructions in this regard have already been issued to all the Area Managers by Corporation.

(b) & (c) Does not arise in view of the Answer to clause (a) above.

8-40 a.m. శ్రీ బి. మశ్చిందరరావు (సికిందరాబాద్) :— ట్విన్ సిటీస్‌లో బస్సు షెల్టర్సు లేవని పాసెంజర్సు రిప్రజెంటేషన్ యిచ్చారు. దానిపై ప్రభుత్వం

పరిశీలన చేస్తుందా; ఎక్కడెక్కడ అవసరమో అక్కడక్కడ బస్సు షెల్టర్సు నిర్మించడానికి వెంటనే పూనుకుంటుందా ?

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—ఇది కంటిన్యూవస్ ప్రాసెస్. ఎక్కడెక్కడ అవసరమో అక్కడక్కడ కడుతూ ఉంటారు. ముఖ్యమైన చోట్ల కట్టారు.

శ్రీ కె. సత్యనారాయణ :—రిక్వెస్టు స్టాప్స్‌లో బస్సులు ఆగడంలేదు. ప్రయాణీకులు చాలా ఇబ్బంది పడుతున్నారు. శాసనసభ్యులకు, డిపార్టుమెంటుకు అనేక కంప్లెయింట్స్ ఇవ్వడం జరిగింది. ఐనప్పటికి, వారి మొర ఆలకించేవారు లేరు, చాలా అశ్రద్ధ చేస్తున్నారు. ఇప్పటికయినా రిక్వెస్టు స్టాప్స్‌లో బస్సులు ఆపేందుకుగాను ఉత్తర్వులు యిస్తారా ?

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—ఆపాలనే ఉన్నది. ఆపకపోతే ఆపమని చెబుతాము, రిక్వెస్టు స్టాపుల్లో తప్పక ఆపమని యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చి, ఆపిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీమతి జి. ధనసూర్యావతి (నిడమోలు) :—ఈ బస్సు స్టాండ్సులో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో, వర్షాకాలంలో, ఎండాకాలంలో, బస్సు షెల్టర్సు లేక, లెట్రిన్స్ లేక, ఇతర సౌకర్యాలేమీ లేక ముఖ్యంగా స్త్రీలు చాలా ఇబ్బందిపడుతున్నారు, దివి తాలూకా చల్లపల్లిలో అక్కడ బస్సు షెల్టరు లేదు. అక్కడ స్త్రీలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అక్కడ బస్సు స్టాండు, షెల్టరు కట్టడానికి పూనుకోవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—వేయిస్తాను.

శ్రీ బి. మచ్చేంద్రరావు :—సికిందరాబాదు స్టేషన్ దగ్గర బొలారం రూటుకు సంబంధించి షెల్టరు లేదు. బస్సులకు బోర్డులుండవు, ప్రయాణీకులు ఎక్కిన తరువాత బోర్డ్సు మారుస్తూ ఉంటారు. ప్రయాణీకులు చాలా ఇబ్బంది పడుతున్నారు, సక్రమమైన పద్ధతిలో పెట్టడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—చూస్తాను.

## Ten Lakh Houses for Weaker Sections in the State

149—

*4737–Q.-Sri B. Sreeramamurthy (Paravada) :—Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Chief Minister has made a statement at Vijayawada on 8—5—79 that the Government have proposed to construct 10 lakh houses for weaker sections in this State ;

(b) whether it is also a fact that the Chief Minister has made a statement to the Press on 12—2—1979 that the Government would try to solve the dearth of housing problem within three years ;

(c) whether it is also a fact that the Chief Minister made a

statement on Ma·ch 28th that 25 thousand houses would be constructed per annum in each district (published in Hindu, dated 29th March);

(d) if so, the manner in which financial resources have been mobilised or will be mobilised to take up the said scheme; and

(e) the particulars of the scheme prepared?

శ్రీ ఎం. బాగా రెడ్డి:—(ఎ) అవునండీ.

(బి) అవునండి.

(సి) అవునండీ.

(డి) హుడ్కో. జి.ఐ.సి. లాంటి సంస్థలనుంచి ఆర్థిక సహాయం పొందాలని నిర్ణయించారు.

(ఇ) ఇండ్ల నిర్మాణానికి ఎలాంటి సహాయం అవసరం అవుతుందో ఆ వివరాలను తెలిపే వివరణ సభా సమక్షంలో ఉంచబడింది.

ANSWER TO CLAUSE (E) OF L. A. Q. No. 4737.

Government have created an exclusive organisation known as the "Directorate of Weaker Sections Housing Schemes" to assist, in course of time, all the 12 lakhs beneficiaries who have been allotted house sites for construction of houses.

The pattern of assistance for each of the 3 types of schemes is as follows:—

| Sl. No. | Name of the Scheme | Unit cost | loan | Subsidy | |
|---|---|---|---|---|---|
| | | | | Cash | Foodgrains worth |
| | | Rs. | Rs. | Rs. | Rs. |
| 1. | Sites & Services Programme | Not less than 400 | Nil | 200 | 200 |
| 2. | Rural Permanent Housing Programme | 4,000 | 2,000 | Nil | 2,000 |
| 3. | Urban Permanent Housing Programme | 5,000 | 5,000 | Nil | Nil |

Under the site and Services programme, 2.5 lakhs benficiaries are being covered in the current financial year. Nearly 10,000 houses are being built under the Rural Permanent Housing Programme. Nearly 20,000 houses are taken up for construction under the Urban Permanent Housing Programme.

శ్రీ కె. గోవిందరావు :-వీటికి సైజు, డిజైను వర్క్ అవుట్ చేసి, ఎస్టిమేట్సు తయారుచేశారా ? వీటిని హడ్కో వారు ఏ పద్ధతిలో టేకప్ చేయబోతున్నారు?

శ్రీ ఎం. బాగారెడ్డి:—నేను వివరంగా చెబుతాను. Government have created an exclusive organisation known as the Directorate of Weaker Sections Housing Scheme to assist in course of time all the dwelling lands beneficiaries who have been allotted house sites for construction of houses. The pattern of assistance for each type of scheme is as follows:

1. సైట్స్ అండ్ సర్వీసెస్ ప్రోగ్రామ్స్:- ఇది 400 రు, లు యిచ్చి- అందులో 200 రు లు కాష్‌గాను, 200 రు. ల విలువగల ఫుడ్ గ్రెయిన్స్ యిచ్చి చేయించే స్కీము, రెండవది-రూరల్ పర్మనెంట్ హౌసింగ్ ప్రోగ్రామ్:- దీని క్రింద ఒక్కొక్క యూనిట్‌కి 4000 లు ఖర్చు అవుతుంది. ఇందులో లోన్‌గా రెండు వేలు, కాష్ వారికి ఇచ్చేది ఏమీ లేదు, రెండు వేలు విలువగలిగిన ఫుడ్ గ్రెయిన్స్ ఇవ్వడం జరుగుతుంది. మూడవది - అర్బన్ పర్మనెంట్ హౌసింగ్ ప్రోగ్రామ్-అయిదు వేలు యూనిట్ కాస్ట్. ఇందులో లోన్ క్రింద రెండు వేలు, ఫుడ్ గ్రెయిన్స్ క్రింద ఏమీ లేదు. 'Under the sites and services programme 2.5 lakhs beneficiaries are being covered in the current financial year Nearly 10.000 houses are built under Rural Permanent Housing Programme. Nearly 20,000 houses are taken up for construction under the Urban Permanent Housing Programme.

శ్రీ బి. రామారావు :—అధ్యక్షా, ఈ హడ్కో స్కీము క్రింద ఇళ్లు శాంక్షన్ చేశారు. దానితోబాటుగా సిమెంటు, స్టీలు కూడా సాంక్షన్ చేయక పోవడంవలన ఆ కార్యక్రమాలు నిలిచిపోయినవి. మంత్రిగారు శ్రద్ధ తీసుకుని, యీ స్కీము శాంక్షన్ చేసిన చోట్ల స్టీలు, సిమెంటు కూడా శాంక్షన్ చేయిస్తారా ?

శ్రీ ఎం బాగారెడ్డి :—అట్లా జరిగిన మాట వాస్తవమే. ఈ మధ్యన, ముఖ్యమంత్రిగారు, దీనిలో యీ యిబ్బంది వుండకూడదని-40 వేల టన్నులు సిమెంటు ఎలాట్ చేశారు. అందులో కొంత లిఫ్ట్ చేయడం కూడ జరిగింది, స్టీలు కూడా ఎలాట్ చేయడం జరిగింది. దానిలో కూడ కొంత లిఫ్ట్ చేశారు. యిటువంటి యిబ్బందివుండదు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి (కల్వకుర్తి) :— ప్రశ్నలో ఎ, బి, సి కి మంత్రి గారు 'యస్' అని సమాధానం చెప్పారు. ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటనకు, వీరు చెబుతున్న దానికి చాలా వైరుధ్యం కనబడుతున్నది. ముఖ్యమంత్రిగారు పదిలక్షల ఇళ్లు అన్నారు. మూడు సంవత్సరాలలో యీ హౌసింగ్ సమస్యను పరిష్కరిస్తారు, ప్రతి జిల్లాలోను సంవత్సరానికి 25 వేల ఇళ్ళు అన్నారు. దానికి, ఇప్పుడు మంత్రిగారు చెబుతున్నదానికి చాలా కాంట్రడిక్షన్ కనబడుతున్నది. తరువాత, మంత్రిగారు యిచ్చిన సమాధానం, టేబుల్ పైన పెట్టిన సమాచారం మధ్య కూడ అదేవిధంగా కాంట్రడిక్షన్ కనబడుతున్నది. ఇది సైట్స్ అండ్ సర్వీసింగ్ ప్రోగ్రామ్ తప్ప యిది హౌసింగు ప్రోగ్రామ్ ఎట్లా అవుతుంది ?. కొత్త

సైట్స్ ఇవ్వడం, వాటి సర్వీసింగుకు రూ. 400లు తప్ప - యిది హౌసింగ్ కార్య క్రమం అనడానికి వీల్లేదు. రెండవది - రూరల్, అర్బన్ హడ్కో స్కీము క్రింద 20 వేల ఇళ్లు మాత్రమే తీసుకుంటున్నారు. అందువలన - యీ సమాధానమేమిటి, పది లక్షల ఇళ్లు అని, మూడేళ్లలో మొత్తం యీ ప్రాబ్లెమ్ సాల్వ్ చేయడం, ప్రతి జిల్లాలో 25 వేల ఇళ్ళు కట్టడం యీ ప్రకటనలేమిటి ?

శ్రీ ఎం. బాగారెడ్డి :—గౌరవ సభ్యులు జైపాల్ రెడ్డిగారు ఒక ప్రశ్నలోనే పది ఉప ప్రశ్నలు అడిగారు, మొదటిది వారు రెయిజ్ చేసిన పది లక్షల ఇళ్ళ గురించి నేను ఇప్పుడే వివరించినట్లుగా, ఇంతవరకు మా లెక్కల ప్రకారంగా, 2.5 లక్షల ఇళ్ళు - రూరల్ ఏరియాస్‌లో వీకర్ సెక్షన్స్‌కు - దానిలో బాక్‌వర్డ్ క్లాసెస్ వారు కావచ్చు......

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి —అవి హౌసెస్ కావు. వారే చెప్పారు - సైట్ అండ్ సర్వీసెస్ ప్రోగ్రామ్ - అని. With what tongue in cheek he can refer them as houses.

శ్రీ ఎం. బాగారెడ్డి :—నా సమాధానం పూర్తి చేస్తే వారికి డౌట్స్ రావు.

మిస్టర్ స్పీకర్ :—వారి సమాధానం పూర్తిగా విన్న తరువాత, డౌట్స్ ఎన్నివున్నా క్లియర్ చేసుకోవచ్చు. సభలో వోపికగా వుండాలి.

శ్రీ ఎం. బాగారెడ్డి :—సైట్స్ అండ్ సర్వీసెస్ అన్నా, మరొకటన్నా రిజల్ట్ ఒకటి, ఇళ్ళు. ఏమీ లేని వారికి ఇళ్ళు. వారికి సైట్ ఇచ్చాము. ఉత్తి సైట్స్ ఇంతకుముందు కూడా యిస్తూ వస్తున్నాం. అయితే యీ మధ్య ప్రభుత్వం నిర్ణయం తీసుకుని, వారికి గుడిసె అయినా, గోడలు పెట్టి, రూఫ్ వేయించే ఏర్పాటు చెయ్యాలని 200 రూ.లు కాష్, 200 రు.లు గ్రెయిన్ యివ్వడం జరిగింది. దాని క్రింద యీ సంవత్సరం 2.5 లక్షల హౌసెస్ కట్టడం జరిగింది, వచ్చే సంవత్సరం 3.5 లక్షలు నిర్మించాలనే ఉద్దేశం వుంది, ఆ తరువాత సంవత్సరం 4 లక్షలు, ఆ విధంగా ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా 10 లక్షల ఇళ్ళు నిర్మాణం అవుతాయి. ఇదేకాకుండా హడ్కో కార్యక్రమం క్రింద ఇండ్ల స్థలాల కార్యక్రమం తీసుకోవాలి అనుకున్నప్పుడు నేను చెప్పిన విధంగా తీసుకుంటున్నాము. హడ్కో కార్యక్రమాల్లో ఎల్.ఐ.సి. నుంచికాని జనరల్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషను నుంచి కాని సహాయం తీసుకుంటున్నాము. ఇంతవరకు హడ్కో నుంచి వచ్చేసహాయం యుటిలైజ్ చేసుకోడంలో ఫేయిల్ అయినాము. ఈ సంవత్సరం కొంత ఎక్కువ సంఖ్యలో వాడుకుంటున్నాము. వివరాలు తమ ద్వారా సభ దృష్టికి తేవాలి అనుకుంటున్నాము.

The objective of the Weaker Section Housing Programme is to eventually assist all the 12 lakh families to whom the House sites have been allotted. We have very effectively tapped HUDCO finances in the current year. In fact we were being found fault with, by the

HUDCO for not adequately utilising them. Thus, the summer 1979 issue of "Shelter" a Housing magazine of HUDCO noted that "While Andhra Pradesh has 8% of the urban population in the country, the loan sanction obtained from HUDCO were only 4% of the total loans. The position is totally different now. We have secured 8 of the total sanctions of HUDCO and our ranking in the country in respect of loans sanctions is raising from 8 to 4. As on to-day only Gujarat, U.P. Tamil Nadu have secured more sanctions. I will also read the figures with your permission.

The comparative position is summarised hereunder : —

From 1971 to 13-3-1979 (approximately in 8 years) : —

| | | |
|---|---|---|
| Number of Housing Schemes | .. | 59 |
| Project out-lays | .. | 34.32 |
| Loan Component | .. | 23.78 |
| Number of dwellings | .. | 18,648 |

I will also tell for this year i.e., from 1979-80 i.e., upto 31-12-1979.

| | | |
|---|---|---|
| Number of Housing Schemes | .. | 45 |
| Project out-lays | .. | 24,19 |

(In eight years it was 34.32 but in only one year it is 24.19)

| | | |
|---|---|---|
| Loan component | .. | 17.14 |

(In eight years it was 23.78 crores in this year only it is 17.14 crores)

| | | |
|---|---|---|
| Number of dwellings | .. .. | 25,694 |

(When it was 18,648 in eight years, it is 25,695 in one year)

The Progress in respect of 3 types of schemes are as under :

Sites & Services programmes . . 1978—79 ie., from January 1978 to 79-80. . . .

No. of beneficiaries being covered .. .. 2.5 lakhs

Incentive grants from Budget for building material .. 500 lakhs

Sri S. Jaipal Reddy;—Mr. Speaker Sir, you know language. You may kindly enlighten us on the distinction between a hut and a house. దీనికి సైట్స్ అంఢ్ సర్వీసెస్ ప్రోగ్రాం అని పేరు పెట్టారు. దీనికి ఇచ్చేది రు. 400 లు. గోడలు మట్టి గోడలు. పైన తాచెడ్ రూఫ్. దానిని హౌస్ అని చెప్పడానికి ఉన్నదా? ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ కాని ఛాంబర్స్ డిక్షనరీ కాని తెప్పించి తమరు చూడండి. Can you call it a house? అది 25 వేల వరకు ఉంది. సర్వీసెస్ ఆండ్ సైట్స్‌ప్రోగ్రాం క్రింద నాలుగు లక్షల ఇండ్లు కడుతున్నాం అంటే దీనిని ఏమనాలి?

మిస్టర్ స్పీకర్ :—చుట్టూ గోడలు పెట్టి పైన పూరి వేసుకుంటే ఇల్లు కాదా?

Sri S. Jaipal Reddy :—Sir, then you must enlighten us as to the basic diffe-ence between the hut and a House.

శ్రీ ఎం. బాగా రెడ్డి :— మనిషి దృష్టిలో ఒక్కొక్క వస్తువు ఒక్కొక్క విధంగా కనిపిస్తుంది.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—Sir Let the Ministers stay in those great houses... చాలా బాగుంటుంది. మంత్రి గారి ఇంట్లోని బాత్ రూం ఖరీదైనా ఉండాలి కదా.

మిస్టర్ స్పీకర్ :— ఉట్టికెక్కలేని అమ్మ స్వర్గానికి ఎక్కిందన్నట్లు దీనికే గతి లేకుండా ఉంది.

శ్రీ ఎం.బాగా రెడ్డి :—మన దేశంలో ఉన్న పరిస్థితి చూడాలి. గ్రామాలలో ఒక చిన్న గుడిసెలో ఇంటికి స్థలం లేకుండా తల్లిదండ్రులు, నాలుగైదు మంది కొడుకులు, వారి భార్యాబిడ్డలతో పడుకోడానికి స్థలం లేని పరిస్థితి ఉంది. కనీసం వారికి ఒక స్థలం కేటాయించి భార్య భర్త, పిల్లలు ఉండడానికి అవకాశం కల్పిస్తున్నాం, అక్కడ రోడ్లు ఇస్తున్నాము. నీళ్లు ఇస్తున్నాము. ఎలక్ట్రిసిటీ ఇస్తున్నాం. వారు కూడా కొంత డబ్బు చేర్చి కిటకీలు, తలుపులు పెట్టకున్న చోట్లు ఉన్నాయి. జనగాంలో మెదక్ లో కొన్ని చోట్ల.

Sri S. Jaipal Reddy:—Sir, they are not worth habitation by pigs.

శ్రీ ఎం. బాగా రెడ్డి :—అటువంటివి కూడా కొన్ని ఉండవచ్చు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—95 పర్సెంటు అట్లాంటివే.

మిస్టర్ స్పీకర్ :—జయపాల్ రెడ్డి గారు దయచేసి కూర్చోండి. ఇంతమంది లేస్తే ఎట్లా? రాజేశ్వరరావు గారు అడగండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు (సిర్సిల్ల) :—10 లక్షల గృహాలు అన్నారు. సమాధానంలో సైట్స్ అండ్ సర్వీసెస్ ప్రోగ్రాం అన్నారు. దానిఫలితంగా గుడిసెల నిర్మాణం అన్నారు. దీనినే గృహంగా అర్థం చేసుకోవచ్చును. ఆ చర్చల లోనికి నేను పోను ఈ దేశంలో మంచి గుడిసెలో నివశించే అలవాటు ఉంది. అవసరం కూడా ఉంది దానికి మంత్రి గారిచ్చే రు. 400 లు సరిపోవు. అవి నివాస యోగ్యం కాకుండా ఉన్నాయి. పర్మనెంటు రూరల్ హౌసింగ్ కార్యక్రమం క్రింద కనీసం రు. 2000 లు ఖర్చు చేస్తే మంచి గుడిసె వస్తుంది. దానికి కిటికీలు, తలుపులు, గోడలు ఉంటాయి. రెండువేల రూపాయిలకు పైన స్వంత కష్టం కూడా చేస్తేనే అవుతుంది. ఇప్పటి మాదిరిగా రు. 200 లు పనికి—ఆహారం క్రింద రు. 200 లు డబ్బు ఇచ్చినందువల్ల నిష్ప్రయోజనంగా ఉంటుంది. అందువల్ల రు. 2000 ల పథకాన్ని ప్రవేశ పెడతారా? ఆచరణలో ప్రయోజనం లేకుండా ఉంది కనుక మార్పు చేస్తారా?

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఈ దేశంలో అవసరం చాలామందికి ఉంది. రిక్వైర్ మెంట్సు, డిమాండు చాలామందికి ఉంది కాని రిసోర్సెస్ చాలా లిమిటెడ్ గా ఉన్నాయి, డిమాండ్సు మాత్రం అన్ లిమిటెడ్. రాజేశ్వరరావు గారు చెప్పిన సలహా చాలా బాగానే ఉంది. దానికి నేను వ్యతిరేకించడం లేదు. ఆ విధంగా ఎంతమంది లాభం చేయగలుగుతాము? వారి సంఖ్యా చాలా తగ్గిపోతుంది. అది ఆలోచించదగిన విషయమైనప్పటికి ఎక్కువకు ఎక్కువ మందికి ప్రొవైడ్ చేయవలసి వస్తుంది. దానికి వేరే స్కీము క్రింద కూడా తీసుకుంటున్నాము అటువంటి ఇండ్లు కూడా కట్టిస్తున్నాము. ఇవి కూడా మరొక ప్రక్క నడుస్తుంటుంది. రెండూ సైమల్టేనియస్ గా నడుస్తున్నాయి. వారి సిద్ధాంతంతో ఏకీభవిస్తున్నప్పటికి బలహీన వర్గాలలో చాలా మంది ఇండ్లు లేని వారు, గుడిసె కూడా లేని వారు చాలా మంది ఉన్నారు కనుక వారిని దృష్టిలో పెట్టుకుని ఎక్కువకు ఎక్కువగా ఇవ్వాలని ఈ రకంగా చేస్తున్నాము.

శ్రీ యల్. ఈశ్వరరావు :—గుంటూరు మునిసిపాలిటీలో హౌడ్కో ప్రోగ్రామ్ క్రింద 500 ఇళ్లు శాంక్షన్ అయినవి. శంకుస్థాపన చేయడం జరిగింది. ఒక సంవత్సరం అయింది. ఇంతవరకు కన్‌స్ట్రక్షన్ మొదలు పెట్టలేదు. ఒక్కొక్కరి నుంచి 100లు కూడ వసూలు చేశారు.

మిస్టర్ స్పీకర్ :—సెపరేట్ క్వశ్చన్.

శ్రీ కె. గోవిందరావు :—రూరల్ పెర్మనెంటు హౌసింగ్ స్కీములో రు. 2,000 సబ్సిడీ యిస్తున్నారు. అర్బన్ పెర్మనెంటు హౌసింగ్ ప్రోగ్రామ్‌లో అది లేదు. ఈ తేడా చూపించకుండా మనం యిచ్చే రు. 2 వేల సబ్సిడీ అర్బన్ ఏరియాస్‌లో వున్న పేదవారికి కూడ యిస్తారా? మా గ్రామంలో ఒక స్కీము అమలు జరుగుతున్నది. అక్కడ కూడ రు. 2 వేలు సబ్సిడీ యిస్తారా?

శ్రీ యం. బాగారెడ్డి :-గోవిందరావుగారు చెప్పినట్లు అర్బన్ ఏరియాస్‌లో కూడ పేదవారు వున్నారు. 2 వేలు సబ్సిడీ ఫుడ్ ఫర్ వర్క్ క్రింద ఇస్తున్నాం. కేంద్రప్రభుత్వం స్ట్రిక్ట్ ఆర్డర్స్ ఇస్యూ చేయడంజరిగింది. ఫుడ్ ఫర్ వర్క్-స్కీము రూరల్ డెవలప్‌మెంటు కోసము ఏర్పాటు చేసినది. అర్బన్ ఏరియాస్‌లో దీనిని ఉపయోగించకూడదని వుంది. దీనిని రిలాక్స్ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. రెండుసార్లు వ్రాయడం జరిగింది. పర్స్యూ చేస్తున్నాం. రిలాక్సేషన్ వస్తే అమలు చేయడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ సి. జంగారెడ్డి :—ఫుడ్ ఫర్ వర్క్ స్కీము రూరల్ ఏరియాస్‌లో అమలు చేస్తున్నామన్నారు మంత్రిగారు. సెంట్రల్ గవర్నమెంటు సబ్సిడీ క్రింద యిస్తున్నది. సెంట్రల్ గవర్నమెంటు ఫుడ్ ఫర్ వర్క్ క్రింద ఇచ్చే రు. 200 యివ్వకూడదని కేంద్రము నుంచి గత మాసములో ఉత్తర్వులు వచ్చినప్పటికి యిస్తున్నప్పుడు అర్బన్ ఏరియాస్‌లో కూడ ఎందుకు సబ్సిడీ యివ్వకూడదు? సెంట్రల్ ఆర్డరును వయొలేట్ చేస్తూ రూరల్ ఏరియాస్‌లో యిస్తున్నప్పుడు అర్బన్ ఏరియాస్‌లో ఎందుకు వయొలేట్ చేసి సబ్సిడీ యివ్వకూడదు?

శ్రీ యం. బాగారెడ్డి :—దానికి దీనికి తేడా వుంది. ఈ విధంగా వాడు కోవాలని స్ట్రిక్ట్ ఆర్డర్సు వున్నాయి. అర్బన్ ఏరియాస్‌లో కూడ యివ్వడానికి రిలాక్స్ చేయాలని ముఖ్యమంత్రిగారు డి. ఒ. లెటరు వ్రాయడం జరిగింది. ఇది వస్తే యివ్వడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ శ్రీనివాసరావు (నాగర్ కర్నూలు) :-రూరల్ హౌసింగ్ స్కీములో యింటికి రూ. 4000 లు యిస్తున్నారు. రు. 1000 లు యివ్వాలని హౌస్ కమిటి ఏకగ్రీవముగా చెప్పింది. కనీసము రు. 800 లు అయినా యిస్తే మంచి యిల్లు కట్టవచ్చును. ఇది ఆలోచిస్తారా ?

శ్రీ యం. బాగారెడ్డి :—రాజేశ్వరరావు గారికి చెప్పిన జవాబే దీనికికూడ వర్తిస్తుంది.

శ్రీ కటారి సత్యనారాయణ (గుడివాడ) :—ఈ సర్వీసెస్ పథకం క్రింద 200, 200 రూపాయలు యిస్తున్నారు. తమ నియోజకవర్గములో కట్టిన ఇళ్ళను తమరు చూసివుంటారు. మనుష్యుల నివాసయోగ్యముగా లేవు. వాటికి తలుపులు లేవు, కిటికీలు లేవు, గోడలు లేవు. కనీసము 50 వాసాలు అయినా లేకుండా గుడిసె నిర్మించడం సాధ్యమా ? రు. 400 లతో నిర్మించినది నిరుపయోగము. కాస్త గాలివేస్తే వుండదు. అందువల్ల రాజేశ్వరరావు గారు చెప్పినట్లు గాని, శ్రీనివాసరావు గారు చెప్పినట్లుగాని కనీసము రు. 1000 లు అయినా చేయడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ యం. బాగారెడ్డి :—ప్రభుత్వం పూర్తిగా ఫైనాన్స్ చేసి ఇళ్ళు కట్టించాలని లేదు. వారు కూడ శ్రమదానము చేసి యిల్లు కట్టుకోవాలి. కరీంనగర్ జిల్లాలో కొన్ని ప్రాంతాలలో నేను స్వయంగా చూశాను. మంచిగా కట్టుకొన్నారు. వారికి కరెంట్, మంచినీరు, రోడ్ సౌకర్యం కలుగచేశాం. చెట్లు పెట్టుకున్నారు. స్థానిక ప్రజలు శ్రద్ధ తీసుకొన్న చోట్ల బాగా జరిగింది. ఏ స్కీము తీసుకున్నా కొంత లోపము వుంటుంది. అంతమాత్రము చేత ఈ స్కీమును ఎంకరేజ్ చేయకూడదని కాదు. లక్షల మందికి లాభమవుతున్నది కాబట్టి అందరూ దీనిని ప్రోత్సహించాలి. రూరల్ ఏరియాస్ నుంచి వచ్చిన గౌరవ శాసన సభ్యులు సమితి సమావేశాలను ప్రిసైడ్ చేస్తున్నారు. చాలమంది గౌరవ సభ్యులను అభినందించ దలచుకున్నాను. ఇళ్లు ఎట్లా కడుతున్నారని పెర్సనల్‌గా సూపర్‌వైజ్ చేస్తున్నారు. విఠలరెడ్డిగారు స్వయముగా చూస్తూ మంచిగా కట్టకపోతే డబ్బు యివ్వము, బియ్యము యివ్వము అని చెబుతున్నారు. అటువంటి చోట్ల బాగా జరుగుతోంది. గౌరవ సభ్యులు ఇంటరెస్ట్ తీసుకొంటే ఇంకా ఎంకరేజ్‌మెంటు వుంటుంది.

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు) :—దీనిపైన ఒక గంట చర్చను అలౌ చేయాలని కోరుచున్నాను.

Mr. Speaker :—This is a differente issue Your plea will not carry, unless you give a different notice for motion.

శ్రీ సి. విఠల్ రెడ్డి :—పెర్మనెంట్ హౌసింగ్ ప్రోగ్రామ్ క్రింద ఇంటికి ప్రభుత్వం రూ. 4,000 యిస్తామని చెప్పారు 2 వేల రూపాయలు లోను 2 వేల రూపాయల విలువగల ఫుడ్ గ్రెయిన్స్ యిస్తామన్నారు. కొన్ని గ్రామాలలో బలహీన వర్గాల ప్రజలు, హరిజనులు సభ్యత్వ రుసుము చెల్లించారు. 2 వేలు వరవతి సౌకర్యం కలుగచేస్తాము. రూ. 1600 లు వారు స్వయంగా ఖర్చు పెట్టుకోవాలని, రు. 400 ల ఫుడ్ గ్రెయిన్స్ మాత్రమే యిస్తామని ఆదేశాలు యిచ్చారు. అంతకుముందురా సెలక్టు చేసిన గ్రామాలలో సభ్యత్వ రుసుము చెల్లించినవారికైనా రు. 2,000 సబ్సిడీ యివ్వడానికి అంగీకరిస్తూ ఆదేశాలు జారీ చేస్తారా ?

శ్రీ యం. బాగారెడ్డి :—తప్పకుండా పరిశీలిస్తాం.

శ్రీ యం. ఆదెయ్య : – బలహీన వర్గాలవారికి స్థలాలు యిచ్చి యిళ్లుకట్టి యివ్వడం మంచిదే ఎస్. సి. లెజిస్లేటర్ల కమిటీ రాష్ట్రమంతా తిరిగి ఈ కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది. ఈ ఇళ్ళుకట్టేటప్పుడు వారి కంట్రిబ్యూషన్ వేసుకొని చేస్తే తప్ప ఈ కార్యక్రమం పూర్తి కాదని అంటున్నారు. ఏరోజు కూలికి పోకపోతే వారికి గడవదు. రికమెండ్ చేసినది దీనికి వేయ్యో రెండువేలో యివ్వకపోతే కష్టమవుతుంది. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పల్లపు ప్రదేశాలను మెరక వేసుకోవడానికే 200 రూపాయలు ఖర్చు అయిపోతాయి. అందువల్ల ప్రభుత్వం ఆలోచించి నివాసయోగ్యముగా వుండే పర్మనెంటు స్ట్రక్చర్ వేసుకోవడానికి వీలుగా హోయిం అందిస్తారా?

శ్రీ ఎం బాగారెడ్డి .—మెరక చేసుకోవటం అంటే గౌరవ సభ్యుల అభిప్రాయం లెవెల్ చేసుకోవటం అని నేను అనుకొంటున్నాను. లెవెలింగ్ కు 9-10 a.m.
సపరేట్ ప్రొవిజన్ వుంది. కృష్ణా, గోదావరి జిల్లాలలో అట్లా చస్తున్నారు. ఆ ప్రొవిజన్ వాడుకోవాలి గౌరవ సభ్యులు చెప్పిన ఇతర విషయాలకు ఇంతకుముందే సమాధానం చెప్పాను.

శ్రీమతి ధనసూర్యావతి (నిడుమోలు) :—రామానగరంలో లోకాస్ట్ ఇండ్ల నిర్మాణ విషయంలో ఇచ్చిన బియ్యానికు కాళీ సంచులు తిరిగి ఇస్తేనే 6 రూపాయలు ఇస్తామని, లేకపోతే ఊరుకోము అని గ్రామాధికారులు గొడవ చేస్తున్నారు. 6 రూపాయలు ఇవ్వకుండా గోతాము వారిదగ్గరే వుంచుకొనేట్లు చేస్తారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి :—అటువంటిది ఏదైనా వుంటే నాకు వ్రాసిఇస్తే నేను గట్టి చర్య తీసికొంటాను

## Opening of Fire on Taxi-Car at Diversion Road Near Jangalapalli Village by Police Constable

150—

*4871(B)Q.-Sarvasri M. Omkar (Narasampet), K. Satyanarayana, (Repalle), A. Laxminarayana (Miryalaguda), and Smt. M. Swarajyam, (Thungathurthy):—Will the Chief Minister be pleased to state?

(a) whether it is a fact that on 30-5-79 at about 3-00 p.m. Sri Satyanarayana, a Police constable of Mulug station in Warangal district opened fire with 12 bore gun on a taxi-car at diversion road near Jangalapalli village and injured one Sri Venkaiah; and

(b) if so, the reasons therefor?

పంచాయితీరాజ్ శాఖ మంత్రి (శ్రీ ఎం. బాగారెడ్డి):—

(ఎ) అవునండీ.

(బి) 29-5-1979 తేదీన హనుమయ్య అనే జిగురు దొంగరవాణా దారున్నా వెంకయ్య అనే కార్మికుడు రహస్యంగా సేకరించిన 8 బస్తాల జిగురును చెల్లవాయి దగ్గరలో ఉండే అడవి నుండి లోడు చేసుకొని హనుమకొండకు బయలుదేరారు. ములుగులోని ఫారెస్టరు శ్రీ పి. సాంబయ్య ఈ విషయాన్ని తెలుసుకొని తన వాచరుతో సహా, ములుగు పోలీసు స్టేషనుకు చెందిన నలుగురు కానిస్టేబుళ్ళను అనధికారంగా జంగాలపల్లి మలుపు రోడ్డువద్దకు తీసుకొని వెళ్లాడు. అక్కడ ఒక ఎద్దుల బండిని రోడ్డుకు అడ్డంగా పెట్టి, దారి లేకుండా చేశారు. కారు మలుపు రోడ్డు వద్దకు చేరుకోగానే అటవీశాఖ ఉద్యోగి కారు ఆపవలసిందిగా డ్రైవరును ఉద్దేశించి కేకలేసాడు. రోడ్డుకు ఉన్న అవరోధాన్ని, యూనిఫారంలో వున్న కొంతమందిని చూసి డ్రైవరు కారుని చెల్లవాయి వైపుకు మళ్లించాడు. 899 నెంబరు పోలీసు కానిస్టేబులు తన వెంట డి.బి.బి.ఎల్. 12వ నెంబరు బోర్ లైసెన్సుగల తుపాకిని తెచ్చాడు. సదరు పోలీసు కానిస్టేబులు ఆ తుపాకితో కారుకు వెనుక వైపు నుండి కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల వల్ల కారులో కూర్చొని ఉన్న ఉప్పల వెంకటయ్య అనే అతనికి గాయాలు తగిలాయి. కానిస్టేబుళ్లు తమంతట తాముగా ఫారెస్టరు వెంట వెళ్లారు.

శ్రీ ఎం. ఓంకార్ :—ఇది పోలీసువారి ప్రవర్తనకు ఒక ఉదాహరణ. బంకను దొంగరవాణా చేసే యజమానికి, వీరికి మధ్య ఒప్పందం ఉంది. ఫారెస్టు డిపార్టుమెంటు ఇన్ని వేలు, పోలీసువారికి ఇన్ని వేలు అని ఒప్పందం ఉంది. చెరి 10 వేల బేరం అంటే మొత్తం 20 వేల రూపాయల బేరం, యిది పోలీసువారికి 10 వేలలో 3 వేలు యిచ్చాడు. మిగిలిన 7 వేలు యివ్వకుండా పారిపోతున్నాడని కాల్పులు జరిపారు. డబ్బుకోసం ప్రాణాలు తీసే యిలాంటి పోలీసుల అక్రమ చర్యలు అరికడతారా?

శ్రీ ఎం. బాగారెడ్డి :— నెంబరు 10 బి. సరయ్య, నెంబరు 428 అమీరుద్దీన్ నెంబరు 899 సత్యనారాయణ, నెంబరు 842 మహమద్ హాఫీజుద్దిన్ అనే కానిస్టేబుల్స్‌ను—మొదటి ఇద్దరిని 21-7-79 న, తరువాత ఇద్దరిని 22-7-79 న సస్పెండు చేశారు. మొత్తం నలుగురు సస్పెన్షన్స్‌లో వున్నారు.

శ్రీ ఎం. ఓంకార్ :—ఎస్.పి, డి.ఎస్.పి, సర్కిల్ మొదలైన పెద్ద ఆఫీసర్లు వీరిచేత చేయించారు. డబ్బు వారు తిన్నారు, శిక్షకు క్రింది కానిస్టేబుల్స్. గురి

అయ్యారు. ఎస్.పి. నరసింహామూర్తితోసహా పెద్దవారి పాత్ర యిందులో వుంది. విచారణ చేసి చర్యలు తీసుకొంటారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి :—నలుగురు కానిస్టేబుల్స్ ఆర్డర్ లేకుండా డ్రెస్‌లో వెళ్ళి ప్రైవేటు గన్స్ తీసుకువెళ్లి కారుమీద కాల్చారు వారిని ప్రాసిక్యూట్ చేసి యాంటిసిపేటరి బెయిల్ సెషన్స్ జడ్జినుండి తీసుకొన్నారు డిపార్టుమెంటల్ చర్య తీసుకొని నలుగుర్ని సస్పెండ్ చేశారు. కేసు నడుస్తున్నది. పెద్ద ఆఫీసర్లు వున్నారని ప్రూవ్ అయితే వారిపైకూడా చర్య తీసుకొంటాము, విచారణ చేయిస్తాము.

శ్రీ ఎం. ఓంకార్ :—కానిస్టేబుల్స్ యిచ్చిన స్టేటుమెంటు వుంది. ఇప్పుడు విచారణ చేస్తామని హామీ యివ్వండి.

శ్రీ ఎం. బాగారెడ్డి :—కానిస్టేబుల్స్ స్టేటుమెంటులో అటువంటిది తేలితే పెద్ద ఆఫీసర్ల మీద విచారణ చేయిస్తాను.

శ్రీ జంగారెడ్డి :—ఆ కారు కాంగ్రెసు వారిది. దానిని జప్తు చేశారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి :—కారును సీజ్ చేశాము.

శ్రీ సి. జంగారెడ్డి :—ఫారెస్టు యాక్టు ప్రకారం సంపూర్తిగా సీజ్ చేశారా లేక వదిలిపెట్టారా ?

మిస్టర్ స్పీకర్ :—సీజ్ చేసిన తరువాత పేరు వదలరు కోర్టు చేయాలి.

శ్రీ సి. జంగారెడ్డి :—లంబాడీలు కట్టె కొట్టుకుపోతుంటే కట్టెలతోపాటు వారి ఎడ్లు, బండ్లుకూడా జప్తు చేస్తున్నారు. ఇది కాంగ్రెసు పార్టీవారి కారు కాబట్టి దానిని సంపూర్తిగా జప్తు చేశారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి :—వారి ప్రశ్న నాకు అర్థం కాలేదు. సంపూర్ణంగానో అసంపూర్ణంగానో ఆ వివరాలు తెప్పిస్తాను.

## Damage to Cinema Theatres in Chittoor by Unruly Mob

151—

*5433.Q.—Sri N. P. Venkateswara Choudary (Chittoor):—Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that a mob attacked a theatre under construction in Chittoor on the night of 11-9-1979 and the police has made a lathi charge and burst tear gas shells;

(b) whether it is also a fact that again on 12-9-1979 an unruly mob paraded through the streets of Chittoor damaging many Cinema theatres and hotels;

(c) if so, the reason for the agitation; and

(d) whether it is laso a fact that police was not in a position to maintain law and order in the town?

ముఖ్యమంత్రిగారి తరఫున పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ యం. బాగారెడ్డి): —

(ఎ) అవునండి. పోలీసులు లాఠీచార్జి చేయలేదు కాని గుంపును చెదరగొట్టడానికి మాత్రం వారు బాష్పవాయువును ప్రయోగించారు.

(బి) అవునండి.

(సి) షుకూర్ సాహెబ్ అనే ఆయన క్రొత్తగా థియేటరు కట్టిస్తున్నారు. ఆ థియేటరుకు ఎదురుగా 13—8—79 తేదీనాడు ఒక రాతి బండ మీద గుర్తు తెలియని పదహారేళ్ళ యువకుని శవం ఒకటి కనిపించింది. సదరు షుకూర్ సాహెబ్ దిష్టి తగలకుండా ఉండేందుకుగాను నరబలి ఇస్తున్నాడని అతనంటే గిట్టని కొందరు దుండగులు వదంతులను వ్యాపింప చేశారు. 11—9—79 తేదీన సయ్యద్ అహ్మద్ అనే రిక్షా డ్రయివరు తన కొడుకు సునేబా అనే వాణ్ణి థియేటరులో బలి ఇస్తున్నారని అరుస్తూ ఆయన, ఆయన చుట్టాలు కలిసి థియేటరు మీద షుకూర్ సాహెబ్ ఇంటిమీద దాడి జరిపారు. ఇదే అదను అనుకొని స్థానిక దుండగులు, సంఘ విద్రోహులు కొందరు ఈ గలాటలో చేతులు కలిపారు. ఆ గుంపు పోలీసుల మీద కూడా దాడిచేసింది.

(డి) లేదండి. పోలీసులు సకాలంలో చర్య తీసుకొని గొడవలు ఎక్కువ కాకుండాను, ఆస్తికి నష్టం కలగకుండాను చేశారు. వారు అతి తక్కువ వ్యవధిలోనే పరిస్థితిని అదుపులో ఉంచగలిగారు.

## Removal of Investigation Division for Anantapur and Dharmavaram Branch Canals

152—

*4874 (V)- Q. Sarvasri B. T.L.N. Choudary (Anantapur) and G. Anantha Reddy (Dharmavaram):—will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the investigation division for Ananthapur and Dharmavaram branch canals under Penna-Ahobilam balancing reservoir has been removed from that purpose;

(b) if so, the reasons therefor; and

(c) if not, the time by which it will be completed keeping in view the drinking water problem in Ananthapnr and Darmavaram ?

ముఖ్యమంత్రిగారి తరఫున — పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ ఎం. బాగారెడ్డి):—

(ఎ) లేదండి. ప్రత్యేకంగా ఈ కార్యం నిమిత్తం ఎలాంటి దర్యాప్తు విభాగం మంజూరు చేయబడలేదు.

(బి) పై తెలిపిన పరిస్థితి దృష్ట్యా, ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

(సి) పై(ఎ),(బి) ల సమాధానాల దృష్ట్యా ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

శ్రీమతి బి. రుక్మిణిదేవి (సింగనమల) :—అధ్యక్షా, స్పెషల్ యిన్వెస్టిగేషన్ డివిజన్ యిక్కడ వుండినది. తుఫాను వచ్చిన ప్రాంతాలలోకి యీ యిన్వెస్టిగేషను డివిజన్‌ను తరలించారు. అప్పటి నుండి వర్కు డిలే జరుగుతున్నది. మళ్లీ యిన్వెస్టిగేషను యిప్పటికైనా యిచ్చి ఆ వర్కు తొందరగా చేయడానికి మంత్రిగారు ప్రయత్నిస్తారా ? 9-20 a. m.

శ్రీ యం. బాగారెడ్డి :—దాని కొరకు ప్రత్యేకమైన డివిజన్ శాంక్షన్ కాలేదు. Originally, land acquisition and protection works division, Kurnool of Srisailam project was transferred to the control of Chief Engineer, Investigation in January, 1979 and this division was temporarily engaged in the survey and planning of Master Plan works for Anantapur district pending finalisation of its work-load and it was suggested to the Chief Engineer to utilise the services of this division for higher priority works. Consequently this division was diverted to the Circle at Ongole as per G. O. Rt. 1410, Irrigation & Power Department dated 9-7-1979. దాని కొరకు ప్రత్యేకంగా శాంక్షన్ చేయలేదు.

శ్రీ పూల సుబ్బయ్య :—అధ్యక్షా, అహోబిలం దగ్గర వున్న యిన్వెస్టిగేషను డివిజన్‌ను తాత్కాలికంగా తుఫాను వచ్చిన ప్రాంతాలకు తరలించారు. మరల పని జరుగాలంటే ఇన్వెస్టిగేషన్ డివిజను వుండాలిగదా. ఎందుకు ప్రభుత్వం ఆలోచన చేయకూడదు ? తిరిగి అహోబిలం వద్ద ఆ కార్యక్రమం కొనసాగించడానికి ఆ డివిజను ఏర్పాటు చేస్తారా ?

శ్రీ యం. బాగారెడ్డి :—పూల సుబ్బయ్యగారి సంతృప్తి కొరకు డిటేల్‌గా చెబుతాను. ఈ విషయం వచ్చిన తరువాత కన్సర్న్‌డ్ అఫిషియల్స్‌తో చర్చించి డిటేల్సు తెలుసుకోవడం జరిగింది. దాని కొరకు ప్రత్యేకమైన వాటరు ఎలాట్‌మెంటు ఏమీ లేదు. వాటరు ఎలాట్‌మెంటు లేకున్నా చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది గాబట్టి ఏ విధంగా చేయాలనే ఆలోచన చేసినప్పుడు మనకు శ్రీశైలంనుండి రైటు కెనాల్ వచ్చి కె.సి. కెనాల్ క్రింద కొంత భాగం పారుదల చేస్తుంది. అప్పుడు కె.సి. కెనాల్‌లో తక్కువ వదిలినప్పుడు ఇక్కడ ఖర్చు అయ్యే వాళ్లను తక్కువ వాడుకోడానికి తుంగభద్ర బోర్డు పర్మిషను తీసుకొని చేయవచ్చు. అది కంప్లీటు అయితే గాని ఆ పర్మిషను రాదని వీలులేదని ప్రభుత్వానికి వుంది. ఆలస్యం అయినా జరుగుతుంది. ప్రయారిటి ఏమీ లేదని మనవి చేస్తున్నాను.

(L. A. Q. No. 153 Postponed)

Pensions to the Freedom Fighters

154—

*4876-(H)-Q.—Sri B. Sammaiah (Parkal):—Will the Minister for Revenue be pleased to state:

(a) the district-wise number of applications for pension received from freedom fighters to-date;

(b) whether there is any time limit for receipt of such applications; and

(c) the basic principles adopted in sanctioning pension and deviations; if any?

రెవిన్యూ మినిస్టరు గారి తరఫున—గృహనిర్మాణ, హరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె. రంగారావు):—

(ఎ) స్వాతంత్ర్య సమర యోధుల నుండి 31—10—1979 తేదీ వరకు జిల్లాల వారీగా అందిన దరఖాస్తుల సంఖ్యను తెలిపే వివరణ సభా సమక్షములో ఉంచబడింది.

(బి) దరఖాస్తులు తీసుకొనుటకు మొట్టమొదట 1979, మే 31 వ తేదీని ఆఖరు తేదీగా నిర్ణయించారు. ఆ తరువాత దానిని 1979 ఆగస్టు 15 వ తేదీవరకు ఆ తరువాత మళ్ళీ 31—10—1979 తేదీవరకు పొడిగించారు.

(సి) ఆంధ్రప్రాంతంలో 1947, ఆగస్టు 15 వ తేదీకి ముందు, తెలంగాణా ప్రాంతంలో 1948 సెప్టెంబరు 17 వ తేదీకి ముందు స్వాతంత్ర్యపోరాటానికి సంబంధించి జైలు శిక్ష అనుభవించిన వారు పింఛను మంజూరుకు అర్హులై ఉన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నందుకు విచారింపబడేందుకై జైలులో ఉంచబడిన వారు, అరెస్టు వారెంటు జారీ అయినందువల్ల పోలీసులకు పట్టుబడకుండా అండరు గ్రౌండులో ఉండిపోయి, జైలుపాలు కాకుండా పోయిన వారు, జాతీయోద్యమంలో పాల్గొన్నందుకు సివిలు లేదా మిలటరీ ఉద్యోగాలు పోగొట్టుకొన్న వారు, దేశ స్వాతంత్ర్యం కొరకు ప్రాణాలర్పించిన వారి కుటుంబాలు, ఆంగ్లేయులతో పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన ఇండియన్ నేషనల్ ఆర్మీకి చెందిన సిబ్బంది, చనిపోయిన స్వాతంత్ర్య సమర యోధుల భార్య/భర్త మరియు మైనరు పిల్లలు కూడా పింఛను మంజూరుకు అర్హులై ఉన్నారు. రాష్ట్ర పథకం క్రింద స్వాతంత్ర్య సమర యోధులలో ఎవరికిగాని నియమావళికి భిన్నముగా పింఛను మంజూరు చేయలేదు.

శ్రీ బి. సమ్మయ్య :—అధ్యక్షా, స్వాతంత్ర్య సమర యోధుల పెన్షన్ అప్లికేషన్సు 11,948 ఇప్పటివరకు చేరినట్లు సమాచారాన్ని అందజేశారు. వాటిలో కొన్ని జిల్లాలనుండి ఎక్కువగా వచ్చినవి. కొన్ని జిల్లాలనుండి రాలేదు. అప్లికేషన్సు యివ్వడానికి రెండు మూడుసార్లు ప్రభుత్వం తేదీలను పొడిగించడం జరిగింది. కానీ యిప్పటికీ కొంతమంది స్వాతంత్ర్య యోధులకు తెలియక వారు అప్లయి చేసుకోలేని పరిస్థితి వుంది. మరొకసారి ఈ తేదీని పొడిగించడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? రెండవ ప్రశ్న. ఈ పెన్షను మంజూరు ఎప్పటివరకు చేయబడుతుంది? ఒక్కొక్క స్వాతంత్ర్య యోధుడికి ఎంత మొత్తం ఇవ్వడానికి నిర్ణయించబడింది మంత్రిగారు తెలియజేస్తారా?

శ్రీ కె. రంగారావు :—అధ్యక్షా, కొంతమందికి యీ విషయం తెలియలేదు. సకాలంలో దరఖాస్తులు పెట్టుకోలేదనే ఉద్దేశముతో దాదాపు మూడు పర్యాయాలు దరఖాస్తులు పెట్టుకునే కాలాన్ని పొడిగించడం జరిగింది. ఆతర్వాత

యింకా పొడిగించడమనేది బహుశః సాధ్యపడదని మనవి చేస్తున్నాను. నెలకు పెన్షనుదారుకు రెండువందల రూపాయలవరకు మంజూరు చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, పెన్షనుదారులు చాలామంది ఉన్నారు. తెలంగాణాలో గ్రామాలలో వున్నటువంటి చాలామంది సామాన్య ప్రజలు నిరక్షరాస్యులు, వారెంతోమంది స్వాతంత్ర్య పోరాటములో పాల్గొని వున్నారు. వారికి సమాచారము అందకపోవడంవల్ల దరఖాస్తులు పెట్టుకోలేదు. మరొకసారి న్యాయమైనటువంటి పద్ధతిలో దరఖాస్తులు పెట్టుకోడానికి తేదీని పొడిగిస్తారా ? రెండవది, యీ కేసులను విచారణ జరుపుతున్నటువంటి సెక్రటేరియటు స్టాఫ్ విపరీతమైన లంచగొండితనానికి పాల్పడి చేస్తున్నారు. దానిగురించి ఒక క్రమబద్ధమైనటువంటి పద్ధతిలో మంత్రిగారు ఈ శాసన సభలో బిల్లు పెట్టడం మినహా మిగతా అన్ని క్రమపద్ధతిలో లంచగొండితనం కొనసాగుతున్నది. తహసీలులో వంద రూపాయలు అక్కడినుండి వచ్చిన తరువాత పరిశీలించడానికి రెండు వందల రూపాయలు తీసుకుంటున్నారు. ఇచ్చినటువంటి పెద్ద మనుష్యులు, కురువృద్ధులు స్వాతంత్ర్య పోరాటములో అనేక ఉపోగానాలు చేసుకున్న నాయకులు కంటనీరు పెట్టుకొని నావద్ద చెప్పుకున్న ఘటనలు వున్నవి. ఆ మాటలు బయటకు చెప్పుకుంటే కాగితాలు కదలవు అనే భయంతో చెప్పడంలేదు. అలాంటప్పుడు మీ విద్యుక్తధర్మం ఏమంటే వెంటనే లంచగొండితనాన్ని పీకివేయడానికి ప్రభుత్వం అధికారులతో అభినందనలతో కూడినఒక కమిటిని వేసి దానిద్వారా వీటిని ఫైనలైజు చేసేఏర్పాటు చేయాలి. అది చేస్తారా ?

శ్రీ కె. రంగారావు :—తమకు మనవి చేసేది, యిప్పటికి మూడుసార్లు పొడిగించడం జరిగింది. న్యాయంగా అర్హత కలిగినటువంటివారు ఎవరయినా సకాలములో అర్జీలు పెట్టుకోని పరిస్థితులు వుంటే అది ఏదయినా భవిష్యత్తులో తప్పకుండా పరిశీలన చేయడానికి ప్రయత్నం చేస్తాము. రెండవది, పెద్దలు రాజేశ్వరరావుగారు మనవి చేశారు; లంచగొండితనం వుందని. దానికి స్పష్టమైనటువంటి రిప్రజెంటేషను యిచ్చి స్పెసిఫిక్‌గా వారు ఏమయినా వివరాలు తెలియజేస్తే ఆ కమిటీతో సంబంధం లేకుండా ప్రభుత్వం తప్పకుండా కఠినమైన చర్య తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:-వారు ఒక రిప్రజంటేషను యివ్వమన్నారు. రిప్రజంటేషన్ యివ్వలేమని కాదు. నా చెవులతో విన్నాను. నాతో మాట్లాడిన వారు వున్నారు, వారి పేర్లు చెప్పడం దేనికి? వారు ఏవో బాధలు పడి సర్టిఫికెట్సు తీసుకొని పోయారు. వారికి పెన్షన్ వస్తున్నది, అది సాగిపోతున్నది. అనేక కేసులు వున్నవి. అందుకని జరుగుతున్నటువంటి దానిని నివారించడానికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్య తీసుకుంటుందా?

శ్రీ కె. రంగారావు:— ఈ విషయంలో ఇలాంటి అన్యాయాలు జరగ 9-30 a.m.
కుండా తప్పకుండా ప్రభుత్వం చర్య తీసుకొంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. సమ్మయ్య:— స్వాతంత్ర్య సమర యోధులు చాలా అవస్థలతో ఉన్నారు. వారు తిండి తిప్పలు లేకుండా ఉన్నారు. వారు అప్లికేషనులు పెట్టుకొని

ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు అప్పుడు. ఒక టైము లిమిట్ పెట్టి ఆ టైము లోపల ఖచ్చితంగా వారికి శాంక్షను చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తుందా?

శ్రీ కె. రంగారావు :—పూజ్యులైన స్వాతంత్ర్య సమరయోధుల బాధల గురించి ఇక్కడ ఎవరూ వ్యతిరేకించేవారు లేరు. వారిగురించి ఆవేదన పడనివారు ఎవరూ లేరు. ప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకోవాలని 11 వేలకు పైన అర్జీలను మంజూరు చేయడం జరిగింది. కొన్ని సందర్భాలలో తగిన సమాచారం లేకపోవడంవల్ల తహశీల్దారు, ఆర్.డి.ఒల నుంచి రిపోర్టులు రావలసి ఉండడంవల్ల ఆలస్యం అయినది. కొన్ని అర్జీలను లోకల్ అధికారులకు సమాచారం కోసం పంపించడం జరిగింది. అక్కడినుంచి తగిన సమాచారం రాగానే త్వరలో వారికి ఈ ఫించను మంజూరు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి:—వరంగల్ జిల్లాలో చాలామంది స్వాతంత్ర్య సమర యోధులు ఉన్నారు. అందులో చాలామంది బోగస్ స్వాతంత్ర్య సమర యోధులు ఉన్నారు. ఈ విషయం నేను విచారంతో చెబుతున్నాను x x x పార్లమెంటు ఎలక్షన్సు ముందు నాగారం, రాయపర్తి, రంగాపురం గ్రామాలలోని వారికి సర్టిఫికేట్సు ఇవ్వడం విచారకరం. వీటిమీద విచారణ జరిపించాలని మనవి చేస్తున్నాను.

(చాలామంది సభ్యులు లేచిరి)

Mr. Speaker :—Mr. Janga Reddy you must give me these things in writing. Then only I can allow.

శ్రీ బి. సమ్మయ్య :—అధ్యక్షా, శ్రీ జంగారెడ్డిగారు చెప్పిన గ్రామాలు నా నియోజక వర్గానికి దగ్గర ఉన్న గ్రామాలు. అక్కడ స్వాతంత్ర్య సమర యోధులు లేరనికాదు, ఉన్నారు. +++

Sri C. Janga Reddy :—I am telling that in Nagaram, Rangapuram bogus certificates were issued. I am prepared for an inquiry.

Mr. Speaker:—You please sit down.

Sri C. Janga Reddy:—(Interruption)

Mr. Speaker :—When I ask you to sit down, you must resume your seat.

Sri C. Janga Reddy:—I have got a right to say.

Mr. Speaker :—You please resume your seat Mr. Janga Reddy. I request all the Members to obey the Chair. When I ask the Member to resume you must resume your seat. This is not the way how to conduct ourselves in the House. When I ask you to resume your seat,

***Expunged as ordered by the Chair.

whatever may be the consequences. you must resume the seat otherwise the House cannot carry on. There is no point in making allegations unless you have got documentary evidence that is given to me. When you are making allegations against Sri P.V. Narasimha Rao or Sri Rajeshwar Rao or some other eminent leader, I think it is proprietory on the part of the Members to pass on any documentary evidence to me and make allegations I am not going to allow such things hereafter. I am expunging all those things with reference to Sri P.V. Narasimha Rao.

Supply of Poisoned Food to the Hostel Students of St. Xavier School, Eluru

156—

*5346 Q.- Sri Ch. Vithal Reddy:—Will the Minister for Housing and Harijan Welfare be pleased to state:

(a) whether it is a fact that 300 hostel students of St. Xavier School in Eluru, West Godavari district took seriously ill due to food poisoning on 19th July, 1979;

(b) if so, the action taken against the staff who made preparations with spoiled milk powder;

(c) whether it is also a fact that this sad predicament is a result of the using of food stuff belonging to very old stock, for the preparation of mid-day meals; and

(d) if so, the steps proposed to be taken in this regard?

గృహ నిర్మాణ, హరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె. రంగారావు):—

(ఎ) ఏలూరులోని సెయింటు సేవియరు బోర్డింగు హోం మరియు అనాధ శరణాలయంలోని 253 మంది బోర్డర్లు 19-7-79 న మధ్యాహ్న భోజనం చేసిన తరువాత వాంతులు చేసుకున్నట్లు తెలిసింది.

(బి) మేనేజిమెంటు వారు ఆ బోర్డింగు హోం నుండి ముగ్గురు వంట వాళ్ళను, ఒక వార్డన్‌ను తొలగించారు.

(సి) విద్యార్థులకు స్టమక్ వాషు చేయగా బయటపడిన పదార్థాన్ని మిగడ తీసిన పాలపొడి శాంపిలును 20-7-79న హైదరాబాదులోని ఫోరెన్‌సిక్ సైన్సు లేబరేటరీకి రసాయన విశ్లేషణ నిమిత్తం పంపించారు. ఫలితాలు అందవలసి ఉన్నాయి.

(డి) రసాయన విశ్లేషణ ఫలితాలు అందిన వెంటనే, అవసరమైన చర్య తీసుకోబడుతుంది.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :— ఏలూరులోని సేయింటు సేవియరు బోర్డింగ్ హోం మరియు అనాధ శరణాలయంకు విచారణ చేయుటకు ఎవరైనా వెళ్లారా? ఆ విచారణలో ఏమి తేలింది ? ఆ వివరాలు చెబుతారా ? ఆ పదార్థాలను లేబరేటరీకి రసాయన విశ్లేషణ నిమిత్తం పంపించారని అన్నారు ? అది ఎప్పుడు వస్తుంది ? ఆ రిపోర్టు తొందరగా తెప్పించుకొనడానికి పూనుకుంటారా ?

శ్రీ కె. రంగారావు:— ఈ విషయం తెలిసిన వెంటనే డ్రగ్ కంట్రోలర్ శ్రీ థామస్ గారు – డి.ఐ. జి. కేడరులో ఉన్నవారు అక్కడికి వెళ్ళారు. ఇంకా సోషల్ వెల్ఫేరు ఆఫీసరు, ఇతరులు వెళ్ళి అవన్నీ తనిఖీ చేయడం జరిగింది. ఆనాడు వాడినటువంటి పదార్థాలను సీలుచేసి సైన్సు లేబరేటరీకి పంపించడం జరిగింది. ఆ రిపోర్టు ఇంకా రావలసి ఉంది. ఆ రోజున వారికి వాంతులు మాత్రం అయినాయి. ఆ మేనేజిమెంటువారు గవర్నమెంటు సిబ్బందిని తీసుకొని వచ్చి ఫస్టు ఎయిడ్ చికిత్స చేయించడం జరిగింది. ఎవరికి ఏమీ ప్రమాదం జరుగలేదు. దీనిపైన దర్యాప్తు జరుగుతున్నది. రిపోర్టు రాగానే అక్రమ చర్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వం చర్య తీసుకొంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య:— ఇది 1979 జూలైలో జరిగింది. మనం ఫిబ్రవరి 80 లో ఉన్నాము. ఇది చాల సీరియస్ మేటర్. ఇది విద్యార్థులకు చిన్న వయస్సు వారికి సంబంధించిన విషయం. ప్రభుత్వం వెంటనే దీనికి చర్యలు తీసుకొని వారి తలిదండ్రులకు తెలియజేయాలి కదా. కాబట్టి దానిని వెంటనే తెప్పించి కారణాలు పరిశోధన చేసి దానికి బాధ్యులైన వారిమీద చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత కదా. మరి ఎందుకు జాప్యం చేసింది ? ఎందుకు విఫలమయింది ?

శ్రీ కె. రంగారావు:— దీనికి సంబంధించిన వారి అశ్రద్ధ వల్ల ఈ సంఘటన జరిగింది అనే అభిప్రాయంతో వారిని సస్పెండు చేయడం జరిగింది. అది తీవ్రమైన విషయమే కాని ప్రమాదమైన సంఘటన ఏమీ జరగలేదు. పిల్లలు క్షేమంగానే ఉన్నారు. వెంటనే వారికి వైద్యం చేయడం కూడా జరిగింది. సైన్సు లేబరేటరీవారు వాటిని ఎనాలిసిస్ చేసి వివరణ ఇవ్వాలి. దాని మీద పరిశీలన చేస్తున్నాము. రిపోర్టు రాగానే దానిలో ఏమైనా అవకతవకలు జరిగినట్టు ఉంటే తప్పకుండా చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ కొరటాల సత్యనారాయణ:— అసలు ఆ పాలపొడి ఎవరు సప్లయి చేశారు. ఎంతకాలం క్రింద చేశారు ? — —

మిష్టర్ స్పీకర్:— ఆ పాలపొడిని ఫొరెన్సిక్ లేబరేటరీకి పంపారు. ఇంకా రిపోర్టు రాలేదు.

Sri Koratala Sathyanarayana:— How is the poor cook responsible for this ? If the Milk powder is not useable, then the responsibility lies on the supplier or others but the poor cook is suspended.

Mr. Speaker:— It may be due to some other cause.

శ్రీ కొరటాల సత్యనారాయణ :—వంట మనిషిని సస్పెండు చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి ? అది సప్లయి చేసిన బాధ్యత గల అధికారులను ఏమీ చేయకుండా పాలు కలిసిన నేరానికి వంట వాడిని శిక్షించడం ఎలా న్యాయం?

మిస్టర్ స్పీకర్ :—మిల్కు పౌడరు లేబరేటరికి పంపించారు. మిల్కు పౌడరు దోషం వల్ల ఇది జరిగింది అంటే వారిని శిక్షిస్తారు. ముందు వంటవాడు బాధ్యుడు కాబట్టి వాడిని సస్పెండు చేసి ఉంటే చేసి ఉండవచ్చు. I am not definite about ıt.

శ్రీ కొరటాల సత్యనారాయణ :—మిల్కు పౌడరు సప్లయి చేసింది ఎవరు? Which Organisation has supplied that milk powder?

Mr. Speaker:—May I request the Minister to get the report immediately so that everything may be clear.

శ్రీ ఎం. అదెయ్య :—రిపోర్టు వచ్చే వరకు సస్పెండు చేయబడిన వారిని సస్పెన్షన్‌లో ఉంచకుండా వారిని వదలితే మంచిది.

శ్రీ కె. రంగారావు :—ఆ ఉద్యోగులు మన ప్రభుత్వ కంట్రోలులో ఉన్నవారు కాదు. అది ప్రయివేటు మేనేజిమెంటు శరణాలయం. వారు సస్పెండు చేశారు. నిజంగా రిపోర్టు వచ్చి వారు బాధ్యులు కాదు అని తేలితే తప్పకుండా వారిని వదలివేయడం జరుగుతుంది.

## Short Notice Questions and Answers

### Arrest of Girijans of Adavi Maddulapally of Illandu Taluk of Khammam District

156—A:

S.N.Q.No. 5765—E: Sri S. Jaipal Reddy :—Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the polise swooped on Adavi Maddulapally of Illandu Taluk, Khammam District, on 12—2—1980 and arrested a large number of Girijans; and

(b) if so, the reasons therefor?

శ్రీ ఎం. బాగారెడ్డి :—(ఎ) కాదండి.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

I will read out the report. It is not a fact that Police swooped on Adavimoddulapalli of Yellandu taluq in Khamman district on12-2-1980 and arrested a large number of Girijans. On 10-2-1980, at about 14.30 hcurs, vlllagers of Adavimoddulapalli u·der the leadership of Gunda Sathyanarayana Reddy and Gudisepadugu Yerraiah, local organisers of OPDR, front organisation of UCCRI (ML) were found cutting trees in Thimmavarapupeta reserve jorest area.Forest Offlcers lead by Range Officer, Karrepalli obstructed

and asked them to quit the place as it is a reserve forest, but they were abused and assaulted by the sympathisers of UCCRI (ML), Gunda Sathyam and threatened to throw country-made bomb on the forest officials. On a complaint made by the Range Officer of Kareepalli a case in Cr.No. 12/80/U/Ss. 147, 353, 341, 323 IPC was registered at Zulurpahad PS On 11-2-1980 at 08 00 hours. S I. Zulurpahad along with forest officials and Police force visited Adavimoddulapalli on 11-2-1980 to apprehend the accused in the above case. He arrested the above two OPDR organisers at about 05.00 hours on 12-2-1980. While the S.I. and his party were escorting the accused to the Police vehicle to take them to the Police Station, the accused gave signals to their followers to obstruct the Police party from taking them. About three to four hundred people including women armed with sticks and other deadly weapons mobbed the Police party and rescued both the accused who joined the mob and escaped into the valley. The S I. Zulurpahad registered a case in Cr. No 13/80 under sections 147, 148, 353, 322, 245 IPC read with 149 IPC SDPO, SPM and KGM visited the village on 13-2-1980 with reinforcement to infuse confidence amongst the villagers and to arrest the accused. Out of all accused wanted, only 24 were arrested and the remaining are absconding. Forest officials have seized 15 lorry loads of timber illegally cut from the forest. Two platoons of APSP under a civil Sub Inspector was stationed in the village to maintain law and order. Situation in Muddulappalli and its surrounding villages is peaceful. Efforts are continued to apprehend the absconding accused

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— నాకు తెలిసినంతవరకు ఈ పోడు కట్టివేసను విషయంలో తగాదా వచ్చింది. పోలీసు వారు ఆ ఊరుమీద దాడి చేసి వందలాది మందిని కొట్టి ఇల్లు డోర్సు బ్రేక్ చేసి ఒక పోలీసు కానిస్టేబులను కేంపుగా దానిని మార్చారు ఈనాడు ఆ గ్రామంలో ప్రజలు లేరు. 111 మందిని ఎక్యూజుడుగా చేర్చారు. వారిని పోలీసు స్టేషనులో పెట్టి టార్చరు చేస్తున్నారు. మీరు ఎవరైనా పెద్ద అధికారిని పంపించి ఈ అన్యాయం ఏమిటో విచారణ చేయిస్తారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఎస్. పి. వారిని పోయి విచారణ చేయమంటాను.

శ్రీ పి. రామచంద్రయ్య (బూర్గంపహాడు) :— వారిని అరెస్టు చేయడమే కాకుండా గిరిజన స్త్రీలమీద అత్యాచారాలు చేశారు. చీరలు విడిపించి విపరీతంగా కొట్టారు, ఆ విషయం యదార్థమేనా ?

9-50 a.m.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— అది యదార్థం కాదు, రిపోర్టులో లేదు. వాస్తవము ఏమంటే ఇద్దరిని అరెస్టు చేయబోతే జరిగింది. ఎస్.పి. ని ఎంక్వయిరీ చేయమంటాను. ఆ రిపోర్టు వచ్చాక చూస్తాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— వారు ఆ ప్రాంతం సభ్యులు. వారు స్వయంగా తెలుసుకొని చెబుతున్న మాట—అరెస్టు చేయడమే కాదు. స్త్రీలను [illegible] అవమాన పరిచారని, [illegible] అగౌరవ పరిచారని. ఇది వారా [illegible] సంఘటన [illegible] విచారణ చేయించమని కోరుతున్నాము

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— జైపాల్ రెడ్డి గారు మొదట సూచించిన దానికి నేను ఒప్పుకున్నాను. ఆ ఎంక్వయిరీ జరిగిన తరువాత చూద్దాము.

## Written Answers to Questions (Starred)

### Development of Araku Valley as Summer Resort

145—

*4938-Q.—Sri G. Mallikarjuna Rao (Gurazala) :—Will the Minister for Tourism, Women and Child Welfare be pleased to state:

(a) Whether there are any proposals to develop the Araku Valley as a Summer resort to attract Tourists; and

(b) If so, the steps taken by the Government in this regard?

A.—

(a) Yes, Sir.

(b) A Tourist Rest House with 12 rooms. Kitchen, Dining. Hall and Lounges has been constructed by the State Tourism Department at Araku. Sight—seeing tours are operated by Departmental Mini bus on every Sunday from Vishapatnam to Araku for the benefit of Tourists.

## MATTERS UNDER RULE 329

### re: Arrest of 42 persons of Bodlada village of Mahaboobabad taluk, Warangal District.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, చాలా దురదృష్టకరమైన పరిస్థితి కొనసాగుతున్నది. మహబూబాబాదు తాలూకాలో, నెల్లికలు పోలీసు స్టేషనువారు బోడ్లాడ గ్రామానికి చెందిన 40 మంది యువకులను, చిన్న వయస్సు వారిని, అరెస్టు చేసి పోలీసు క్యాంపులో చిత్రహింస చేస్తున్నారు. వారిని అరెస్టు చేసినట్లు 14 వ తేదీ పేపర్లలో వార్త వచ్చింది. నక్సలైట్లు అనే పేరుతో వారిని అరెస్టు చేశారు అన్నారు. 10, 12 రోజులు వారిని లాకప్‌లో ఉంచి, చిత్రహింసలు పెట్టడం జరిగింది. కోర్టులో హాజరుపరచి రిమాండు చేయలేదు. మేము కూడా స్వయంగా అనుభవిస్తూనే ఉన్నాము. రాజకీయ సిద్ధాంతాల పేరిట జరిగే కార్యకలాపాలు ఎంతవరకు దేశానికి ఉపయోగమనేది చర్చించవలసిందే. ఒకవేళ రాజకీయ సిద్ధాంతాల పేరిట దుర్మార్గ చర్యలకు దిగితే, వారిపట్ల అనుసరించవలసిన వైఖరి ఏమిటో నిర్ణయం తీసుకోవచ్చు. నైజాం కాలంలో జరిగిన పాశవిక పద్ధతులలో, ఎండలో నిలుచోపెట్టి, పట్టుకు చావకొట్టడం. రాళ్లతో కడుపులో గుద్దడం, రక్తం కారేలా చితకకొట్టి, తరువాత ఆస్పత్రికి తీసుకువెళ్లి, కొంత రెస్టు ఇచ్చి, మళ్లీ చావబాదడం- వియత్నాంలో జరిగి ఉండడంచూసాం—

కానీ ఇప్పుడు మన దేశంలోనే—మన కళ్లముందే - మన పిల్లలు, వేరొక మార్గములో పోయారని చెప్పి-వారిని అలాంటి చిత్రహింసలకు గురి చెయ్యడం అంటే మన ప్రజాస్వామ్య సూత్రాలను, విలువలను మంటకలపడమే అవుతుంది. తల్లి తండ్రుల ముందు వారి పిల్లలను చిత్రహింసలు పెట్టడం, భార్యల ముందు వారి భర్తలను చిత్రహింసలు పెట్టడం, భోజనం తీసుకు వచ్చిన వారిని కూడా తీసుకు వెళ్ళి కొట్టడం, ఇప్పటికైనా బుద్ధి వచ్చిందా అంటూ రక్తం కారేదాకా చితక బాదవడం—ఇలాంటి భీభత్సకాండతో అక్కడి ప్రజలు అందరూ భయభ్రాంతులై పోయారు. ఈ దుందుడుకు పద్ధతులతో వారిని అణచి వేస్తామనే భ్రమతో పోలీసులు ఉన్నారు. ఈపద్ధతులతో దీనిని అణచివేయాలనుకోవడం సరైన పద్ధతి కాదు. ఇది మన నాగరికతకు, మన సంస్కృతికి విరుద్ధం. క్రమబద్ధంగా యువ తరాన్ని ప్రజాస్వామ్య మార్గాలలో సంస్కరించాలి తప్ప ఈ విధంగా పకుత్వంతో అణచివేయడం అనేది శోచనీయమైన విషయం. వారిని రక్తం కారేదాకా వారి తల్లిదండ్రుల ముందు, భార్యల ముందు కొట్టడం ఏమాత్రం సమర్థనీయం కాదు. వారిని 12, 13 రోజులదాకా కోర్టుకు తీసుకువెళ్లకుండా ఈ రకమైన చిత్రహింస చేశారు. అరెస్టు చేసిన 24 గంటల లోగా వారిని కోర్టులలో ప్రవేశపెట్టక పోవడం, పోలీసులు వాళ్లపైన చేస్తున్న హింసాకాండ ప్రజాస్వామ్యానికి, రాజకీయ జీవితానికి సహించరాని విషయమని మనవిచేస్తున్నాను. మంత్రి సంప్రదాయ పద్ధతిలో పోలీసువారు ఇచ్చిన సమాధానం చెపితే సరిపోదని మనవి చేస్తున్నాను. పోలీసువారు పెద్ద, పెద్ద దుర్మార్గాలు చేస్తున్నారనే వాస్తవాన్ని మంత్రి తెలుసుకోవడానికి ప్రయత్నం చేసి, ఇలాంటి దుష్ట పద్ధతులు ఇకముందు జరుగకుండా చూస్తామని వారు సమాధానం చెపితేనే మేము ఏమైనా ఆలోచించడానికి వీలుంటుంది. వారు ఆవిధంగా వివరించాలని కోరుతున్నాను.

Sri M. Baga Reddy :—Sir, Bodlada village is a known centre and bide-out for Mr. Myla Narsaiah, who is a militant and desperate underground leader and organiser of a group of Manukota Area Viplava Committee.

On the night of 10-2-1980, on recipt of credible information that some of the extermists of Bodlada village of Mahaboobabad taluk associated with the underground leaders of Pro-Limpio faction of C.P.I. ML armed with lethal weapons were meeting in a nearby hillock called Polipadugutta and conspired to commit decoityin Dontalapalli village of Mehaboobabad taluk. The Sub-Divisional Police Officer, Mahaboobabad with a pose of Police force conducted a lightening raid at the above place and apprehended 11 persons : (1) Ethuri Sayilu (2) Pothulakanla Narsaiah (3) Chitti Venkaiah (4) Gowraboyina Muthaiah (5) Indla Ilaiah (6) Gurrala Sattaiah (7) Koram Muthaiah (8) Nakkala Yellaiah (9) Chitti Muthaiah

(10)S. Ramaswamy and (11) Repaka Bhadraiah. Four others Rallapalli Narsaiah, Gaddala Narsaiah, Mani kanthi Narsaiah and Chettiadikokala Muthaiah managed to escape. An attempt was made by the police party to apprehend them also but in vain. One unlicensed SBML gun 3 country made bombs, one knife' sticks and party literature were seized from the arrested persons. A case under crime No. 1/80 under section 120 (B) read with sections 395, 399 I.P.C. and section 25 (a) (i) and section 27 of the Indian Arms Act and section 5 of the Explosives Substances Act was registered at Nellikonduru Police Station, Mehaboobabad on 10-2-1980. After through interrogation, the above accused persons were remanded to judicial custody within the stipulated period of 24 hours None of the accused person complained about any tortue or illegal detention by the Police when they were produced before the Judicial First Class magistrate' Mahaboobabad. In view of the above, it would not be correct to say that the above persons were illigally detained and tortured for more than 12 days.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—నేను మొదట్లో మనవి చేసినట్లుగా, 10-00 a.m.
ఊహించినట్లుగానే మంత్రిగారి సమాధానం తయారైంది. వారి అరెస్టుకు సంబంధించిన, వ్యక్తులకు సంబంధించిన, వారిపైన చేయబడిన ఆరోపణలకు సంబంధించిన వివరాలు నా దగ్గర లేవు. వాటిని గురించి ప్రసంగం చేయడం కూడా ఉద్దేశం కాదు నా ప్రశ్న అల్లా వారిని అరెస్టు చేసిన తరువాత ఎన్ని రోజులు కోర్టులో పెట్టకుండా పోలీసు కస్టడీలో ఉంచారని. పోలీసు కస్టడీలో ఉంచిన తరువాత వారిని చిత్రహింసలకు గురి చేయడం అనేది న్యాయం కాదు. అది మన పద్ధతులలో ఏమాత్రము అంగీకరించడానికి వీలులేనిదని మనవి చేస్తున్నాను. వివరాలు చెప్పాను. మంత్రిగారు వారిని కోర్టులో ప్రొడ్యూస్ చేసినప్పుడు వారు కోర్టు ముందు కొట్టినారని కాని, చిత్రహింసలు చేసినారని చెప్పలేదనే పద్ధతిలో సమాధానం చెపుతున్నారు. నేను మరల మంత్రిగారి దృష్టికి తీసుకవస్తున్నాను. అంతకన్నా ఎక్కువ నేను చేయగల్గింది ఏమీ లేదు. కోర్టులో చెప్పడానికి వీలులేని పరిస్థితిలో వారిని కోర్టుకు తీసుకుపోయి ఉంటారు. కోర్టుకు తీసుకు వెళ్లారో లేదో, ఏమి జరిగిందో తెలియదు కాని 15 రోజులు వరుసగా వారిని చిత్రహింసలు పెట్టిన మాట వాస్తవం. వారి తల్లిదండ్రులు, భార్యా బిడ్డలు ఏడుస్తూ కన్నీరు పెట్టుకొని ఎన్నో రోజులు బాధ పడుతూ చెప్పినవి. ఒక కథ కాదు. 20 కథలు విన్నాను. అవి అన్నీ ఇక్కడ చెప్పడం సాధ్యం కాదు. ఈ పద్ధతి కొనసాగినట్లయితే ఏ ఉద్దేశముతో ఈ కార్యక్రమాలు తీసుకుంటున్నారో, మీ ఉద్దేశము ఏమిటో, దీనివల్ల మీరు వీటిని ప్రోత్సహించిన వారు అవుతారే కాని పరిష్కారం చేసిన వారు అవరని మాత్రం ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. తిరిగి ఏ పద్ధతిలో విచారణ చేస్తారో, అరికట్టగలుగుతారో, లేక ఆ పద్ధతినే కొనసాగిస్తారో

కాని ఖచ్చితమైన పద్ధతిని వినియోగిస్తే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి :—12 గంటల లోపునే వారిని జుడీషియల్ కస్టడీలో ఉంచారు.

## Business Of The House

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా... ...

Mr. Speaker :—I have allowed it. You can raise it on Monday and the Minister will reply.

శ్రీ యం. ఓంకార్ :—రోజుకు ఒకడిని అక్కడ చంపుతూ ఉంటే ఇంకా సోమవారం ఏమిటండీ. నిన్న మేము చెప్పాము. 24వ తారీఖున మా వాడు చచ్చాడని మేము తీసుకు వచ్చి ఒకటి ఇస్తే నిన్న 28వ తారీఖున ఇంకొకడిని చావగొట్టారు. ఇంకా చనిపోయినట్లు ధృవ పడలేదు అని చెప్పి మేము వ్రాత పూర్వకంగా పెట్టడం లేదు. ఒక రెండు నెలలో ఏడుగురిని చావగొట్టారు. మా మార్కిస్టు పార్టీ కార్యకర్తలను కాంగ్రెసు (ఐ) వారు నక్సలైట్లు-అహింసా మూర్తులని చెప్పుకొనే ఈ మహానుభావులు కలిసి చావగొడుతూ ఉంటే అసలు ప్రతి పక్షాలు అనేవి వుండాలా లేదా ? సిపియమ్ వద్దా, ఆ మాట చెప్పండి. మీరు మా వారిని చిత్రహింసలు పెట్టి చావగొడుతున్నారు. మానుకోట తాలూకాలో విద్యార్థులందరిని కొట్టారు. మా నాయకులందరిని అరెస్టు చేశారు. చిత్రహింసలు పెట్టారు. మరిపల్లెలో ఒక మర్డరు చేశారు 18వ తారీఖున. దాని గురించి పెడితే దానిని డిజలౌ చేశారు. నర్సంపేటలో సగటున వారానికో హత్య జరుగుతూ ఉంటే మొత్తుకున్నా దానికి అనుమతి ఇవ్వరు. వాదించడానికి నాకు శక్తి లేదు, పైరవీ చేసుకోడానికి నాకు మనసొప్పదు.

Mr. Speaker:—I had a talk with the Hon'ble Members, your leader and I said, I will allow it. Then, there is no Point in going on about that.

శ్రీ యం. ఓంకార్ :—సోమవారానికి ఎందుకండీ వాయిదా ? ఇంకో ఐదారు జరగాలా ?

Mr. Speaker:—Now, I have allowed it and then it must go to the Minister and he must get the answer.

Sri M ,Omkar:—Within two days how it was answered in Council? ఆన్సరు రాకుండా ఉంటే ఎట్లాగ ? ఎవరికి ఉపయోగపడుతుంది ?

Mr. Speaker:—I am not concerned with what happens in Council. So many things are happening here with which they are not concerned. After hearing all in the B. A. C. I said I will allow it nad he will give a answer on Monday. Please have some patience.

శ్రీ పి. సుందరయ్య :—నిజమే, కాని ఇటువంటి ఘటనలు జరుగుతూ ఉన్నప్పుడు వాటిని ఈ శాసనసభా వేదిక మీదకు తీసుకు వస్తే గవర్నమెంటు ఈ లోపల రిప్లయిలు తెప్పించుకొని లేదా ఇటువంటివి వచ్చినప్పుడు అర్జంటుగా సమాధానం చెప్పాలనే ఉద్దేశముతో పెట్టినటువంటిదే ఈ 329 అది కాకుండా 329 తరువాత ఒక షార్టు నోటీసు క్వశ్చన్ ఇచ్చి, కాలమెన్స్ కి 3,4 వాయిదాలు వేసి మంత్రిగారు తిరిగి సమాధానంతో రాకపోతే నేను ఏమి చేయగలను అంటే మంత్రిగారు పెద్ద పార్టీ, ఇష్టం లేకపోతే మిమ్ములను కూడా క్రింద కూర్చో పెడతారు. మన అందరికీ అది అభ్యంతరమైనా పెద్ద అసమ్మతమైన విషయం కాదు. కాని ఇక్కడ కంటిన్యుయస్ గా ఈ వేళ మేము ఇచ్చిన దానికి చిన్న దానికి నిన్న సాయంత్రం 5 గంటలకు ఫోన్ వస్తే నేను స్వయంగా మాట్లాడాను. ఈ చీకటి కరటయ్య అనేటటువంటి ఆయన గౌడ కులస్థుడు. అతని మీద ఊరిలో ఉన్న వెలమదొరలు లేక వెలమ కులస్థులు అనండి, వారు కక్ష కట్టి ఈయనను చంపడానికి ప్రయత్నము చేస్తున్నారని మేము స్వయంగా ఐజి గార్కి చెప్పాము. ఈయన ప్రాణానికి ప్రమాదం ఉంది అని చెప్పాము. రాజీ అనే పేరుతో పెట్టి జరగాలని చూస్తే, ఈ రాజీ సంగతి అవతల పెట్టి ఒకరిని ఒకరు చంపుకోవాలని ప్రయత్నము—ఇతని ప్రాణానికి ప్రమాదం ఉందని మేము చెప్పాము. ఇతను 28 వ తారీఖున ఉదయం 7, 8 గంటల టైములో ప్రక్క ఊరినుంచి సైకిలు మీద వస్తూ ఉంటే నలుగురు ఇతనిని కత్తితో పొడిచి చంపారు. దీని వెనకాల ఆ ఊరి సర్పంచి ఉన్నాడు. మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలు, సానుభూతి పరులు వారు హరిజనులైనా, గౌడులైనా, పేదలైనా వారిని చంపడానికి కాంగ్రెసు (ఐ) కార్యకర్తలైన భూస్వాములు ప్రయత్నము చేస్తున్నారు. నక్సలైట్లను వారు స్వయంగా పెంచిపోషిస్తున్నారు. లేకపోతే రాజకీయ రంగు ఇచ్చి ఇది ఇప్పుడు బుదవాడి గురించి మంత్రిగారు చెప్పారు. వారంతా నక్సలైట్లేనా ? మైలా నర్సయ్య దొరకడా అసలు మీకు ? మీరు వెళ్లి దాడిచేస్తే అతను మాత్రం దొరకలేదు. ఏమంటే అవసరం వచ్చినప్పుడు నక్సలైట్లను ఉపయోగిస్తున్నారు. ఇలాగని మేము పోలీసుల మీద డెఫినెట్ చార్జి పెడుతున్నాము. లేకపోతే 15 రోజులు మాకు అవకాశం ఇప్పించండి, మేము వారిని ఎక్కడ పెట్టమంటే అక్కడ పెడతాము. ఇవి అన్నీ జరుగుతూ ఉంటే ఎంతకాలం అక్కడి వారు ఓపిక పడతారు లేకపోతే చెప్పండి బకాసురిడిలాగ రోజుకు ఒకళ్ళనో, ఇద్దరినో చంపుతాము అంటే చెప్పండి. ఇలా అన్యాయాలు జరుగుతూ ఉంటే దేశంలో ప్రజాతంత్రము ఎక్కడ ఉంది. వరంగల్ లో ప్రజాతంత్రము ఎక్కడ ఉంది ? ఈ విషయంలో మీరు సోమవారం సమాధానం ఇస్తున్నారు అంటే నాకు అభ్యంతరము లేదు. ముఖ్యమంత్రిగారు కూడా లేరు. ముఖ్యమంత్రిగారు లేకపోయినా వారి తరపున బాగారెడ్డిగారు చెపుతూనే ఉన్నారు. ఇటువంటి ఘటనలు జరిగినవి అని రెయిజ్ చేసినప్పుడు ప్రభుత్వం తరుపున సమాధానాల విషయంలో ఊరికే పోలీసు రిపోర్టులు చదవడంలో ఉపయోగమేమిటి ? పోలీసు రిపోర్టులే చదివితే ఇక్కడ దేనికి పోలీసు స్టేషన్ లోనే వెళ్ళి చెప్పుకుంటాము. అందుచేత ఇటువంటివి అన్నీ వచ్చినప్పుడు మాకు రక్షణ ఏమిటని నేను అడుగుతున్నాను.

మిస్టరు స్పీకర్ :—చాలా వస్తున్నాయి, తరువాత వచ్చిందనుకోండి.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :—ఏమి చేస్తాము, దేశం అంతా ఇందిరా గాంధికి ఓటు వేసిన తరువాత ? 250 పైగా ఉన్నారు. మిగిలిన 40 మందికి కూడా మాట్లాడడానికి అవకాశం లేకుండా ఆ ఊరిలో, ఈ ఊరిలో ఇవన్నీ జరుగుతూ ఉన్నాయని చెపుతూంటే రూల్సు అంటూ ఉంటే మీ రూల్స్‌కి ఒక నమస్కారం. మమ్ములను కూడా అదే రకంగా ఖూనీ చేసేటట్లుగా మమ్ములను మెడపెట్టి అసెంబ్లీ నుంచి బైటకు నెట్టుతాము అంటూవుంటే రూల్స్‌గాని, మట్టిగడ్డ కాని ఆ రూల్స్ అవసరం లేదనే స్థితికి వస్తాము. అందుచేత ఈ విషయంలో అనేకసార్లు డిజి గారిని కలసి చెప్పడం జరిగింది. ఇంటిలిజెన్సు డిపార్టుమెంటు వారిని కూడా కలిశాము. ముఖ్యమంత్రిగారిని కూడా అనేక పర్యాయములు కలిశాము. కరపత్రాలు కూడా ఇచ్చాము. ఏదీ లక్ష్యపెట్టకపోతే మేము పోలీసులు మీద నేరాలు చెపుతామంటే నాలుగు పార్టీల తరఫున హౌవుస్ కమిటీని వేయండి. ఎక్కువ మంది మీరే ఉండండి. ప్రతి గ్రామానికి వెళ్ళి విచారించి ఎవరు తప్పుచేసినా చర్య తీసుకోండి. అంతే కాని ఈ పోలీసుల రిపోర్టులు చదవడం అంటే పోలీసులు ఎటువంటివారో అందరికి

10-10 a.m. తెలిసిన సంగతే.

శ్రీ యం. బాగారెడ్డి :—ఇప్పుడు తమరు ఎడ్మిట్ చేసి మాకు పంపిస్తే మేము ఇన్ఫర్మేషన్ తెప్పించి చెపుతాము.

శ్రీ పి. సుందరయ్య :— అధ్యక్షా ! మంత్రిగారు చెబుతున్నారు నోటీసు ఇస్తే సమాచారం తప్పకుండా తెల్పించి ఇస్తామని. రూల్ 329 క్రింద మీకు సర్వాధికారాలు ఉన్నాయనుకోండి. అయితే ఇక్కడ శాసనసభ ఎనిమిదిన్నరకు ప్రారంభమవుతుంది కాబట్టి రూలు ప్రకారం మేము అరగంట ముందు నోటీసు ఇస్తే చాలు. వాళ్ళు టైము ఎప్పుడైనా తీసుకొంటారు మీ ఆర్డర్స్ ప్రకారం. అయితే ముఖ్యమంత్రిగారు లేరని రెండో తారీకో, మూడో తారీకో వేసారు. వారికి నోటీసు కూడా పోలేదని మంత్రిగారు చెబుతున్నారు. ఇది న్యాయంకాదు ఇటువంటివి వచ్చినప్పుడు ఇకముందు ఏ పరిస్థితిలోనూ నేను ఎలా చేయను అని మీరు స్పష్టంగా చెబితే అవతల మేము ఏమి చేసుకోగలమో.......

మిస్టర్ స్పీకర్ :— మనం అక్కడ కూర్చొని మాట్లాడిన తరువాత కొన్ని విషయాలలో ఒక సాంప్రదాయం పెట్టుకోవాలని చెప్పినారు. దానిమీద నేను ఆలోచించి అలా చేస్తాననే అనుకొన్నాము. I have not disallowed any discussion in the House. మొదట మనం ఒక సిద్ధాంతం అనుకొన్నాం. తరువాత నిన్న బి. ఎ. సి. లో ఏదో మాట్లాడినారు. ఎట్లాంటివి మనం ఎలా చేస్తే బాగుంటుందని రాజేశ్వరరావుగారు, మీరు సలహా ఇచ్చినారు. లీడర్స్ యొక్క సలహాప్రకారం చేస్తామనే ఉద్దేశంతో వాళ్ళు నోటీసు ఇచ్చారు. ఇక రేపు శనివారం, ఎల్లుండి ఆదివారం కాబట్టి....

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, అదే దురదృష్టం. రేపు శనివారం, ఎల్లుండి ఆదివారం. తరువాత ప్రధానమంత్రి వచ్చారనో లేకపోతే రాష్ట్రపతి వచ్చారనో......

మిస్టర్ స్పీకర్ :—బాగారెడ్డిగారూ ! సోమవారం తమరు ఆ విషయం చూడండి.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా ! పాయింట్ ఆఫ్ సబ్మిషన్. గట్టిగా చెప్పడానికి నాకు శక్తిలేదు. ఇప్పుడు సుందరయ్యగారు చాలా వివరాల్లోకి వెళ్లారు. మా పార్టీ వర్కర్ చీకటి కట్టయ్యగారు.....

మిస్టర్ స్పీకర్ :—సోమవారంనాడు చెప్పవచ్చు కదా !

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా ! వారు ఎలా చంపబడ్డారు అని చెబుతున్నాను. ఎందుకంటే సోమవారం దాకా ఆగదు ఈ పరిస్థితి. రోజూ ఒక మర్డర్ అక్కడ జరిగిపోతుంది. నక్సలైట్లు, కాంగ్రెస్-ఐ వారు, పోలీసులు కలిసి సాగిస్తున్నారు. దీనికి ఉన్నత స్థానాలలో ఉన్న పోలీసు అధికారుల దగ్గరను చి మంత్రుల దగ్గరనుంచి మద్దతు ఉందని పేర్లతో సహా మీకు చెప్పాను. ఐ. జి. నారాయణరావుగారు, మంత్రి హయగ్రీవాచారి గార్లు పేర్లతో సహా మీకు అనేక సార్లు చెప్పాను. నా మీద బాంబులు వేసిన కేసు ఇంతవరకు పత్తా లేకుండా పోయింది. 14 మంది ఉన్నారని మార్చి 7వ తారీఖునాడు ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. తరువాత అక్టోబరు 6వ తారీఖునాడు బాంబులువేసిన కేసు క్లూ దొరకలేదని చెప్పారు. బాంబులు వేసిన కేసు అట్లా పోయింది. ఇక పొడిచిన కేసులో ఇప్పుడే ఆచూకీ దొరికి ది, ముగ్గురిని పట్టుకొన్నాం, తక్కిన వాళ్లను వెంటనే పట్టుకు టున్నారు అన్నారు మొన్న అక్టోబరు 6వ తారీఖున పట్టుకున్న తెల్లారే వదలివేస్తే మంత్రుల ఇండ్లలో, కాంగ్రెసు-ఐ ఎం. ఎల్. ఏ.ల ఇండ్లలో దావతులు చేసుకొంటూ వాళ్ళు ముగ్గురు బయటపడ్డారు ఒక్కరిని కూడా ఈ రోజు అరెస్టు చేయకపోగా కేసే లేకుండాపోయింది. బహుశా నేను బ్రతుకుతానని వాళ్ళు అనుకోలేదు. బ్రతికినా ఎక్కువ కాలం ఉంటానని నేను అనుకోవడంలేదు. అది రోజులు అవుతుందో, నెలలు అవుతుందో నేను చెప్పలేను గాని ఏ క్షణంలోనైనా నేను చంపబడవచ్చు. ఈ రోజున అక్కడ హంతకులు మా పార్టీ కార్యకర్తలను ఎక్కడ దొరికితే అక్కడ చంపడమే కాకుండా హైదరాబాదులో మంత్రుల ఇళ్లలో, కాంగ్రెస్-ఐ ఎం. ఎల్ ఏల ఇళ్లలో మకాం పెట్టుకొని కూర్చుంటున్నారనేది పోలీసు అధికారులందరికీ తెలుసు. పైగా ఐ జి. నారాయణరావు గారు జూలై 18వ తారీఖున నర్సంపేట వచ్చినప్పుడు ఇదే చీకటి కట్టయ్యగారిని చంపడానికి ప్రయత్నం జరుగుతోందని నేను రిప్రజెంట్ చేశాను. నేనుగాని, మా పార్టీ కార్యకర్తలుగాని వారం రోజులలో చంపబడబోతున్నారు అని వారితో కూడా చెప్పాను. ఎవరెవరు ఎక్కడ కాపలా కాస్తున్నారనేది కూడా చెప్పాను. జూలై 18వ తారీఖునాడు చెప్పాను. ఆగస్టు 14వ తారీఖున పొడవబడ్డారు. అయితే దొంగకు తాళంచెవి ఇచ్చినట్లుగా ఎవరైతే నన్ను చంపడానికి ప్రయత్నం చేస్తున్నారో ఆ ఎస్. పి. నరసింహమూర్తి గారిని ఈ కేసు చూసుకొమ్మని ఐ. జి. గారు చెప్పారు. అంతేకాదు తమరి కొడుకు వివాహ సందర్భంలో జూన్ 19వ తారీఖున విందు ఏర్పాటుచేశారు. (సబ్జెక్టు టు కరెక్షన్) ఆ రోజున ఇంటలిజెన్స్ డి.ఐ.జి. రామమోహన్‌రావు గారిని

ఆ విందులో కలిసాను. అయ్యా! మీ గార్డు ముందరే నన్ను చంపాలని కాంగ్రెసు-ఐ వారు, నక్సలైట్లు బహిరంగంగా చెబుతున్నారు. పోలీసు స్టేషనులో చెబుతున్నారు. నా రక్షణకు వస్తే మీ గార్డును కూడా చంపాలను కుంటున్నారు, మీ గార్డును నన్నూ ఇద్దరినీ చంపాలనుకొంటున్నారు అంటే ఉత్తగనే విన్నాడు, "ఆహాహా" అనుకుంటూ వెళ్లిపోయాడు. ఏమిటి? ఇక్కడ మీరు మాకు నక్సలైట్లతో సంబంధం లేదు. మాకు హింసమీద నమ్మకం లేదు. అహింసా మూర్తులం అంటూ రోజుకు ఒక హత్య ఇదేమిటి? నేను చెప్పబోయేది ఒకటుంది. రేపు 1 వ తారీఖునాడు ప్రతిపక్షాలకు సంబంధించిన నాయకులంతా ఆ నియోజకవర్గంలో టూరుకు పోతున్నారు. చాలా ప్రమాదకరమైన సంఘటనలు జరగబోతున్నాయి.

10-20 a. m. మిస్టర్ స్పీకర్:— డే ఆఫ్టర్ టుమారో.

శ్రీ యం ఓంకార్:— అధ్యక్షా, గాని ఇప్పుడు సీరియస్‌నెస్ ఏమిటంటే రేపు 1 వ తారీఖునాడు మా నాయకులు పోతున్నారు. కనీసం మా నాయకుల కైనా రక్షణ ఉంటుందో ఉండదో అనే సమస్యకూడా మీద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. అంతేకాదు ఈలోగా ఇంకా ఏమి జరగబోతున్నాయో 144వ సెక్షన్ పెట్టి పోలీసులు కొట్టడం, అటు కాంగ్రెసు-ఐ వారు, ఇటు నక్సలైట్లు.... ఏమిటిది? సోమవారం సమాధానం ఇచ్చేనాటికి ఇవ్వండి కాని ఈరోజు నుంచైనా ఏమి సంఘటనలు జరగకుండా ఏ చర్యలు తీసుకొంటారో నిశ్చితంగా హామీ ఇవ్వమని చెప్పండి.

Mr. Speaker:— Now, Papers will be laid.

## PAPERS LAID ON THE TABLE

### Amendment to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963,

Sri M. Baga Reddy:—Sir, with your permission, Sir, on behalf of the Chief Minister, I beg to lay on the Table a copy of the amendment issued to the Andhra Pradesh Public Service Commission Regulations 1963, under the proviso to clause (3) of article 320 of the Constitution of India published in the notification issued in GOMs. No. 488, G.A. (Ser.A) Department dated 29-6-1979 in compliance with the requirements of clause (5) of article 320 of the Constitution of India.

### Amendment to the Andhra Pradesh General Sales Tax Rules.

Sri K. Rosaiah:—Sir, I beg to lay on the Table, a copy of the notification issued in G.O.Ms.No. 1485, Revenue, dated 10th December, 1979 amending the Andhra Pradesh General Sales Tax Rules, as required under Section 39 (4) of the Andhra Pradesh General Sales Tax Act, 1957 and published at pages 3-4 of the rules supplement to Part I of the Andhra Pradesh Gazette, dated 10th January, 1980.

Amendment to the Andhra Pradesh Entertainments Tax Rules.

Sri K. Rosaiah:—Sir, I beg to lay on the Table a copy of the notification issued with G.O.Ms.No. 1525, Revenue, dated 24th December, 1979 amending the Andhra Pradesh Entertainments Tax Rules, as required under Section 16 (6) of Andhra Pradesh Entertainments Tax Act, 1939 and pulished at pages 36-37 of the Rules Supplement to Part-II of the Andhra Pradesh Gazette, dated 24th January, 1980.

Mr. Speaker:—Papers laid on the Table.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1980-81.

Mr. Speaker:—Now, Mr. Venkateswarlu would speak.

శ్రీ పి. గోవర్ధన రెడ్డి (ముంగోడు):—అధ్యక్షా, నిన్న మీరు ఛైరులో లేనప్పుడు కొంత డిస్కషన్ జరిగింది ఆవేశంలో అనకూడని కొన్ని వర్డ్స దొర్లిపోయినవి. I am very much thankful to the Deputy Speaker for expunging the entire discussion. నేను ఎవరిని అగౌరవపరిచే ఉద్దేశంతో అటువంటి వర్డ్స అనలేదు, ఆవేశంతో నేను అన్నటువంటివి. కాబట్టి అవన్నీ రికార్డు నుంచి తొలగించవలసిందిగా ప్రార్థిస్తూ ఇంతటితో దానిని విరమించవలసిందగా ప్రార్థిస్తున్నాను.

Mr. Speaker:—I have accepted the regrets.

(Interruptions)

Sri S. Jaipal Reddy:—He must express his regrets to the Opposition also.

(Interruptions)

Mr. Speaker:—It would be better if you express your regrets.... I advise you....

శ్రీ పి. గోవర్ధన రెడ్డి :—అధ్యక్షా, నేను ఏదైతే పదజాలాన్ని ఉపయోగించానో దానికి బాధపడుతున్నాను. మీరు ఎక్స్పంజ్ చేసినందుకు నేను హాపీగా ఉన్నానని చెబుతున్నాను. The matter may be closed, Sir,....

Mr. Speaker:—I accept the regrets. నేను హౌస్‌లో లేనప్పుడు జరిగింది. గౌరవసభ్యులందరికి మనవి చేసేదేమంటే—మనమందరం యిక్కడ మాట్లాడుకొనేది అంతా యావత్ ఆంధ్ర దేశం చూస్తుందనేది గమనించుకోవాలి.

శ్రీ పి. సుందరయ్య:— మనము ఆ భయం పడవలసిన అవసరం లేదు. ఆ ప్రమాదం ఏమి లేదు. ఇక్కడ ఏమి జరిగినా ఆంధ్రప్రదేశ్ ప్రజలు చదువరు.

ప్రెస్ వారు వారిఇష్టం వస్తే వైట పెడతారు లేకపోతే లేదు. ఇక్కడ ఏమి జరిగినా ఆంధ్రప్రజలు పట్టించుకోరు.

(Interruptions)

Mr. Speaker:— I do not allow anybody to speak on this.....

The Hon'ble Member is feeling for what has happened ఏదైనా దురదృష్టకరంగా జరిగినటువంటి వ్యవహారం. అట్లా ఫీల్ అయితే మాత్రం ముదావహమైన విషయం. మనం యిక్కడ జరుపుతున్న చర్చలు హౌస్‌కు డిగ్నిటి ఉండేటట్లుగా చేయడం మంచిది. ఎంత విమర్శలు చేసుకొన్నప్పటికి కూడ ఉపయోగించేటటువంటి పదజాలం—ఒక్కని పదజాలానికి తెలుగులో అంతనోచుకోక పోలేదు. తెలుగులో చక్కటి పదజాలం వున్నది తెన్నేటి విశ్వనాథం గారిని ఆదర్శంగా పెట్టుకోవచ్చు. ఆయన కన్న తీవ్రంగా విమర్శచేసే వారు లేరు. ఆయనలాగా పదజాలం ఉపయోగపెట్టేటటువంటి వారు లేరు. అటువంటి దానిని అనుసరించాలని నా ఉద్దేశ్యం. బేదాభిప్రాయాలు ఉండవచ్చు. వారికి మెజారిటి ఉండవచ్చు. మీరు మైనారిటి ఉండవచ్చు. హౌస్‌లో మాత్రం హౌస్ యొక్క డిగ్నిటి, మర్యాద, హుందాతనం ఉండేటట్లుగా తమ యొక్క పదజాలం ఉపయోగపెట్టవలసిందని హృదయపూర్వకంగా మిమ్ములనందరిని ప్రార్థిస్తున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:-తమరి అమూల్యమైన సందేశాన్ని సలహాలు దృష్టిలో పెట్టుకొని గోవర్ధనరెడ్డిగారు బాధ పడేకంటె విచారపడడం మంచిదని మనవి చేస్తున్నాను.

(Interruptions)

Sri S. Jaipal Reddy: —Let Mr. Rama Rao speak.

Mr. Speaker:—You need not advise me.

Sri V. Shobhanadreswara Rao (Vuyyuru):—He is standing Sir. Let him speak....

Mr. Speaker :—You need not recommend.

(Interruptions)

Sri S. Jaipal Reddy :—Yesterday, Mr. Rama Rao spoke only for two minutes.

(Interruptions)

Mr. Speaker :—It is none of your business to force....

(Interruptions)

Sri S. Jaipal Reddy:—Whether Mr. Rama Rao wants to speak or not, let Mr. Rama Rao say.

Sri Ahmed Sheriff:—Who are you to ask Mr. Ramarao to speak.

(Interruptions)

Sri B. Machinder Rao;—Let Mr. Rama Rao say....,

(Interruptions)

శ్రీ కె. రోశయ్య:— తమరు ఒక విజ్ఞాపన చేయడం జరిగింది. నిన్న జరిగిన సంఘటన మరచిపోదాము, అది విచారకరము మరచిపోదాము అని చెప్పడం జరిగింది. (ఇంటరప్షన్) నన్ను చెప్పనివ్వండి. ఇది సహకారం అని అనుకుంటే న్యాయం కాదు. మీకు ఉన్నటువంటి అభిప్రాయం ఏదైనా చెప్పవచ్చు. స్పీకరుగారు ఒక అంతిమమైన తీర్పు యిచ్చిన తరువాత గౌరవ సభ్యులు ఫలానా మెంబరు మాట్లాడాలి అని చెప్పడం సరికాదు. వారి యిష్టం అయితే వారి పర్మిషన్ తీసుకొని మాట్లాడతారు. This is a matter pertaining to party.

మిస్టర్ స్పీకర్ :— ఆయనను మాట్లాడనీయండి అని నాకు మీరు చెప్పడం మంచిది కాదు. I do not acept it. అట్లా అయితే యింకొకరిని మాట్లాడనీయమని మీరు చెపితే మాట్లాడించేదా ? Let Mr. Venkateswarlu speak.

శ్రీ కె. గోవిందరావు :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. మన అసెంబ్లీ రూల్స్‌లో ఒక సమావేశం జరుగుతున్నప్పుడు అందులో ఒక సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు ఆ సభ్యుడి స్పీచ్ ఎబ్‌రప్ట్‌గా ఆగిపోయింది. ఆగిపోయిందని పత్రికలలో కూడ రిపోర్ట్ అయింది. ఆగిపోయిన తరువాత తరువాతరోజు మొట్టమొదట ప్రిసిడెంట్స్ యిచ్చి మాట్లాడనీయాలా లేదా ? (ఇంటరప్షన్) ఆయన మానుకుంటే మాకు అభ్యంతరం లేదు. Please refer the rules, Sir.

Mr. Speaker — I have closed the matter and asked Mr. Venkeswarlu to speak.

మిస్టర్ స్పీకర్ :—సాధారణంగా ఉండే పరిస్థితి ఏమంటే - ఆ ఉపన్యాసకుడు పూర్తి చేయకపోతే హి విల్ కంటిన్యూ అని స్పీకర్ చెప్పాలి.

The next day, the Member would continue his speech. Yesterday, Mr. Rama Rao was given 10 minutes and after 10 minutes time, the Deputy Speaker,adjourned the House. సాధారణంగా ఉపన్యాసకుడు తన ఉపన్యాసం పూర్తి చేయకపోతే హి విల్ కంటిన్యూ టుమారో అని స్పీకర్ చెప్పి ఎడ్జన్ చేస్తారు.

Sri B. Machinder Rao (Secunderabad Cantonment) :—There is a paper statement also, to the effect that his speech was abruptly ended.

Mr. Speaker :— I am not going by the paper statement. If the Speaker adjourns the House by saying that the Member will continue his speech tomorrow, it will be adhered to.

సాధారణమైన ప్రాక్టీస్ ఏమంటే – మెంబర్ విల్ కంటిన్యూ హిజ్ స్పీచ్ అని ఎడ్జర్న్ చేస్తారు. ఇది అట్లా జరగలేదు. హౌస్ ఎడ్జర్న్ చేశారు. Unless, the Member himself rises and says "I have not completed my speech." I cannot compel him to speak. I will take it as granted that he has completed his speech if he keeps quiet. Then I will ask other Member to speak. ఇంకో సాంప్రదాయం చెపుతున్నాను. ఆయన లేచి అడగలేదు కాబట్టి నేను వెంకటేశ్వర్లుగారిని మాట్లాడమన్నాను. Another Point is, that it is for him to say that he wants to speak. It is not for you to prompt. He could have asked me. He never rose

10-30 a. m. up. I have asked Mr. Venkateswarlu to speak. I cann't give time to him at the instance of other Members? That is not proper.

Sri S. Jaipal Reddy :—We are eye witnesses to the proceedings of the House yesterday.

Mr. Speaker :—May be.

Sri Jaipal Reddy :—The Deputy Speaker was gracious enough to grant him ten minutes. Mr. Rama Rao hardly spoke for two minutes. Then it was interrupted. The House was adjourned after that. The Deputy Speaker did not have time to tell as to whether he should continue his speech or not. The House was adjourned under the impression that Mr. Rama Rao will resume his speech on the following day. I am not referring to the yesterday's incidents. I am only trying to say that Mr. Rama Rao should be allowed to resume his speech.

శ్రీ పూల సుబ్బయ్య :—రామారావుగారు మాట్లాడడమా, కాదా అనే దానితో మాకు నిమిత్తం లేదు. నిన్న డెప్యూటీ స్పీకర్‌గారు ఏమి చెప్పారంటే 1.30 అవుతుండగా, నేను 2.00 గం. లవరకు కొనసాగిస్తాను అన్నారు, మేమంతా అంగీకరించాము. ఇప్పుడు నేను ఒక సభా హక్కు గురించి మాట్లాడుతున్నాను. ఆయన మాట్లాడుతు వున్నాడు. అప్పుడు యింకో అయిదు నిమిషాలున్నది రెండు గం. లు కావడానికి, అప్పుడు, కొంచెం, ఎక్చేంజెస్ జరిగినవి ఆయన మాట్లాడుతూ వుండగానే, డెప్యూటీ స్పీకర్‌గారు ఎబ్రప్ట్‌గా వాయిదా వేయడం జరిగింది. ఏ సభ్యుడయినా, తాను మాట్లాడుతూ వుండగా, ఎబ్రప్టుగా క్లోజ్ చేసి పోతే, అదే డిమాండుమీద చర్చ జరుగుతున్నప్పుడు, మరల ఆ సభ్యునికి తన ఉపన్యాసం కొనసాగించే అవకాశం వుందా, లేదా? ఇది సభాహక్కులకు సంబంధించిన విషయం.

మిస్టర్ స్పీకర్ :—ఆ విషయం నేను క్లారిఫై చేశాను.

శ్రీ పూల సుబ్బయ్య :—మాకు టైము సరిపోదు అంటే రేపు కూడ కంటిన్యూ చేయవచ్చునని వారన్నారు. కావాలంటే మీరు ఒకసారి రికార్డు చూడండి. సభాహక్కుల గురించి నేను అడుగుతున్నాను. When the speech

is abruptly closed then should not the Member resume his speech the next day when the Demand is the same?

Mr. Speaker :—That is what I am going to tell you.

(Interruptions)

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :-నిన్న నిప్పులు తొక్కిన వారు ఈవాళ మౌనము వహించారేమిటి?

(ఇంటరప్షన్)

Mr. Speaker :–You want the debate to continue......

Sri Ch. Rajeshwara Rao :– I am surprised to find there is both hot and cold....

Mr. Speaker :–I have heard sufficiently all the Members....

Sri S. Jaipal Reddy :–I am on a Point of Order. The hon. Member Ramarao is being pressurised, intimidated to observe silence right in the House.

(Interruptions)

శ్రీ వై. వెంకట్రావు :—కందకు లేని దురద చేమకు పట్టినట్లుగా ఉన్నది.

(ఇరువైపుల నుండి సభ్యులు లేచి ఒకేసారి మాట్లాడసాగారు.)

మిస్టర్ స్పీకర్ :—సాధారణంగా, ఒక సభ్యుడి ఉపన్యాసం పూర్తి కాకపోతే మీరు రేపు కంటిన్యూ చెయ్యండి అని స్పీకరు చెబుతారు, కారణాంతరాలచేత ఎబ్రప్ట్‌గా ఆగిపోతే, తరువాత ఆ మెంబరు నేను నా ఉపన్యాసం పూర్తి చెయ్యలేదు నాకు కంటిన్యూ చెయ్యడానికి పర్మిషన్ ఇవ్వండి అని అడుగుతాడు, లేకపోతే-The Speaker will take it for granted that the debate is closed on that day and will ask the other person to speak.

Sri S. Jaipal Reddy :–You have not answered my Point of Order, Sir. Mr. Ramarao has become a subject of controversy. In the process Mr. Ramarao was being intimidated into observing silence right on the floor of the House.

(Some Members tried to approach Mr. Rama Rao)

Mr. Speaker :– My hands are strong enough to prevent the intimidation.

Sri S. Jaipal Reddy :—Let Mr. Rama Rao say,

(Interruptions)

Sri P. Venkata Rao :— You cannot cast aspersions on the Members of the party here.

(Interruptions)

Mr. Speaker :—When he has not chosen to stand up....

Sri S. Jaipal Reddy :—Mr. Rama Rao raised h's hands a number of times.

Sri K. Rosaiah :—Nobody can force another Member to speak.

Sri S. Jaipal Reddy :—We protest this kind of thing.

(Mr. Speaker announced the name of Mr. Venkateswarlu, the next speaker to speak. Mr. Venkateswarlu rose up to speak.)

(Interruptions)

Mr. Speaker :—I will not allow what you are saying to go into the record.

(Interruptions)

Sri S. Jaipal Reddy :—Point of Order, Sir.

Mr. Speaker :—I have got enough rules to say that a Member is persisting to raise Point of Order in order to stall the proceedings. I have got the other rules. Mind that. There is no Point of Order.

(Interruptions)

11·40 a.m Sri S. Jaipal Reddy :— I am raising a Point of Order. You may kindly hear my point or order. Just now the Speaker said that this will not go into the records.

Mr. Speaker :–Unnecessarily without permission if the Members want to talk, am I to allow it to go into records?

Sri S. Jaipal Reddy :—What should form part of the records is a different thing. What has gone on in the last few minutes in the House is not such a thing as not to go on record, but the Speaker had exercised his right in that fashion. Then there is no Point in our participating in the House.

Mr. Speaker :—Suppose all the Members stand up without permission then am I allow it to go into record? Tell me.

Sri. S. Jaipal Redpy :—During the last 20 minutes sometimes we spoke with your explicit permission and sometimes with your implicit permission.

Mr. Speaker :—I can understand the explicit permission. I can't understand implicit permission.

Sri S. Jaipal Reddy :–That has been the practice of the House.

Mr. Speaker :—That is not the practice.

Sri S. Jaipal Reddy —We don't say every time that with the permission of the Speaker we say this ........

(Interruptions)

Mr. Speaker:—With all respects to you I would like to say one thing. It is not my business to ask him whether he should continue his business or not. If the Members so desire he must stand up and say.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:—ఒక సబ్‌మిషన్. తమరు ఇచ్చిన అభిప్రాయాన్ని సంపూర్ణంగా అంగీకరిస్తూ, ఆఫ్ ఎబ్‌రప్టుగా వాయిదా పడిన తరువాత మరల సమావేశమైనప్పుడు సభ్యులకు పూర్తి హక్కు ఉంది. ఏ సభ్యుని ప్రసంగమైనా పూర్తిగా వినే హక్కు మాకు ఉంది. ఏ సభ్యుడైనా నేను మాట్లాడదలచుకోలేదంటే మాకు అభ్యంతరం లేదు.

Mr. Speaker:—This will be a fit case and I don't mind even to adjourn the House. You must resume your seat.

(Interruptions)

I am not going to allow any discussion. Mr. Venkateswarlu will speak.

(Interruptions)

Sri S. Jaipal Reddy:—The Members will misunderstand. You have not given a ruling.

Mr. Speaker :—I have given an order. That is the thing.

Sri S. Jaipal Reddy:—To which part of the proceedings that order will apply?

మిస్టర్ స్పీకర్:— పది మంది లేచి మాట్లాడుతుంటే ఎట్లా? I will look into it.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:— మేము మాట్లాడింది మీరు ఎక్స్‌పంజ్ చేస్తుంటే మేము మాట్లాడి ప్రయోజనం ఏమిటి? We have to protest vehemently against this kind of thing.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:— రామారావు గారు లేస్తున్నారు. మాట్లాడడానికి వారు లేచినప్పుడు వారిని అడగడానికి ఏమి ఇబ్బంది ఉంది.

మిస్టర్ స్పీకర్ :— ధర్మం ఏమిటంటే వారు లేచి ఇంకా ఉపన్యాసం కాలేదు, నేను మాట్లాడాలని అడిగితే నేను ఎలా చేయడం సాంప్రదాయం. అది లేకుండానే మధ్యలో మీరు వకాల్తా పుచ్చుకోడం సాంప్రదాయ విరుద్ధం.

శ్రీ బి. రామారావు (జగ్గయ్యపేట):— అధ్యక్షా, గౌరవ సభ్యులు నిన్న జరిగిన దానికి క్షమార్పణ తెలియచేసుకున్నారు. చాలా సంతోషం ఇంత.

రభస జరిగిన తరువాత ఈ చర్చ మీద ఇంకా ఏమీ మాట్లాడ దలచలేదు. అదే సభకు హుందాతనంగా ఉంటుందని నేను అనుకుంటున్నాను,

(ప్రతిపక్ష స్థానాల నుండి షేమ్, షేమ్ అని కేకలు)

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:— నేను రైజ్ చేసిన పాయింట్ ఆఫ్ ఆర్డర్ పై రూలింగ్ —

మిస్టర్ స్పీకర్ :— నా రూలింగును మార్చదలచలేదు.

11-00 a.m. శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— ఏమిటి మీ రూలింగ్ ?

మిస్టర్ స్పీకర్ :— నా పర్మిషన్ లేకుండా మాట్లాడిన మాటలు రికార్డు లోనికి పోవని —

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:— మీ పర్మిషన్ లేకుండా చెప్పిన మాటలు ఏవి ?

Mr. Speaker:— I will look into it.

శ్రీ ఎ. వెంకటేశ్వర్లు (వినుకొండ) :— అధ్యక్షా, వినుకొండ తాలూకా లోని కొన్ని గ్రామాలలో కొండేడు, కారుమంచి వంటి చోట్ల హరిజన వాడలలో ఇండ్ల స్థలాలు దొరక్క చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై చర్యలు తీసుకోవాలని కలెక్టరుగారికి చెప్పడం జరిగింది. నిధులు లేనందున స్థలాలు ఎక్వైర్ చేయలేక పోతున్నాం అన్నారు. ఆయా గ్రామాలలో తప్పనిసరిగా ఇండ్ల స్థలాల కేటాయింపు విషయంలో చర్య తీసుకుంటారని కోరుతున్నాను. ఎడ్వాన్స్ పొజిషన్ తీసుకోడానికి వీలులేదని ప్రభుత్వం ఆర్డరు వేసింది. డబ్బు ఉన్నా లేకపోయినా ఎడ్వాన్స్ పొజిషన్ తీసుకోడానికి అవకాశం లేనందువల్ల మేము అశక్తులం కనుక ముందు తీసుక నిరావడం మానివేశారు. ఇంతకు ముందు ఇండ్ల స్థలాలు ఎడ్వాన్స్ పొజిషన్ తీసుకుని తరువాత మిగతా కార్య క్రమం జరిపేవారు. మూడు నాలుగు సంవత్సరాల తరువాత ఇచ్చినప్పుడు డబ్బు తీసుకుంటామని భూమి ఇప్పుడు ఇవ్వడానికి ముందుకు వచ్చే రైతులు ఉన్నారు కనుక వారి నుంచి తీసుకుని ఇండ్ల స్థలాలు కనీస అవసరంగా ఉన్న గ్రామాలలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇండ్ల స్థలాల విషయంలో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ప్రాసెస్ ఐన కొన్ని గ్రామాల విషయంలో ఐదారు సంవత్సరాలైనప్పటికి డబ్బులేదని అంటున్నారు. గత సంవత్సరం రివెన్యూ డిపార్టుమెంటు ద్వారా ప్రాసెస్ ఐన కొన్ని గ్రామా లలో ఒక సంవత్సరం లోపల ఇండ్ల స్థలాలు తీసుకుని పంపిణీ చేసారు. ఈ రెంటికి తేడా ఉంది. రోడ్లకు ఈ బడ్జెటులో కేటాయింపు చాల తక్కువగా ఉంది. ఏ ప్రాంతమైనా సమగ్రమైన అభివృద్ధి చెందాలంటే రోడ్లు లేకుండా సాధ్యంకాదు వినుకొండ వెనకబడిన తాలూకా. అనేక సంవత్సరాలుగా అక్కడ అభివృద్ధి పనులు జరుగలేదు. పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిన తాలూకా. రోడ్ల విషయంలో వినుకొండ తాలూకాకు ఈ బడ్జెటులో కేటాయింపులు లేవు.

గుంటూరు కర్నూలు స్టేటు హైవే మీద శివజాపురం వద్ద ప్రతి సంవత్సరం 360 రోజులు నీరు పారుతూంటుంది. వర్షం వస్తే మూడు అడుగుల నీరు పారుతూంటుంది. రాయలసీమ నుంచి వచ్చే ప్రయాణీకులు గంటల తరబడి ఆగిపోతూంటారు. అక్కడ బ్రిడ్జి కట్టవలసి ఉందని అనేకసార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. ఈ బడ్జెటులో ఎట్టి కేటాయింపు లేదు వెంటనే ఇతర కేటాయింపులనుంచి ఐనా సర్దుబాటు చేసి ఆ బ్రిడ్జి కట్టాలని కోరుకున్నాను.

రోడ్ల విషయం, ఫుడ్ ఫర్ వర్క్ క్రింద ఇంతకు ముందు కొంత అభివృద్ధి జరిగినప్పటికి పూర్తిగా జరగకముందే ఈ స్కీమును రద్దు చేయడం జరిగింది. ఈ స్కీమును పునరుద్ధరించి అన్ని గ్రామాలకు రోడ్స్ వేయడానికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ప్రతి సమితికి 4 సంవత్సరాలవరకు సంవత్సరానికి 4 లక్షలు కేటాయిస్తే ప్రతి గ్రామానికి రోడ్స్ వేయడానికి అవకాశం వుంటుంది కాబట్టి దీనిని పంచవర్ష ప్రణాళికగా తీసుకొని ప్రతి సమితికి ప్రత్యేకముగా రోడ్స్‌కి 4 లక్షలు కేటాయించవలసినదిగా కోరుతున్నాను. గత సంవత్సరం ప్రారంభించిన గుండ్లకమ్మ బ్రిడ్జిని వర్షాలు, వరదవల్ల ఆపుచేయడం జరిగింది. ఈ బ్రిడ్జి పనులను పెంచి పూర్తి చేయాలని, ఇప్పటికే సంవత్సరం ఆలస్యమైనదని మనవి చేస్తున్నాను. 35 వేల జనాభాకు తాలూకా కేంద్రముతో సంబంధం లేకుండా పోయింది. కనుక ఈ బ్రిడ్జిని వీలైనంత త్వరలో పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను. దీనికి తగిన కేటాయింపులు యిచ్చి త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలి. మంచినీటి విషయం. వినుకొండ టౌనుకు మంచినీటి స్కీము 3 సంవత్సరాల క్రింతం శాంక్షన్ అయింది. అనేక కారణాలవల్ల 2 సంవత్సరాల నుంచి పని ఏమీ జరగడంలేదు. అక్కడ మంచినీటి ఎద్దడిని తొలగించడానికి వెంటనే ఈ స్కీమును పూర్తి చేయవలసిన అవసరంవుంది. ముఖ్యమంత్రిగారు జూలై 15 వ తేదీన ఒక పబ్లిక్ మీటింగ్‌లో మాట్లాడుతూ 2 మాసాలలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 6 మాసాలైనప్పటికి ఏమీ చర్య తీసుకొనలేదు ఈ స్కీమును పూర్తి చేయడానికి వెంటనే చర్య తీసుకొనవలసినదిగా కోరుతున్నాను. వినుకొండ తాలూకాలో ఫ్లోరిన్ కంటెంట్ ఎక్కువగా వున్నందువల్ల అనేక గ్రామాలలో 30 సంవత్సరాల వయస్సుకే 60, 70 ఏళ్లు వచ్చినట్లు నడుము వంగిపోయి వుంటున్నారు జనము. నెదర్లాండ్ ప్రభుత్వ సహాయముతో మంచినీరు ప్రొవైడు చేసే స్కీములో శ్రీకాకుళం జిల్లాలో 100 గ్రామాలు, గుంటూరు జిల్లాలో 7 గ్రామాలను తీసుకొన్నారు. గుంటూరు జిల్లాలో కూడ 25, 30 గ్రామాలకు ఎక్స్‌టెండ్ చేయవలసివుంది. నెదరలాండ్ ప్రభుత్వం గ్రాంటు యిచ్చే అవకాశం లేకపోతే మన రాష్ట్ర బడ్జెటు నుంచి అయినా కొంత డబ్బు యిచ్చి చేయడం చాల అవసరము. 10-50 a.m.

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ఇన్ ది చైర్)

వినుకొండ తాలూకా పురాతనమైన తాలూకా. 40 సంవత్సరాలుగా తాలూకాగా వున్నప్పటికి కనీస అవసరాలు అక్కడలేవు. 30 పడకల హాస్పిటల్ లేదు. డిగ్రీ కాలేజి లేదు. మున్సిఫ్ కోర్టులేదు. వీటికోసం అనేక సంవత్సరాలుగా

ప్రజల నుంచి విజ్ఞాపనలు వస్తున్నాయి. ఫండ్స్ వున్నప్పుడు చేస్తామంటున్నారు. ఫండ్స్ కేటాయిస్తే వుంటాయి కాని ఫండ్స్ వున్నప్పుడు చేస్తామంటే ఎప్పటికి పూర్తి అవుతుందో తెలియదు. కనీస అవసరాలకు కేటాయింపులు యిచ్చి పూర్తి చేయాలని కోరుతున్నాను గ్రామానికి బస్ విషయంలో మా తాలూకాలో సగం గ్రామాలకు బస్ సౌకర్యం లేదు. రోడ్స్ లేనందువల్ల వేయడానికి అవకాశం లేదు. రోడ్స్ ఉన్నచోట బస్‌లు వేవంటున్నారు. ఒండిముందు గుర్రాన్ని వెనుక పెట్టినట్లు రోడ్స్ లేకుండా బస్ వేయడం అసాధ్యము. అందువల్ల గ్రామగ్రామానికి బస్ అనేదానిబదులు గ్రామగ్రామానికి రోడ్ అని స్కీము తయారుచేసి రోడ్స్ వేస్తే మంచిది. దానికి తగిన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఎలక్ట్రిసిటీ 1980-81 ఆఖరుకు విద్యుత్పాదక శక్తి 2895 మె. వా కు పెరుగుతుందని బడ్జెట్ ప్రసంగములో చెప్పబడింది. గత సంవత్సరం 1678 మె. వా. వుంటే ఈ సంవత్సరాంతానికి మరొక 600 చిల్లర మె. వా. ఉత్పత్తి అవుతుంది. కాని ప్రజల దగ్గరకు వచ్చేటప్పటికి కరెంటు కోత. పగలు కరెంటు యివ్వక, రాత్రిళ్లు కొద్ది గంటలు సరఫరా చేయడం వల్ల మోటార్సుతో రైతులు నీరు పెట్టుకునే అవకాశం వుండుటలేదు. ప్రొడక్షన్ యింత అని కాగితాలపైన లెక్కలు చూపిస్తున్నారు తప్ప ప్రజలకు అందుబాటు కాలేదు, మెకానికల్ ఫాల్ట్సు, అడ్మినిస్ట్రేషన్‌లోని లోపాలవల్ల నీటి కొరతవల్ల హైడ్రో ఎలక్ట్రిక్ స్కీములు పనిచేయడం లేద . వాటిని సరిదిద్ది కరెంటు కోత లేకుండా చూడాలి. విద్య, కాలేజి స్టూడెంట్సు క్రమశిక్షణ, డిగ్నిటి ఆఫ్ లేబరు అర్థము చేసుకోవడానికి స్టూడెంటుకి డిగ్రీ యిచ్చేముందు ఫీల్డు వర్క్ ని ప్రవేశ పెడుతున్నామన్నారు. సంతోషదాయకమైన విషయం. ఇది చాలా ఉపయోగకరమైనది. ప్రభుత్వాన్ని దీనికి అభినందిస్తున్నాను. వినుకొండ తాలూకాలో 30 వేల లంబాడీలు, చెంచులు వున్నారు. వారు సంవత్సరంలో 6 మాసాలు పనులకోసం వారి పిల్లలతోపాటు యితర గ్రామాలకు వెడుతూ వుంటారు. వారి పిల్లల విద్యా వ్యాప్తికి అక్కడ ఒక రెసిడెన్సియల్ స్కూల్ పెట్టడం అవసరం. వెల్లటూరు కాలనీలో ఒక రెసిడెన్సియల్ స్కూలును పెడితే అక్కడున్న 2,8 వందల లంబాడీ పిల్లలకు విద్యా గరవడానికి అవకాశం వుంటుంది. రాష్ట్రంలో ఈ సంవత్సరం 2 రెసిడెన్సియల్ స్కూల్సుని పెట్టారు. వెల్లటూరులో కూడ ఒక రెసిడెన్సియల్ స్కూలును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను సిటీలోని ఆటో ఛార్జెస్ విషయంలో చాల మంది మిత్రులు చెప్పారు. సామాన్య ప్రజానీకమే కాకుండా శాసనసభ్యులైన మేము కూడ చాలసార్లు బాధలకు, అవమానాలకు గురి అవుతున్నాము. నేను ఒకసారి అబిడ్స్‌నుంచి లిబర్టీవరకు ఆటోను రమ్మంటే మీటరు ఛార్జి ప్రకారం రాను అన్నాడు. సాయంత్రం గం. 4.30 వేళ అది. నేను యమ్. యల్. ఏ.ని, రిపోర్టు చేస్తాను అంటే మీ యిష్టము వచ్చినట్లు రిపోర్టు చేసుకోండి అన్నాడు రిపోర్టు చేశాను 6 మాసాలైనా. పోలీసు యింతవరకు చర్య తీసుకోనలేదు ఇటువంటి చిన్న

విషయాలలో చర్య తీసుకోనకపోతే ఈ ప్రభుత్వం మాది అనే దురహంకారాన్ని పోగొట్టడం అసాధ్యము అవుతుంది. అందు వల్ల తగు చర్య తీసుకోవాలి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, మన రాష్ట్ర ప్రభుత్వం ఆదాయ వ్యయ పట్టికను సమర్పించి, దాదాపు 1400 కోట్ల డబ్బును అనుమతించాలని, అది ఈ సంవత్సరపు కార్యక్రమాలకు అవసరమని కోరడం జరిగింది. బడ్జెటు విషయం మాట్లాడవలసినప్పుడు కేవలము ఆదాయ వ్యయాలను చూపెట్టె పట్టిక మాత్రమే అవుతుంది బ్రిటిష్ పార్లమెంటులో ఏనాడు ఈ సాంప్రదాయం నెలకొల్పబడిందో కాని స్వాతంత్ర్యానంతరం మనము కూడ ఆ సాంప్రదాయాన్ని అనుకరించినాము. ప్రణాళికా బద్ధమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించుకొనడములో మన దేశములో మూడు దశాబ్దాలు మనము ప్రయాణము చేసిన తరువాత కూడ ప్రణాళికకు బడ్జెటుకు సన్నిహిత సంబంధాన్ని, అవినాభావ సంబంధాన్ని, సజీవ సంబంధాన్ని నెలకొల్పుకొనడములో మన రాష్ట్ర, కేంద్ర
ప్రభుత్వాలు విఫలం కావడము చాల ఆశ్చర్యముగా వుంది. దానికి కారణాలు 1
చాల వున్నాయి. 6 పంచవర్ష ప్రణాళిక మధ్యస్థములో వున్నాము ఈనాడు. ఇప్పటికి దానికి తుది రూపము యిచ్చుకొనలేని దుస్థితిలో వున్నాము. రాష్ట్రము లోను, కేంద్రము లోను ఒకేపార్టీ ప్రభుత్వాలు వున్నపుడు ఈ సమస్యలను పరిష్కరించుకొనడానికి కారణాలు ఏమిటనేది పరిశీలించి పరిష్కరించడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. బడ్జెటు అంటే అంకెలు చూసి జమా ఖర్చులు చూపే జాబితా కాదు. ఈ సంవత్సరము ప్రణాళిక ఏమిటి, దేశం యొక్క ఉత్పాదక శక్తిని, ఉత్పత్తి శక్తిని ఎంత వరకూ పెంచుతామో స్పష్టంగా చూపగల శక్తి తాహతుగల పద్ధతిలో వుంటేనే అది బడ్జెటు అవుతుంది. అంతేగాని కేవలం అంకెలుచూపి మంజూరు చేయుండి అంటే మాంధాతల కాలంలో మాట్లాడినట్లుగా మాట్లాడి మంజూరు చేయండి అంటే అది క్షమించరాని పొరబాటు, నేరం అని విమర్శించకతప్పదు. ఈనాడు ప్రణాళికను రూపొందించుకుంటున్నాము, ఎన్ని ప్రణాళికలు రూపొందించుకున్నా ఆచరణలోకి వచ్చేటప్పటికి, రంగంలోకి దిగేసమయానికి ప్రణాళిక వైఫల్యాం పొందటం, తగిన వనరులను సాధించలేపోవడం జరుగుతున్నది. ఈ దేశంలో గత అయిదు పంచవర్ష ప్రణాళికలలో మూడు దశాబ్దాలలో భారతదేశము, భారతదేశ పౌరులు తమ శక్తియుక్తులను ఒడి, కష్టపడి, కార్మికవర్గం, రైతాంగం వ్యవసాయంలో పాల్గొని బ్రహ్మాండమైన ఉత్పాదకశక్తిని ముందుకు తీసుకువచ్చి ప్రగతి సాధించారనడంలో సందేహంలేదు. ప్రగతి ముందుకుపోయింది. అందులో ఒక భాగం మాత్రమే ముందుకు పోతున్నది. ఉత్పాదకశక్తి పెరగటం, ఉత్పత్తి పెరగడం సాగుతున్నది కాని ఉత్పత్తి యొక్క పంపకం విషయం వచ్చేటప్పటికి ముప్పయి సంవత్సరాల తరువాత కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాంఘిక న్యాయం చేకూర్చటంలో వైఫల్యం పొందాయని మనవిచేస్తున్నాను ప్రపంచంలో పారిశ్రామిక రంగంలో మన దేశం పదకొండవ దేశం, సాంకేతిక నైపుణ్యతలో అయిదవ దేశం. వ్యవసాయ రంగంలో కూడా ఎవరికీ తీసికోని దేశం, ప్రతిక్షణ

వనరులు కలిగిన బ్రహ్మాండమైన దేశం, మానవ సంపద కలిగిన దేశం, 60 కోట్ల ప్రజలు రాత్రింబవళ్లు కష్టపడి సంపదను సృష్టిస్తున్నారు ఈ దేశంలోని బలహీన వర్గాలవారు, కష్టపడి పని చేసేవారు దారిద్ర్యాన్ని తొలగించి సంఘంలో, నాగరికతా ప్రపంచంలో సాంఘిక న్యాయం సంపాదించి వారు కూడా ఉత్తమ మానవులుగా బ్రతకాలనే కోర్కెతో రాత్రింబవళ్లు కష్టపడి పనిచేస్తుంటే పరిపాలనచేసే పాలకవర్గం పెట్టుబడిదారీ సిద్ధాంతానికి సంపూర్ణంగా అంకితమై ఆ పాత పద్ధతులను తొలగించుకోలేక, వారి సంపదను, వారి కష్టాన్ని పెట్టుబడిదారి వర్గ చేతుల్లోనే వుంచడం, ధనాన్ని కేంద్రీకరించడం జరుగుతున్నది. గత ముప్ఫయి సంవత్సరాలుగా ధనవంతులు మరీ ధనవంతులు కావడం. దరిద్రులు మరీ దరిద్రులు కావడం జరుగుతున్నది. 1947 వ సంవత్సరంలో వీరిద్దరిమధ్యా అగాధం ఒకటికి పదిరెట్లు వుంటే ఇప్పుడది ఒకటికి ఇరవై రెట్లు పెరిగింది. అయితే దరిద్రుడు డబ్బు సంపాదించడం లేదా, ఇల్లు కట్టుకోవడం లేదా, బట్ట కట్టుకోవడం లేదా, తిండి తినడం లేదా అంటే అన్నీ చేస్తున్నాడు. కాని పెరుగుతున్న జీవితావసరాలను దృష్టిలో పెట్టుకుంటే అతను బాగు పడ్డాడు అని అనుకుంటే మాత్రం అది పొరబాటు. ఈనాడు పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకొని, సాంఘిక న్యాయాన్ని అక్షరాలా అమలు జరిపి, ఉత్పత్తితో పాటు సాంఘిక న్యాయాన్ని సమకూర్చడానికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు స్పష్టమైన ప్రణాళికలు వేసి దానిని అమలు పరచిన నాడే ఈ దేశంలో ప్రజాస్వామ్యం మనగలుగుతుంది. సామ్యవాదాన్ని ఆలోచించటానికి అవకాశం వుంటుంది, అంతేతప్ప మొసలి కన్నీరు కారుస్తూ సోషలిజం గురించి మట్లాడుతూ పెట్టుబడిదారీ వర్గాన్ని పోషిస్తే ఈ సమస్యలు పరిష్కారం కావు ఇదివరకు ఉత్పత్తి శాతం 9 పర్సెంట్ వుంటే అది సంవత్సర సంవత్సరానికి 8 పర్సెంటు, 7 పర్సెంటు, 6 పర్సెంటు, 5 పర్సెంటు, నాలుగు పర్సెంటుకు తగ్గుతూ ఈ సంవత్సరం దేశం మొత్తం మీద ఉత్పత్తి చూస్తే మైనస్ ఒకటి. మైనస్ రెండు మధ్యకు వచ్చిందని చెప్పటానికి బాధగా వుంది. ప్రణాళిక పట్ల, పారిశ్రామికాభివృద్ధి పట్ల, వ్యవసాయాభివృద్ధి పట్ల వివిధ రాజకీయ పక్షాలు తీసుకున్న సిద్ధాంతాల గురించి ఇప్పుడు చెప్పటానికి సమయం లేదు కాని ఈనాడు ఉత్పత్తి పడిపోయింది. మన రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధి పెరగవచ్చు దేశం మొత్తంగా చూస్తే కొంత పెరిగినట్టు కన్పించవచ్చు. కాని రెండున్నర శాతం పడిపోయింది. పారిశ్రామికాభివృద్ధి తగ్గుతున్నది. దానికి కారణాలు పరిశీలించి పరిష్కరిస్తే తప్ప ప్రణాళికలు జయప్రదంకావు. ప్రణాళికలు రూపొందించినా అమలులోకి వచ్చేటప్పటికి అనేక ఇబ్బందులు వస్తున్నాయి. రెండు కారణాలు కన్పిస్తున్నాయి. అంతర్జాతీయంగా. ప్రపంచ వ్యాప్తంగా సాగుతున్న ఆర్థిక పరిణామాలు. దాని నుండి మనం విడివడి ఒంటరిగా బ్రతకలేము. ఒంటరిగా ఆలోచించలేము. ప్రపంచములో పెట్టుబడిదారి వ్యవస్థ 75 పర్సెంటు ఆవరించి వున్నప్పుడు దానితో మన ఆర్థిక సంబంధాలు ముడిపడి వున్నప్పుడు పెరుగుతున్న ఇన్‌ఫ్లేషన్‌లో మనం తట్టుకోలేక పోతున్నాము. నిన్ననే కార్టర్ అమెరికా అధ్యక్షులు ఒక మాట చెప్పారు. మాకు ఇద్దరు శత్రువులున్నారు. ఒకటి ఇన్‌ఫ్లేషన్ రెండవది ఇంధనం కరువు

ఈ ఇద్దరి శత్రువుల నుండి ఎలా బయట పడతామా అని భగవంతుని ప్రార్థిస్తున్నాను అని అన్నారాయన, భారతదేశ ఆర్థిక వ్యవస్థకూడా ఇన్‌ఫ్లేషన్‌తో ముడిపడి వుండటం వల్ల మనం దానినుండి బయటపడే స్థితిలోలేము ఈ సంవత్సరం 22 పర్సెంటు ధరలు పెరిగాయంటే, నోట్ల ముమ్మరం పెరిగిందంటే ఎన్ని ప్రణాళికలు వేసినా ఆచరణలో పెట్టటం సాధ్యం కాదు. బ్రేకింగ్ పాయింట్ వచ్చింది. స్వయం సమృద్ధిగా స్వంతకాళ్ల మీద నిలబడి, పెట్టుబడిదారులతో, ఎగుమతి దిగుమతి వ్యాపారస్తులతో తెగతెంపులు చేసుకోనంత వరకూ మనం ఆర్థికాభివృద్ధి సాధించడం అసంభవం. ఇప్పటికే పరిస్థితి ముంచుకువచ్చి ముందుకు వెళ్ళలేని పరిస్థితిలో వున్నాము ఇటువంటి పరిస్థితులలో రాష్ట్రప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నదో మంత్రిగారు తమ ఉపన్యాసంలో చెప్పలేదు. రేపు సమాధానంలో ఏమైనా చెబుతారేమో తెలియదు. దేశ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి, అవసరమైన మౌలికమైన చర్యలు, అవసరమైన ప్రోగ్రామ్స్, ఏమి తీసుకోబోతున్నారు. ఏమి ఆలోచిస్తున్నారు అనేవి ఏమీ చెప్పలేదు. గోప్యంగా వుంచారు. దానిలో అడుగు పెడితే చాలా సమస్యలు వస్తాయి. చాలా ప్రశ్నలకు సమాధానం చెప్పవలసి వస్తుంది. కనుక తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతి అన్నట్లుగా దాటవేస్తున్నారు. వున్న ఇబ్బందులను బహిర్గతం చేసుకొని స్పష్టంగా చెప్పటానికి ప్రభుత్వానికి ధైర్యం లేదంటే, దానికి కావలసిన ప్రత్యామ్నాయ పరిష్కార కార్యక్రమాలు ఏమిటో చెప్పటానికికూడా ఈ ప్రభుత్వం సంసిద్ధంగా లేదంటే వారి అధోగతికి జాలి కలుగుతున్నది. ఆర్థిక విధానంపై ఇటీవల ఢిల్లీలో ప్రపంచ దేశాల మహాసభ జరిగింది. దానిలో మనం ఒక వైఖరి తీసుకున్నాము అంతమాత్రాన సరిపోదు. ఫాలో అప్ యాక్షన్ ఏమిటో, ఆచరణలో ఏమి చేయదలచుకున్నారో ప్రకటించే ధైర్యం కన్పించటం లేదు వారు పెట్టుబడిదారి పంథా నుండి బయటకు రావడానికి, విడిపోవడానికి సంసిద్ధంగా లేరని మనవిచేస్తున్నాను. నిన్ననే ఇందిరాగాంధిగారు తమ నియోజకవర్గం అయిన మెదక్‌లో పర్యటిస్తూ నేను ప్రజల నిత్య సమస్యలను పరిష్కరించేంత వరకూ విశ్రమించను, నిద్రాహారాలు మానుకొనిఅయినా, రాత్రింబవళ్ళు కష్టపడి అయినా వారి సమస్యలు పరిష్కరించేవరకూ నిద్రపోను అని శపథం చేశారు. దేశప్రధానిగా వుండి వారు అంత స్పష్టంగా మాట్లాడినందుకు నేను సంతోషిస్తున్నాను. జనవరిలో గెలచి ఫిబ్రవరిలో మీ కార్యక్రమాలు ఏమిటి అవి ప్రశ్నించి సమాధానం చెప్పవలసిందని నేను అడగటంలేదు. దానికి అవసరమైన కార్యక్రమాలకు సమయం మీరు తీసుకోండి. కాని దాని గురించి మీరు ఆలోచిస్తున్నారా? అమలుపరచడానికి చిత్తశుద్ధితో దానికి ప్రతిబంధకాలు వస్తున్నప్పుడు, ఆటంకాలు వస్తున్నప్పుడు వాటిని గుర్తించి తొలగించడానికి ముందుకు వస్తున్నారని ప్రజలకు నమ్మకం కలిగితే మాకు నమ్మకం కలిగితే మీ ఉపన్యాసాలపట్ల మీ ధోరణి పట్ల ఏమైనా సానుభూతితో న్యాయంగా విచారించడానికి విమర్శించడానికి సిద్ధంగా వున్నాము. అది ఏమీ లేదు. ఆచరణలో ఏమి వుంది? ఈ రాష్ట్ర ప్రభుత్వం భూసంస్కరణల చట్టాన్ని అవలంభించామని చెప్పింది. ఇందిరా గాంధీగారు నిన్న మెదక్‌లో చెప్పారు,

ఇక్కడ చెబుతున్నారు. పది లక్షల ఎకరాలు వచ్చాయి. యింకా రెండు లక్షల 50 వేల ఎకరాలు పంపకం కాలేదన్నారు. ఎవరికి యిచ్చారు, ఎవరికి దొరికాయి? ఏ భాగ్యవంతులకు దొరికాయో, ఏ దౌర్భాగ్యులకు దొరికాయో దొరకలేదో తెలియదు గాని భూసంస్కరణల చట్టాన్ని నీళ్ళు కార్చి భూస్వామ్య వర్గాలు ఆ భూములను దాచుకుంటూ వుంటే మౌలికమైన మార్పు ఎక్కడ వుంది? ఉత్పత్తి సాధనాలను మీరు సంఘపరం చేశారా? పేదవారికి అప్పగిస్తున్నారా? ఏదో 200 రూపాయల బియ్యం, రెండు వందలు నగదు ఇచ్చి మట్టి వేసి గుడిశె వేసుకొని బ్రతకండి అని కాలక్షేపం చేయడానికి కొన్ని కోట్ల రూపాయలు కేటాయించవచ్చు కాని యీ దేశములో నిజాయితీతో మౌలిక మార్పులు తెచ్చి ప్రజాస్వామ్య ప్రాతిపదిక మీద సామ్యవాదానికి వుపయోగపడే విధంగా ఆర్థిక యంత్రాంగం, మనస్తత్వం వుందంటే పొరపాటు అవుతుంది, అటువంటి పంథాలో, పక్కలో ఆలోచించడం లేదని మనవి చేస్తున్నాను. ఈ పంపక విధానం ఎట్లా వుంది? ఆఖరుకు డీజిల్, కిరోసిన్ కూడా దొరకడం లేదు. వాటి కొరకు పడిగాపులు పడుతున్నారు ప్రజలు. స్త్రీలు పురుషులు వేల మంది చక్కెర కొరకు కిరోసిన్ కొరకు నిత్యావసర వస్తువులు ఏమైతే పది, పదిహేను వున్నాయో, వాటి కొరకు బాధలు పడుతున్నారు వాటిని పరిష్కారం చేయండి. ఒక కలంపోటుతో పరిష్కారం చేయవచ్చు. దానికి కొన్ని వందల కోట్ల రూపాయలు అవసరం లేదు. విదేశీ మారకం అక్కరలేదు. సంకల్పశుద్ధి, కృతనిశ్చయం వుంటే చాలు ఖచ్చితంగా

11-10 a.m. ఢిల్లీ నుండి ఆర్డరువేసి పంపక విధానం స్ట్రీంలైను చేస్తే మీరు పంపకం చేయవచ్చు. అవసరమున్న మోతాదులో రైళ్ళద్వారా సప్లయి చేస్తామని వారు నిశ్చయము చేస్తే ఒక నెల రోజుల్లో అందరు గుర్తించి, సంతృప్తి పడి విశ్వాసముతో మాట్లాడే పరిణామాన్ని మార్పులను తీసుకురాగలుగుతారు. దాని మీద మీ ఆలోచనను కేంద్రీకరించాలి. ఈ పంపక విధానం సాగుతుంది, యింకా చేస్తామంటారు. ఏమిటి మా పంపక విధానం? మీ పంపక విధానములో సరఫరా లేదు, దుకాణం లేదు, వ్యక్తుల మనస్సుల్లో యిష్టం లేదు, ఏదో సిద్ధాంతం వుంది గాబట్టి యంత్రాంగము వుంది గాబట్టి యిన్‌ఫ్రాస్ట్రక్చర్ వుంది గాబట్టి దానిద్వారా ముందుకు పోతున్నామని చెప్పడం ప్రజల సమస్యలను పరిష్కారం చేయడం కాదు. ఈ సమస్యలు యింకా జటిలం అవుతున్నాయి. పరిష్కరించకుంటే బాధలకు గురికావలసి వస్తుందని హెచ్చరిక చేయకతప్పదు. ఎంతవరకైతే చక్కెర పరిశ్రమను, జౌళి పరిశ్రమను నిత్యావసరవస్తువుల పరిశ్రమలను జాతీయంచేయకుండా, ఈ విధానాన్ని దుబారాను కొనసాగిస్తూ, దేశ అవసరాలు తీర్చకుండా విదేశాలకు ఎగుమతిచేస్తూ కొంతమంది స్వార్థపరులను పోషిస్తూఉంటారో అంతవరకు ఈ అశేషజనం యొక్క యిబ్బందులను తొలగించడం సాధ్యం కాదు. మౌలిక మార్పులు తీసుకురావాలి. ఇందిరా గాంధీ గెలిచిన తరువాత ఎవరో చెప్పారు, ఇందిరా గాంధీగారి దగ్గర వున్న ప్రముఖులు చెప్పారన్నారు. పత్రికలలో వచ్చింది భారత దేశములో యీ పరిశ్రమలను జాతీయం చేసే ఆలోచన మాకు లేదు, అని. కాబట్టి ఎప్పటికి పెట్టుబడిదారీవర్గానికి అనుకూలంగానే ప్రకటనలుచేస్తున్నారు. మీరుభయపడకండి, మేము వున్నాము జాగ్రత్తగా, పేదవారికి చెప్పగలుగుతాము, ధనవంతులకు

చెప్పగలుగుతాము, ఉభయులను బుజ్జగిస్తూ కాలక్షేపం చేయగలము ఆ విద్య మాకు వస్తుందని చెప్పుకోవడమేనా? మనస్ఫూర్తిగా ఆలోచిస్తూ, ఆర్థిక వాస్తవాన్ని పరిశీలిస్తూ ప్రపంచ దేశాలయొక్క పరిణామాలను దేశ అనుభవాన్ని గుర్తిస్తూ ఎంతవరకైతే మౌలికమైనటువంటి కీలకమైనటువంటి పరిశ్రమలను జాతీయం చేసి వాటి ద్వారా వచ్చే సంపదను పంపకం చేయరో అంతవరకు యిందులో జరుగుతున్నటువంటి దుర్మార్గాన్ని అరికట్టడం సాధ్యం కాదు. పోతే బ్యాంకులను జాతీయం చేశామని చెప్పుకున్నారు. 15 సంవత్సరాలు అయింది. జాతీయం చేయబడిన బ్యాంకుల గురించి యిక్కడ కూర్చున్న మంత్రి శేషావతారంగారికి బాగా తెలుసు బ్యాంకుల ఋణాలు లేపోవడం వల్ల బ్యాంకుల ఎవోయనిరాకరణ వల్ల వారి మంత్రిత్వ శాఖలో కార్యక్రమాలు ఏవీ ముందుకు పోవడం లేదు. లెక్కలు చూస్తే 25 లక్షల పైన వ్యాపారం చేస్తున్న సంస్థలకు యీ బ్యాంకులు 90 శాతం ఋణాలు ఇస్తున్నాయి. సన్నకారు రైతులకు కుటీర పరిశ్రమలవారందరికి కలిపి 10 శాతం యిస్తున్నారు. ఆనాడు 3, 4 వుంటే యీనాడు పదికి పెంచామని సంతృప్తిపడితే అది ఆత్మవంచన, పరవంచన తప్ప యీ దేశము యొక్క ప్రగతి గురించి, యీ దేశ అవసరాలు తీర్చే బాధ్యత గురించి మాట్లాడడం కాదని మనవి చేస్తున్నాను. ఎందుకు చేయకూడదు? డబ్బుకు యిబ్బందా? దానికి వర్షపాతం వస్తుందా, డ్రౌటు వస్తుందా? మీ బుర్రల్లో డ్రౌటు వుంది. మీకు సజీవమైనటువంటి ఆలోచన రావడం లేదు. వచ్చినట్లయితే జాతీయం చేయబడిన బ్యాంకులు ప్రతి రోజు ఎన్ని కోట్ల రూపాయలు పేద ప్రజలకు యిస్తున్నారు, హరిజనులకు, గిరిజనులకు బడుగువర్గాలకు కుటీర పరిశ్రమలకు యిస్తున్నారనేది పరిశీలన చేస్తే ఒక సంవత్సరములో గుణాత్మకమైన మార్పుల తీసుకురావచ్చు పది పర్సెంటు కాదు, వచ్చే పది సంవత్సరాలలో 20 సంవత్సరాలలో 80 పర్సెంటు బలహీనవర్గాలవారికి కేటాయిస్తామని చెప్పగలిగిన స్థితి రావాలంటే ప్రతి సంవత్సరం 25 పర్సెంటు ప్రగతి సాధించుకోవాలి. ప్రపంచములో నూతనంగా స్వాతంత్ర్యము సాధించుకొని అభివృద్ధి అవుతున్న ప్రోగ్రెసివ్ కంట్రీస్ ఆర్థిక విధానము మొత్తము ప్రపంచ ఆర్థిక వ్యాపారములో 5 సంవత్సరముల క్రింద 7 పర్సెంటు వుండినది కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దాదాపు ఈ వంద దేశాలవారు ప్రపంచ వ్యాపారములో వున్న వారి 7 పర్సెంటును 11 కు పెంచాలని అనుకున్నప్పుడు, 20 వ శతాబ్దము పూర్తి అయ్యేవరకు 25 పర్సెంటు వరకు చేరగలుగుతామనుకున్నప్పుడు, అదే సిద్ధాంతాన్ని మన దేశములో బ్యాంకుల ఋణాల విధానానికి ఎందుకు వర్తింపజేయకూడదు? బ్యాంకులు 90 పర్సెంటు పెట్టుబడిదారులకు 10 పర్సెంటు సన్నకారు రైతులకు యివ్వడమనేదే దేశములో ఆర్థిక వ్యత్యాసాలకు అసమానత్వాలకు మూల కారణం. పరిశ్రమలు జాతీయము చేయడము, బ్యాంకుల డబ్బు సద్వినియోగము చేయడము, భూసంస్కరణలు అమలు చేయడము, యివి మౌలిక విషయాలు. వ్యవస్థాపూర్వకమైనటువంటి మార్పుకు సంబంధించిన విషయము అందుకని స్ట్రక్చరల్ ఛేంజెస్ రావాలి. ఏమి చేస్తున్నారు? మంత్రులు ఏమి చేస్తున్నారు, బ్రహ్మాండమైనటువంటి

కార్యక్రమాలు చేయబోతున్నాము, యీ సంవత్సరం ఆఫీసు టైమింగ్సు మార్చాము. వచ్చే సంవత్సరం యింకొకటి మార్చబోతున్నాము అంటే ఆ మార్పులు మీరు చేసినా చేయకపోయినా సంతోషమే. కాని ఏ మార్పులైతే యీ సంఘ వ్యవస్థను మారుస్తాయో సాంఘిక ప్రగతికి తోడ్పడుతాయో అలాంటి మార్పులు చెన్నారెడ్డిగారి ప్రభుత్వంలో ఏవైనా వున్నాయా అని లెక్కవేస్తే జీరో అని చెప్పకతప్పదు. భూసమస్య పరిష్కారం కాలేదు, బ్యాంకుల విధానం మార్చలేదు, హరిజనులకు యిండ్ల స్థలం యివ్వలేదు, 400 రూపాయలు యిచ్చి కట్టిస్తామని కొన్ని జిల్లాలలో కొన్ని యిండ్లు కట్టించారు. మేమే ఎక్కువ కష్ట పడుతున్నామని చెబుతున్నారు. ప్రగతి అంటే యిది కాదు, బిచ్చగాడికి ముష్టి వేసినట్లు వేసి దేశాన్ని ఉద్ధరిస్తున్నామని చెప్పడం కాదు. దోపిడివర్గాలకు అరి కట్టాలి. ఎంతవరకు అరికట్టారు? ఏ లెక్కలు చూపించారు ఆర్థిక మంత్రిగారు. ఎక్కడ చూచినా దోపిడి. మౌలికమైనటువంటి సమస్యలను ముట్టుకోకుండా నిరాకరిస్తున్నారు గాబట్టి సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఇటువంటి బడ్జెటులు ఎన్ని పాసు చేసుకున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే వుంది. 25 సంవత్సరాల నుండి యీ శాసనసభలో చూస్తున్నాము. అలాగే సాగిపోతున్నది. మంత్రులు, ముఖ్యమంత్రులు మారిపోతున్నారు, ప్రణాళికలు సాగిపోతున్నాయి. పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి అవుతున్నది. మంత్రులు వస్తున్నారు, పోతున్నారు. వారి గ్రూపు సమస్యలు పరిష్కారం అవుతున్నాయో లేవో తెలియదు. ఈ రాజ్యం సాగిపోతున్నది. సిస్టం మారడం లేదు. సిస్టం మారాలంటే మౌలికమైన మార్పులు రావాలి. వారు చేయగలుగుతారా, మీరు ఆశిస్తున్నారా అంటే నేను ఆశించడం లేదు. అయితే ఆ పక్షములో వున్న మిత్రులు చాలా మంది నాకు తెలుసు. వారు కూడ కోట్ల మంది ప్రజల ప్రేమాభిమానాలతో, అనేక సమస్యలు పరిష్కారం చేస్తామని, చేయిస్తామని ఆశతో, విశ్వాసముతో యిక్కడికి వచ్చారు. ఇందిరా గాంధిగారి మీద విశ్వాసముతోనో, ప్రణాళికల పేర చేసే ప్రచారముపైన విశ్వాసంతోనో ప్రజల ప్రేమపూర్వకమైన ఓట్లతో వచ్చారు. మీరందరు మా అన్నదమ్ములు. ప్రజల సమస్యల గురించి మీరు ఎన్ని అడుగులు ముందులు వేస్తే మీ ముందు మేము వుండి మీతో సహకరించడానికి లేకపోతే సహాయపడడానికి అన్ని విధాల మేము సిద్ధంగా వున్నాము. కాని సోషలిజం పేరు చెప్పి ప్రజానీకానికి న్యాయంగా అవసరమైన కనీస నిత్యావసర వస్తువులను సరఫరా చేయడానికి వారి మౌలికమైన సమస్యలను తీర్చడానికి ఒకటి రెండు చర్యలు తీసుకోడానికి వెనక్కు పోతూ వుంటే, వ్యతిరేకిస్తూ వుంటే భూస్వాములకు కోటీశ్వరులకు లొంగిపోతూ వుంటే దానికి ఏమి అనాలి ? ఎంతకాలం ఈ తప్పుడు ప్రచారాన్ని ప్రజలముందు చెబుతారు ? మీరు ఎంతకాలం ఈ భారం మోస్తారు ? మోయజాలరు తప్పకుండా మీరు సమాధానం చెప్పుకోవలసి వస్తుంది. అప్పుడు మళ్లీ సమస్యలు వస్తాయి. అయితే ప్రజలు అడుగుతారు ? దానికి ఇంకా టైము ఉందేమో ? మీకు విద్య, యుక్తి ఉంటే కొంతకాలం కాపాడతారు కాని ఇది మీకు ధర్మం కాదు. న్యాయం కాదు. ప్రజాస్వామ్యంప్రకారం మీరు చేయవలసిన కర్తవ్యం కాదు. ఎంత

తొందరగా మార్పులు తీసుకొని రావడానికి ప్రయత్నం చేస్తే అంత మంచిదని మనవిచేస్తున్నాను ఆర్థిక మార్పులకోసం, మౌలికమైన మార్పుల కోసం మనమంత ఒక్కటిగా కృషి చేయాలని మనవిచేస్తున్నాను. అలాగా చేస్తేనే ఈ దేశంలో ఉన్న దారిద్ర్యాన్ని, దుర్భిక్ష పరిస్థితిని ఎదుర్కొని ముందుకు పోగలమని మనవి చేస్తున్నాను. అటువంటి చర్యలకు ప్రభుత్వం పూనుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. శ్యామలరావు (చీపురుపల్లి) :— అధ్యక్షా, ఈ బడ్జెటుకు సంబంధించి గౌరవ ప్రతిపక్ష సభ్యులు, గౌరవ ప్రభుత్వ పక్ష సభ్యులు చాలా 11-
విషయాలు మాట్లాడారు. అయితే ఈ బడ్జెటుకు సంబంధించి నా అభిప్రాయాలను మనవి చేసే ముందు ఈ బడ్జెటు ప్రారంభమైనటువంటి వాతావరణం గురించి కొంచెము మీ దృష్టికి తీసుకోని రావాలి. ఈ బడ్జెటు సమావేశంలో ఒక ప్రత్యేకత ఉందని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఏళ్లేటా ప్రారంభమయ్యే సమావేశాలలాగ కాకుండా ఈ సమావేశానికి ఒక ప్రత్యేకత ఉందని ఈ సభకు తమద్వారా మనవి చేస్తున్నాను. కేవలం కావాలని మాత్రమే ప్రతిపక్షాలవారు విమర్శ చేస్తే ధైర్యంగా కనస్ట్రిక్టివ్‌గా రూలింగ్ పార్టీ సభ్యులు సూచనలు చెప్ప గలిగారని నిరూపించినటువంటి ఒక ప్రత్యేకత ఈ సమావేశంలో కనిపిస్తున్నది. ఏమైనా లోపాలు ఉన్నప్పుడు, పొరపాట్లు జరిగినప్పుడు ఆ పొరపాట్లను కప్పిపుచ్చుకొనడంకన్నా దానిని అంగీకరించి సరిదిద్దుకొవడం ఉత్తమం అని శ్రీమతి ఇందిరాగాంధీగారు చెప్పినటువంటి సూత్రాన్ని రూలింగు పార్టీవారు చాలామంది ఆచరణలో పెట్టే ధైర్యం ఈ సమావేశాలలో కనిపించిందని మనవి చేస్తున్నాను. అత్యంత ఉత్సాహపూరితమైన, ఆశాజనకమైన, హర్షదాయక మైనటువంటి వాతావరణంలో ఈ బడ్జెటు సమావేశాలు ప్రారంభమైనాయని నా అభిప్రాయం. 30 నెలలుగా భారత దేశ ప్రజలు కన్ను మూసినా, కన్ను తెరిచినా కనిపించే జనతా పీడకల విరగడైపోయి ప్రజలు హాయిగా, ఆనందంగా నిట్టూర్చే శుభవేళ ఈ సమావేశాలతో ప్రారంభమైందని మనవిచేస్తున్నాను. అంతేకాదు భవిష్యత్తుకు వెలుగులు వెదజల్లే భారత భానున్ని జనతా, లోకదళ్ అనే రాహు కేతులవల్ల పట్టిన గ్రహణం వెలుగు పోయి ఒక ప్రశాంత పరిస్థితి నెలకొన్న తరుణంలో ఈ బడ్జెటు సమావేశాలు ప్రారంభం కావడం అత్యంత శుభ సూచకమని కూడా నేను మనవిచేస్తున్నాను. అశాంతి, అవినీతి, అన్యాయం అక్రమం, దోపిడి, దౌర్జన్యంతో భయకంపితులై వారు భారత దేశ ప్రజలు. జనతా ప్రభుత్వం మీద పెట్టుకున్న ఆశలు పోయి, ఆశయాలు పోయి, ఆదర్శాలు పోయి-దేశం ఎటు వెళుతుందనే ఒక అనిశ్చిత, అస్తవ్యస్త. సందిగ్ధ, సంక్లిష్ట పరిస్థితి నుంచి విముక్తి కలిగినటువంటి మహత్తరమైన తరుణంలో ఈ బడ్జెటు సమావేశాలు ప్రారంభము కావడము శుభ సూచకమని మనవిచేస్తున్నాను. శ్రీ మొరార్జీదేశాయ్‌గారి మొండి వైఖరి, జగజ్జీవన్‌రాం గారి జిత్వం, చరణ్ సింగ్ గారి చపలత్వం, ఫెర్నాండేజ్‌గారి ప్రేలాపన, రాజ్ నారాయణ గారి రభసలతో చిన్నాభిన్నమైనటువంటి దేశ ఆర్థిక వ్యవస్థ, రాజకీయ వ్యవస్థ

తారుమారు అయిపోయి శ్రీమతి గాంధీ నాయకత్వాన సుస్థిరమైనటువంటి ప్రభుత్వం ఏర్పడ్డ మహత్తర తరుణంలో ఈ సమావేశాలు ప్రారంభమైనాయి. అందుకే ఇది చాలా ఆశాజనకం, చాలా హర్షదాయకమైన సమావేశంగా నేను అభివర్ణిస్తున్నాను. దీనిని గౌరవ ప్రతిపక్ష సభ్యులు అంగీకరిస్తారని అనుకొంటున్నాను. ఇంత ఆశాజనకమైనటువంటి వాతావరణంలో ప్రారంభమైన బడ్జెటులోని విధానాలు చూపినప్పుడు ఆశించినంత అభ్యుదయకరంగా లేవని మాత్రం నేను మనవిచేస్తున్నాను. అయితే బహుశా శ్రీమతి ఇందిరా గాంధీ ప్రభుత్వం ఏర్పడకముందు జనతా ప్రభుత్వం లేక అధర్మముగానో, ఆపద్ధర్మముగానో, ఏర్పడిన లోక్‌దళ్ ప్రభుత్వం ఉందనే ఉద్దేశంతో వారి తాలూకు మితవాద అభివృద్ధి నిరోధక భావాలను ఒక ప్రక్క దృష్టిలో పెట్టుకొని, ఇంకొక ప్రక్క కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుల సందర్భంలో మన ఆంధ్ర రాష్ట్రం పట్ల చూపిన పక్షపాత వైఖరిని దృష్టిలో పెట్టుకొని, మరొక ప్రక్క శ్రీమతి ఇందిరా గాంధీగారి తాలూకు అభ్యుదయ విధానాలను సాధ్యమైనంతవరకు సమపాళ్ళలో చూపించడానికి తంటాలు పడి శ్రీ రాజారాంగారు ఈ బడ్జెటును తయారుచేసినట్లు కనిపిస్తున్నది. అయితే ఏనుగు పడుకుంటే ఏద్దుపాటి చేయదా అని ఒక సామెత ఉంది. మొత్తానికి అసలు సిసలు ఇందిరాగాంధేయవాది అయిన శ్రీ రాజారాం గారు కొంతవరకైనా దీనిని రూపొందించడంలో కృతకృత్యులైనారని, భవిష్యత్తులో ఇంతకంటే విప్లవమైనటువంటి, ఆదర్శపూరితమైనటువంటి బడ్జెటు వస్తుందని ఆశించవచ్చు. సాధారణంగా లోటు బడ్జెటు అభివృద్ధికి చిహ్నం అని ఆర్థిక శాస్త్రవేత్తలు చెబుతూ ఉంటారు. గౌరవ ప్రతిపక్ష సభ్యులు ఒక మాట చెప్పవచ్చు. ఖర్చు పెట్టిన ప్రతి ఒక్క పైసా ప్రయోజకరంగా ఉపయోగపడి ఇంకా జరుగవలసిన అభివృద్ధి కోసం వచ్చిన లోటును అభివృద్ధికి చిహ్నం అని చెప్పవచ్చు. ఈ విధంగా దుబారా వ్యయం చేసి లోటు బడ్జెటును అభివృద్ధికి చిహ్నం అని చెప్పడం సమంజసం కాదని ప్రతిపక్ష సభ్యులు అంటే అనవచ్చు. కాని ఇప్పుడున్నటువంటి ఈ వ్యవస్థలో అది సాధ్యం అవుతుందని నేను అనుకోవడం లేదు. మన ప్రభుత్వపు ఆశయాలు, విధానాలు ఎంత ఆదర్శప్రాయమైనవి అయినా, ఎంత ప్రజా ప్రయోజనాన్ని కలిగినటువంటివి అయినా ఆచరణలో వాటిని అమలు జరుపుతున్నటువంటి ఈ బ్యూరోక్రటిక్ యంత్రాంగం తాలూకు ప్రవర్తనవల్ల అయితేనేమి, వారి తాలూకు కార్యక్రమాలవల్ల అయితేనేమి జాతీయ ప్రయోజనాలను తమ స్వప్రయోజనాలకు వినియోగ పరుస్తున్నాయి, అన్యాయంగా, అధర్మంగా, అవినీతికరంగా జాతి సొత్తును అపహరించి కోటానుకోట్ల పేద ప్రజల నోటిమీగ కొట్టిని తన్నుకొని పోతున్నటువంటి వ్యవస్థలో ఉన్న ఈ యంత్రాంగంలో ఉన్న వారి ప్రవర్తనలో మార్పు రానంతవరకు మనం ఎన్ని అభివృద్ధికరమైన శాసనాలు చేసినా, ఎన్ని బ్యాంకులను జాతీయం చేసినా ఆశించిన ఫలితంలో కనీసం 1/4 వాటా ప్రజలకు అందలేదని

11-30 a.m. చరిత్ర నిరూపించినటువంటి సత్యం అని నేను మనవి చేస్తున్నాను. శాసనకోసం ప్రతిపక్షాల వారు విమర్శించవచ్చు. సమర్థనకోసం మేము సమర్థించుకోవచ్చు.

కాని ఈ రోజు 30 సంవత్సరాల మన చరిత్ర చూసినప్పుడు, మనము ఆశించినటువంటి ఫలితాలు, ప్రజలలో అమలు జరిపినటువంటి యంత్రాంగపు విప్లవాలవల్ల ఏ విధంగా ప్రజలకు అందకుండా పోయాయి అన్నది చరిత్ర నిరూపించినటువంటి సత్యము. మనం అయితే ఎన్నో అభ్యుదయకరమైనటువంటి శాసనాలు తీసుకువచ్చాము. ప్రజల సంక్షేమం కోసం, మహారాజులు, జమీందారులు, ఈనాందార్లు, సామంతులు అందరూ కూడా చరిత్రలో మట్టి కొట్టుకుపోతే మరొకప్రక్క స్వతంత్రం వచ్చిన నాటికి సామాన్యమైనటువంటి స్థితిలో ఉండి అవినీతి అక్రమాలతో హఠాత్తుగా కొంతమంది ఆవనిలో కోటీశ్వరులు అయి వెలసి పోయినారు. కోళ్లు తిన్నవారు పోతే గొర్రెలు తిన్నవారు వచ్చారు. చేసినటువంటిది అభ్యుదయకరమైనటువంటి శాసనమే. దాని అమలులో ఒక పాత భూర్జువా వర్గం పోతె ఇంకొక క్రొత్త భూర్జువా వర్గం దేశంలో తయారు అయిపోయింది. అట్లాగే సన్నకారు రైతాంగం కోసం సామాన్య ప్రజల సంక్షేమం కోసం సహకార రంగాన్ని తీసుకవచ్చి సహకారపు బ్యాంకులు పెడితే చివరకు పంచి ఇచ్చిన ఋణముకన్నా దిగమ్రింగినటువంటి ధనమే ఎక్కువ అయిపోయింది. అలాగే వ్యవసాయపు విప్లవానికి పరిశ్రమల నిర్మాణానికి విద్యా వైద్య సౌకర్యాలకు వేల కోట్ల ధనం వ్యయముతో ప్రణాళికా పథకాలు ఎన్నో మన ప్రభుత్వాలు రూపొందిస్తే అవి అక్రమ వర్తన కంట్రాక్టర్ల స్వార్థపరత్వాలవల్ల పంచినటువంటి ప్రగతికంటే పంచుకు తిన్నదే ఎక్కువ అయిపోయింది. నిన్న మండలి కృష్ణారావుగారు చెప్పినట్లు దేశంలో ఎన్నో అభ్యుదయకరమైనటువంటి మార్పులు తీసుకురావడం ముఖ్యంగా ప్రజా క్షేమం కోసం ఈ రోజున, ఈ ఆర్ అండ్ బి అనండి ఇర్రిగేషనుకి సంబంధించి అనండి పంచాయితీ రాజ్‌కి సంబంధించి అనండి మనం ఇచ్చిన కోటానుకోట్ల రూపాయలు ఏ విధంగా దుర్వ్యయం అయిపోయాయో ఒకసారి మనం ఆలోచించినప్పుడు అవి కేవలం కంట్రాక్టర్ల చేతిలోనికి పోయినప్పటికి ఈ ధనం అంతా కూడా ఏ విధంగా మారుతోందో మీకు తెలుసు. ఇసుకను సిమెంటుగా మార్చేస్తున్నారు. గోతులు మాతులుగా చిత్రిస్తున్నారు బిల్డింగులు కట్టకుండా కూలినట్లు వ్రాసేస్తున్నారు. రహదార్లు వేయకుండా వేసినట్లే సృష్టిస్తున్నారు. ఈ విధంగా ఇంద్రజాలము ఎరిగినటువంటి వారు కంట్రాక్టర్లు, ఉద్యోగులు ప్రజల తాలూకు ప్రగతి బాటలో ముళ్ళ బాటలు నిర్మించడంవల్లనే 30 సంవత్సరాలుగా ప్రభుత్వాలు ఎంత ఆదర్శవంతమైన కార్యక్రమాలను చట్టాలను రూపొందించినప్పటికి కూడా ఆశించిన ఫలితం ప్రజలకు అందకుండా పోయినది దీనికి కారణం ఏమిటి? ఈ రోజున ఈ శాసన సభ్యులు, ప్రజలచే ఎన్నుకొనబడినటువంటి, ప్రజా ప్రతినిధులుగా ఉన్నటువంటి మా తాలూకు శక్తి కేవలం నీటిలో మొసలిలా తయారయిపోయింది. శాసన సభ్యులుగా ఎన్నుకొనబడినవారు ఈ శాసనాలు చేసి అవి దేశంలో అమలు జరుగుతున్నటువంటి పరిస్థితిపై అజమాయిషీ లేదు. కనీసం ఒక తాసీల్దారుని కంట్రోలు చేసే పరిస్థితి మాకు లేదు. ఇన్ని కోట్ల రూపాయలను ఆమోదించగలిగినటువంటి శాసన సభ్యులము ఈ కార్యక్రమాలను అమలు జరుపుటలో అజమాయిషి

లేకపోవడంవల్లనే యీ అవినీతి ఈ అన్యాయం ఈ అక్రమం ఈ బ్యూరోక్రసీ పెరిగిపోతుందని చెప్పేసి నేను మనవి చేస్తున్నాను. ఆ విధంగా ఆ యంత్రాంగాన్ని కంచా పెట్టి ముందుకు తీసుకుపోయేటటువంటి అజమాయిషీ యీ శాసనసభకు, యీ శాసనసభ్యులకు, యీ మంత్రులకు ఉన్ననాడే మనం ఆశించినటువంటి ఫలితాలను చేకూర్చుకోగలము అనిమాత్రం నేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా, మేము ఎం.ఎల్.ఏ లకు నీటిలో ముసలి అని ఎందుకు చెప్పాము అనికూడా నేను మనవి చేస్తాను. గౌరవ సభ్యులకు కోపము రావచ్చు. కాని మా శక్తి యీ ఎసంబ్లీలో ఉండి మాట్లాడినంతసేపే. మేము యిక్కడ మాట్లాడుతూవుంటే బ్రహ్మాండముగా పత్రికలలో, ఈవిధంగా మాట్లాడినామని చెప్పేసి, లేక విమర్శిస్తే విమర్శించినాము అనిచెప్పి వస్తూవున్నాయి. కాని దానిని లెక్కలోనికి తీసుకొని యిన్ని విమర్శలు చేసినాము అనిచెప్పి యీ విమర్శలు సరిదిద్దుకునే పరిస్థితి ఈ దేశంలో కన్పిస్తుందా? కేవలం యీ విమర్శలు గాలికిమాత్రం పోతున్నాయి, ఇది ఒక ప్రతిపక్ష సభ్యులకే కాదు బాధాకరం ప్రభుత్వపక్ష సభ్యులుగా మాకూ బాధే. మా ప్రభుత్వం తాలూకు విధానాలు ప్రజలకు అందకుండా పోతూ ఉన్నాయి. ఎంతవరకు అమలు జరుగుతున్నాయి అన్నటువంటిది పర్యవేక్షించే ఒక పరిస్థితికూడా మాకు లేకుండా కేవలం బడ్జెట్‌లో అనేక చర్చలలో శాసనసభా సమావేశాలలో జరిపినప్పుడు మేము ఇక్కడకు రావడం మా గోడు వినిపించేయడం తరువాత మేము వెళ్ళిపోవడంతోనే సరిపోతుంది. కాని ఆ తరువాత యీ శాసనసభ ప్రతిపక్షాన్ని సంబంధించినవారు కానివ్వండి లేక ప్రభుత్వపక్షానికి సంబంధించినవారు కానివ్వండి ప్రజా సమస్యలు
11-40 a. m. వాటి కారణాలపట్ల ఒక అజమాయిషీ ఉండే ఒక పరిస్థితి చట్టానికి సవరణయినా అవసరమైతే మీరు తీసుకువచ్చిననాడే మీ కార్యక్రమాలను అమలు జరపడంలో అక్కడ ప్రజా ప్రతినిధులు చిత్తశుద్ధితో ప్రవర్తించడానికి ప్రయత్నించడానికి ఒక అవకాశం వుంటుందని నేను మనవి చేస్తున్నాను, అధ్యక్షా, ఈరోజున మంత్రులకు శాఖలు వుంటాయి. ఆ శాఖలక్రింద వున్నటువంటి ఉద్యోగులు మంత్రులకు సబార్డినేట్సుగా వుండవచ్చు. కాని ఈ రోజున శాసనసభ్యులకు కనీసం సెక్రటరీ, కలెక్టరు, ఆర్. డి. ఓ, డి. ఆర్. ఓ. స్థాయిలో వున్నవారిని అంతా మంత్రులకు సబార్డినేట్సుగా చేయండి. మేము కాదనడంలేదు. కాని కాన్‌స్టిట్యూయన్సీకి సంబంధించి ఒక తాశీల్‌దారు, బి.డి.ఓ. కేడరులో ఉన్నటువంటి ఉద్యోగులనయినా శాసనసభ్యులకు—అంటే సబార్డినేట్సు అని నేను అనను. వారి అజమాయిషీ. కనీసం వాళ్ళ తాలూకు పెర్సనల్ ఫైల్సుమీద వారు వ్రాసే పరిస్థితి అయినా ఆ శాసనసభ్యులకు కల్పిస్తే ఆ రోజునే తాశీల్‌దారు అయినా, బి.డి ఓ. అయినా మేము చెప్పే మాట వినడానికి అవకాశం వుంటుంది. కనీసం మాకు ఏదో సెక్రటరీలమీద అజమాయిషీ కాదు. శాసనసభ్యులుకూడా ఆ స్థాయిలో వున్నటువంటి అధికారులమీద అయినా ఒక అజమాయిషీ యిచ్చినప్పుడు కొంతవరకు ఈ కార్యక్రమాలు అన్నీ ఆచరణలో అమలు జరపడానికి అవకాశం వుంటుందేమో దీనిని కూడా దృష్టిలోనికి తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. ఈ రోజున ప్రతిపక్షాలనుంచి అయితేనేమి ప్రభుత్వ పక్షాలనుంచి అయితేనేమి — ఈమధ్య ఎం.ఎల్.ఏ. తాలూకు

దుస్థితిని గౌరవ సభ్యులు మల్లు స్వరాజ్యంగారు కూడా చెప్పిన విషయం మీకు గుర్తు వుండే వుంటుంది. కాని అదేవిధంగా వారికే కాదు. అయితే వారు చెబుతున్నారు మేము చెప్పుకోలేకపోతున్నాము. ఐతే అది ఏదో క్రమశిక్షణ పేరుతోనో లేక ఈ విధంగా చెప్పడమే అది మా ప్రభుత్వానికి వ్యతిరేకమని మేము అనుకోవడం లేదు. ఈ వేళ జరుగుతున్నది ధైర్యంగా మీ ముందు మేము చెబితేకదా మీకు తెలిసేది. మీ తాలూకా కార్యక్రమాలు ఇంకా కట్టుదిట్టముగా ఇంకా సవ్యముగా అమలు పరచాలంటే ఈ వస్తువులు కొంతవరకు అయినా అమలు జరపగలిగితే ఇంత వరకు మనం కొంతవరకు అయినా సాధించగలిగాము అని వారికి సూచనలు చేయడం అన్నది అది ప్రత్యేకించి క్రమశిక్షణకు విరుద్ధమవుతుందని కూడా నేను అనుకోవడం లేదు. ఇకపోతే మొన్న మాట్లాడుతూ ఓంకార్ గారు ఒక విషయం చెప్పినారు. న్యాయస్థానాలకు సంబంధించి రాష్ట్రపతి సంజీవరెడ్డిగారి ఎదుట ముఖ్యమంత్రిగారు కొండయ్యగారిని గురించి చేసినటువంటి విమర్శను గురించి ప్రస్తావిస్తూ మీకు న్యాయస్థానాలపట్ల నమ్మకం లేదు. ప్రభుత్వానికి న్యాయస్థానాల పట్ల గౌరవం లేదు అని ఆయన ఒక విసురు విసిరినారు. అధ్యక్షా, నేను ఒక విషయం మనవి చేస్తున్నాను. శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వంలో ఉన్నటువంటి మాకు న్యాయస్థానాలపట్ల ఎంత గౌరవం వుందో అంత వ్యతిరేకత ఉందనికూడా నేను మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఈ రోజున మన న్యాయవ్యవస్థని—మేము న్యాయమూర్తులను విమర్శించడం కాదు. కాని న్యాయవ్యవస్థ ఎట్లా వుంది. మనం ఈ రోజున సామ్యవాద వ్యవస్థను ఎన్నుకున్నాము. దేశంలో సామాన్యుడిని మీదకు తీసుకురావాలి. అట్టడుగున ఉన్నటువంటి దళిత పీడిత తాడిత వర్గాలను పైకి తీసుకురావాలి అని చెప్పి ఒక వ్యవస్థను అనుకున్నాము. దీనిని సామ్యవాద వ్యవస్థ అంటున్నాము. కాని ఆ వ్యవస్థను అమలు జరపడానికి అడుగు అడుగునా అడ్డు తగిలే సామ్రాజ్య వ్యవస్థకు చెందినటువంటి రాజ్యాంగాన్ని గవర్నమెంటు తీసుకువచ్చి ఈ రోజున దేశంలో పెట్టుకున్నాము. ఏదయినా ఒక ప్రోగ్రెసివ్ లెజిస్లేషను తీసుకువచ్చినప్పుడు, రాజభరణాలు రద్దు కానివ్వండి, భూసంస్కరణలకు సంబంధించి కానివ్వండి, పట్టణాల ఆస్తుల పరిమితికి సంబంధించి కాని ఒక అభ్యుదయ కరమైనటువంటి సామాన్యజనానికి ఉపయోగపడే ఒక చట్టము తీసుకువచ్చినప్పుడు స్టేలు ఇస్తున్నారు. కొట్టిపారేస్తున్నారు. అయితే అది కోర్టుల తప్పు కాదు. ఆ రాజ్యాంగంలో మనం పొందుపరచినటువంటి విషయాలు మన అభివృద్ధికి అడ్డంకులుగా తయారయినటువంటివి అవసరమైతే సంస్కరించి ముందుకు పోవాలి అన్నదే ఇందిరాగాంధిగారి ఉద్దేశం. ఆ విధంగా రాజ్యాంగాన్ని సంస్కరించి సామ్యవాదానికి అడ్డము వచ్చే చట్టాలను తీసి పారేసి అయినాసరే మనం ముందుకు పోవాలి అని చెప్పి ఏదో మొత్తానికి న్యాయవ్యవస్థని ఆమె కాలరా చేస్తుంది అని న్యాయస్థానాలపట్ల గౌరవంలేదు అని చెప్పి ఇంతకుముందు ప్రతిపక్షం సభ్యులు విమర్శించిన విషయం కూడా నేను మనవి చేస్తున్నాను, న్యాయవ్యవస్థ పట్ల మాకు ఎంతో నమ్మకం ఉంది. కాని న్యాయవ్యవస్థ మన అభివృద్ధికరమైన చట్టాలకు ఆటంకముగా ఉన్నప్పుడు వాటిని మార్చాలి.

అవసరం అయితే ఒక కొత్త రాజ్యాంగాన్ని కూడా తయారు చేసి మనము అనుకున్నటువంటి సామ్యవాద వ్యవస్థకు అనుగుణమైన రాజ్యాంగాన్ని తయారు చేసుకోవచ్చు. ఆ రాజ్యాంగం పట్ల తప్పనిసరిగా అందరకు గౌరవం ఉంటుందని మనవి చేస్తున్నాను.

ఈ విధంగా రాజ్యాంగం పట్ల మనకు గౌరవం లేదని గాని న్యాయ సంస్థల పట్ల గౌరవం లేదని గాని అనుకోవడం చాల పొరబాటు. ఆ
11-40 a. m. విషయాన్ని నేను ఈ విధంగా మీ దృష్టికి తీసుకు వస్తాను. ఇక ఇళ్ళ స్థలాలు, గృహ నిర్మాణం విషయం చూస్తే దానిని గురించి ఎవరు ఎంతైనా విమర్శించి ఉండవచ్చు కానీ అది ఈ ప్రభుత్వం సాధించిన ఒక గొప్ప విశేషమని చెప్పక తప్పదు. నాలుగు వందలతో కట్టారా, నాలుగు వేలతో కట్టారా అన్నది సమస్య కాదు. నిలువ నీడ లేనివారికి కనీసం తాటాకుల గుడిసె అయినా కట్టించి, వారికి నీడ కల్పించడం ఎంతో ముఖ్యమని భావించి అన్నం లేనివాడికి ఎప్పుడో పాయసం పెడతామని ఊరుకోకుండా ఇళ్ళు లేని పేదవానికి ఇళ్లు నిర్మించి ఇవ్వడం మంచిదని చెన్నారెడ్డిగారి ప్రభుత్వం సాహసోపేతమైన చర్య తీసుకుంటోంది. భూమి శిస్తు రద్దుచేసి, మార్కెటు సెస్సు వసూలు చేయాలనే ప్రతిపాదనను ప్రభుత్వం చేసింది. కానీ దీని విషయంలో నాకు ఉన్న సందేహాలు నాకు ఉన్నాయి. ఇప్పుడు చెక్ పోస్టులలో జరుగుతున్న అన్యాయాలు చూస్తున్నప్పుడు భూస్వాములు దీనిని ఉపయోగించుకుని, సామాన్య మానవుడికి నష్టం జరిగే అవకాశం ఉంది. పెద్ద రైతులు లాభం పొందుతారు, సామాన్యులకు ఆ అవకాశం ఉండదు, వారు నష్టానికి గురౌతారేమోనని అనిపిస్తున్నది. రైతు తాలూకు సౌజన్యంతోనే ప్రజల ఆకలిమంటలు తీరుతున్నాయి. కాని రైతులు ఈనాడు దీనావస్థలో ఉన్నారు. ఉద్యోగులకు అనేకమైన సదుపాయాలు చేస్తున్నాము. జీతాలు పెంచుతున్నాము. వారు సమ్మెలు చేస్తారు వారికి సంఘటితమైన అసోసియేషన్సు ఉన్నాయి కాబట్టి. కాని రైతు-కు అలాంటి అసోసియేషన్సు లేవు. స్టాలిన్ చెప్పినట్లు రైతులు ఇసుక రేణువులలాంటి వారు. వారు సంఘటితం అవడానికి అవకాశం లేదు. కాబట్టి పోరాడ లేరు. చెరుకు పండించే రైతు దీనావస్థలో ఉన్నాడు. జూట్ పండించే రైతు దురవస్థలో ఉన్నాడు, గుమాస్తాలు సమ్మె చేస్తే వచ్చే నష్టం ఏమీ లేదు. రైల్వేవారు సమ్మె చేస్తే రైళ్లు ఆగిపోవచ్చు. కొంత కాలం పరిపాలన స్తంభించవచ్చు కానీ దానివల్ల జరిగే నష్టం ఏమిలేదు. కానీ రైతు విసిగివేసారి, తన నికృష్టమైన పరిస్థితులు భరించలేక, నాగలి తన భుజం మీద నుంచి తీసివేస్తే దేశం స్మశానం అయిపోతుంది. కాబట్టి మానవ జీవిత మనుగడకు కారణమైన రైతును ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అతని శ్రేయస్సును శక్తిని, శ్రమను అలక్ష్యం చేస్తే మన ఆర్థిక పునాదులు కూలిపోయే ప్రమాదం ఉంది. రైతే దేశానికి వెన్నెముక, రైతే రాజు అని చెపుతున్నాము. కాబట్టి ఆ రైతు సంక్షేమానికి ఇప్పుడు చేపట్టిన కార్యక్రమాలే కాకుండా ఇంకా అనేక ఇతర కార్యక్రమాలు చేపట్టి రైతు శ్రేయస్సును చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మా జిల్లాలో ప్రకృతి సిద్ధమైన నీటివనరులు లేవు.

ఉన్నవాటికి కూడా సక్రమమైన సౌకర్యాలు లేవు. వంశధార ప్రాజెక్టుకు నీళ్లొదిలి పెట్టారు. మద్దువలస ప్రాజెక్టును వదిలిపెట్టేశారు. ఇక చీపురుపల్లి పరిస్థితి ఏమంటే ఎడారుల్లో పంటలు పండినా కూడా ఇక్కడ పండవు. దానికి ప్రభుత్వం భగీరధ ప్రయత్నం చేసైనాసరే నీటివసతి చేకూర్చవలసిన అగత్యం ఉంది. మద్దువలస రిజర్వాయరు నిర్మాణమును సత్వరం పూర్తి చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతున్నాను. వంశధార ప్రాజెక్టుకు కూడా తగినన్ని నిధులు కేటాయించాలని కోరుతున్నాను. విజయనగరం జిల్లా కూడా వెనుకబడి ఉంది. శ్రీకాకుళం జిల్లా కూడా వెనుకబడి ఉంది. అందువల్ల విజయ నగరం జిల్లా వచ్చిన ఆనందం లేకుండా పోయింది. విజయనగరం జిల్లాకు కార్యాలయాల్లో తగినంత సిబ్బంది లేదు. అందువల్ల పనులు జరగక ఎంతో ఇబ్బందిగా ఉంది. మాకు ఉన్న రెండు, మూడు పరిశ్రమలు విజయనగరం జిల్లాలోకి పోవడం వల్ల, మా జిల్లాలోని ప్రజలకు వృత్తులు కల్పించే పరిశ్రమలు లేకుండా పోయాయి. విజయనగరం జిల్లాను ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలుపుతూ, దానివల్ల నష్టపోయిన శ్రీకాకుళం జిల్లాను అదే విధంగా పారిశ్రామికంగా అభివృద్ధిలోనికి తీసుకురావడానికి ఒక ప్రత్యేకమైన కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. విజయ నగరం జిల్లాను ఏర్పాటు చేయడంలో ఇదివరలో ఏ ముఖ్యమంత్రి చేయని సాహసాన్ని చెన్నారెడ్డిగారు చేసినందుకు వారిని అభినందిస్తున్నాను. ఆ కొత్త జిల్లా సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, ఈ బడ్జెటును సమర్థిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. జంగారెడ్డి :— అధ్యక్షా, మిత్రులు శ్యామలరావుగారు ఇతర పెద్దలు చాలా బాగా మాట్లాడారు. ఈ బడ్జెటు సమావేశం ఎటువంటి సమయంలో జరుగుతున్నదంటే దేశంలో కరువు ఏ ఒక రాష్ట్రానికో పరిమితం కాకుండా మొత్తం భారతదేశంలో కరువు తాండవిస్తున్న సమయంలోనూ, లోక్‌సభకు చరిత్రాత్మకమైన ఎన్నికలు జరిగిన తరువాతనూ ఈ రోజు ఈ బడ్జెటు సమావేశం జరుగుతున్నది. వారు ఈ బడ్జెటు కేవలం జనతా ప్రభుత్వం ఉన్నప్పుడు దానిని దృష్టిలో పెట్టుకుని చేసిన బడ్జెటు అని అన్నారు. కొడుకు, కోడలు మధ్య సామరస్యం లేక పిల్లలు పుట్టకపోతే అత్తవల్ల పిల్లలు పుట్టలేదు అన్నట్లుగా ఉంది ఇది. బడ్జెటును తయారుచేయడం చేతకాక పోయిన ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. జనతా ప్రభుత్వం ఉన్నప్పుడు మంగళసూత్రాల మీద నమ్మకం లేనివారు కూడా మంగళసూత్రాలకు బంగారం దొరకడం లేదని చెప్పిన కాంగ్రెసువారు, ఈనాడు ప్రాణాలు రక్షించుకోడానికి స్వర్ణభస్మం తిందామంటే, దానిలోకి బంగారం దొరకనప్పటికి చప్పుడు చేయడం లేదు. పట్టణాలలో ఫుట్‌పాత్‌ల మీద మూడు ముక్కల ఆట ఆడేవారు ఉంటారు. రైలు పెట్టెలో పత్తాలు ఆడుతూ ఉంటారు. మాత్రాజు నడుస్తూ ఉంటుంది. అక్కడ వారి మనుషులే కొందరు ఉండి పాడతారు. వారికి తక్కువకు ఇస్తారు. అది చూసి మామూలు వాడు కూడా చౌకగా వస్తుందనిపాట పాడుతారు.

పాట పాడినప్పుడు పాట ఇవ్వడు వాడు. వాడు ఏమి చేస్తాడు అంటే

11.50. a.m. دو بولو - تین بولو نہیں کرتے - اس کے بجائے انعام دیتے ہیں لیو بھئی کنگھی - لیو بھئی آئینہ - لیو بھئی پن -

అనేట్లుగా ఇస్తారు. ఇచ్చినప్పుడు వారు వాపోతాడు. వాపోయి మళ్ళా వచ్చినప్పుడు ఇంకో వస్తువు తీస్తాడు, 4, 5 వస్తువులు పెడతాడు. ప్రక్క కూర్చున్న వాడు ఏమి చేస్తాడు అంటే పాట మారుస్తూ పాడతాడు. వాడు ఇవ్వడు కదా అని బాగా పాడతాడు. ఇంకా 10 వస్తువులు చూపెడతాడు. ఆ తరువాత ఏక్ బార్, దో బార్ అని ఎంతయినా డబ్బు గుంజుతాడు. ఇది అంతా గారడీ. గారడీ వాడు చేసినట్లుగా ధరలు తగ్గించారే తప్ప ఈ వేళ దరలు చూసుకోండి. ఎన్నికలలో ఇందిరా గాంధీకి చందాలు ఇచ్చిన వారందరూ ఇందిరా గాంధీ పేరుమీద ఉల్లిగడ్డలు అమ్మారు. ఇది ఆమె పైన భక్తి కాదు. మీరు దోకా చేసుకొంటున్నారు. పెట్టుబడిదారులు, బ్లాక్ మార్కెటీర్స్ అంతా మీ పార్టీలో ఉన్నారు. మీ యం.పీలు అంతా స్మగ్లర్సు. వారు ఆమె పేరు చెప్పుకొంటున్నారు. Fisrt impression is the best impression. ఒక ఇంప్రెషన్ క్రియేట్ చేయడానికి కౌంటింగు జరుగుతూ ఉండగానే, మెజారిటీ వస్తోంది అనగానే ధరలు తగ్గినట్లు కనపడ్డాయి. కాని ఈవేళ ధరల సంగతి చూడండి. చక్కెర ధర రూపాయా, అర్ధా, రెండున్నరా కాదు పల్లెటూళ్లలో చూస్తే రు. 121 చింతపండు ధర రెండు రూపాయాలా, మూడు రూపాయలా కాదు కిలో ఎనిమిది రూపాయలు. ఇటువంటి సమయంలో మనము బడ్జెట్ సమావేశము జరుపుకుంటున్నాము. ఈ విధంగా ధరలు పెరిగిపోతున్నాయి. ఉల్లిపాయల ధర తగ్గిందన్నారు. అది రెండు రోజులు ఎక్స్‌పోర్టు బంద్ చేస్తే. అప్పుడు అగ్గువకి అమ్మేరే అని అంటే ఈవేళ ఆలోచించారా? వారిని అడిగితే మమ్ములను ఏమి చెయ్యమంటారు. మేము మంత్రులందరికి చందాలు ఇచ్చాము అంటున్నారు. ఆ మంత్రులు ఇచ్చి పుచ్చుకొనే వ్యవహారంలో వచ్చినవే నిన్న జరిగిన తర్జనభర్జనలు. మిత్రులు శ్యామలరావుగారు చెప్పారు. ప్రజాస్వామం మాకు వచ్చింది అన్నారు. ఇందిరా గాంధీకి సంపూర్ణమైన మెజారిటీ రాకపోతే మీరు ఈవేళ కుయ్ కయ్ మనే వారు కాదు. ఈ వేళ చెన్నారెడ్డిగారిని ఎదిరించడానికి, దించడానికి ఇందిరా గాంధీ గారి పన్నాగమే, మీరంతా అసెంబ్లీలో రభస తగిలించండి, చెన్నారెడ్డిగారు బద్‌నామ్ అయిపోతారు, శాసనసభలో సంపూర్ణ విశ్వాసంలేదు, మీపట్ల అసెంబ్లీలోనే అపఖ్యాతిపాలు చేస్తూ ఉంటే, మిమ్ములను గురించి మాట్లాడుతూ ఉన్నప్పుడు, మీరు కంటిన్యూ కావడం బాగాలేదు అనేటటువంటి వాతావరణము ఈ అసెంబ్లీలో క్రియేట్ చేయడానికి, శాసన సభ్యులకు ధైర్యం కలిగించింది మీ ఇందిరాగాంధీ గారు అని నేను మనవి చేస్తున్నాను. శ్యామలరావుగారు స్పష్టముగా చెప్పారు. మాకు ధైర్యం వచ్చింది, మా ప్రభుత్వాన్ని విమర్శించే అధికారం మాకు వచ్చింది అన్నారు. మీ ప్రభుత్వాన్ని ఆ ప్రభుత్వం విమర్శించ

వద్దన్నదా ? అప్పుడు ఇంకా బ్రహ్మాండముగా విమర్శించవచ్చు కదా. కాని ఆమె గారు చెప్పారని ఈ వేళ మీరు ఆయుధంగా ఉండాలని ఊ తగులుకోండి అని చెపితే మీరు చేస్తే తరువాత ఇంత రభస జరుగుతూ ఉంటే నీవు ఎందుకు ఉంటావు అయ్యా మరి చెన్నారెడ్డిగారూ దిగండి అనవచ్చు అనే అభిప్రాయముతో మిమ్ములను అందరిని ఉపయోగిస్తోందని చెప్పడానికి నేను సాహసిస్తున్నాను.

శ్రీ ఐరేని లింగయ్య (దొమ్మాట్):— ఏమి పాయింటు పట్టుకు వచ్చారండి ఈయన ...

శ్రీ సి హెచ్. జంగారెడ్డి:— ఆ పాయింటు ఐరేని లింగయ్య గారికి బాగా ఎరుక. ఎందుకంటే కమిషన్ ...

(ఇంటరప్షన్స్)

ఎట్లా తెలుసంటే మా మనుష్యులు చాలా మంది ఉన్నారు అక్కడ. చాలా మందిని మీరు చేర్చుకొన్నారు కదా, వారంతా మాకు చెపుతున్నారు అప్పుడప్పుడు వచ్చి. వారందరూ మీ వారు అనుకోవడం తప్పు. ఒకరోజు వేశ్య మీ దగ్గర పడుకుంటే మీ భార్య అనుకుంటే తప్పని మనవి చేస్తున్నాను. They are all prostitutes అది జ్ఞాపకం చేస్తున్నాను. ఈ వేళ కేవలం అధికారం కొరకు మీ పార్టీలోకి వచ్చారు. వారందరూ చెపుతున్నారు. నిన్న రామారావు గారు చెప్పారు. ఆయన నిన్న బ్యాంక్ లాకర్స్ లాకప్ అంటే ఈవేళ ఆయన నోరు లాకప్ చేశారు, 1975లో ఇందిరా గాంధీ గారు ఎమర్జెన్సీ పెట్టారు. పేద ప్రజల కొరకు అన్నారు మేము కాదనడం లేదు, ఈ వేళ భూసంస్కరణలు చేయదలచుకొన్నారు. కోర్టుల గురించి చెపుతున్నారు. ఈ వేళ మీకు మనవి చేస్తున్నాను. మీకు గట్స్ లేవు. ఇందిరా గాంధీ గారు 42వ రాజ్యాంగ సవరణ చేసినది ఎవరికొరకు, తన అధికారం, తన కుర్చీ కొరకు, అందరిని దాసోహము చేసుకోడానికి. పేద ప్రజలకు నిజముగా సేవ చేయాలని ఉంటే ఈ భూసంస్కరణల చట్టము కోర్టులో ఉంటూ రిట్లు పడుతూ ఉంటే ...

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) :— పాయింట్ ఆఫ్ ఆర్డరు సార్, జంగారెడ్డిగారు మాట్లాడుతూ అసభ్యకరమైన. సభా మర్యాదకు భంగం కలిగించే పద్ధతిలో మాట్లాడారు. ఇప్పటివరకు ప్రతిపక్షములో ఉండి కాంగ్రెసు (ఐ)లో నిన్న మొన్న చేరిన వారి విషయంలో వారు వెల్లడి చేసిన అభిప్రాయం వేశ్య మీ ప్రక్కన వచ్చి పడుకుంటే ...

Mr. Deputy Speaker :—I wiil see the record and expunge if it is unparliamentary.

శ్రీ సి హెచ్. జంగారెడ్డి:— ఈ వేళ పార్టీ మార్పిడి చేసిన వారికి మీమీద సంపూర్ణమైన విశ్వాసము గాని, భక్తి గాని, ఆర్థిక సిద్ధాంతాల పట్ల విశ్వాసము గాని లేదనే అభిప్రాయముతో అన్నాను. ఒక వేళ దీనిని తప్పుగా అర్థం చేసు

కొంటే దీనిని స్పీకరు గారు పరిశీలించి వారు ఇది కాదు అంటే విరమించుకోడానికి సిద్ధము. ఆ ఉద్దేశముతో మాట్లాడాను.

پیاس ہوتی ہے تو پانی کے لئے جاتے تمہاری کانگرس میں جو لوگ جمع ہورہے ہیں وہ کچھ بھی نہیں کرسکتے -

అయితే పాపం మీరు అనుకోవచ్చు. మీరు చెప్పినది ఏమిటంటే వాస్తవానికి మేము పేదలకు సేవ చేయదలచుకొన్నామని, మేము కాదనడం లేదు. అన్ని పార్టీల వారు చేయదలచుకొన్నారు. కాని ఒకటే సూటి ప్రశ్న వేయదలచుకొన్నాను. 44వ రాజ్యాంగ సవరణలో ఈ రైట్ ఆఫ్ ప్రాపర్టీ ఎందుకు తీసివేయలేదు? మీరు కేవలం ఈ వేళ నా యస్థానాలను, పోలీసులను, అధికారులను మీ చెప్పు చేతల్లో ఉంచుకొని న్యాయాధికారులను భయపెట్టి మీకు అనుకూలమైన తీర్మానాలు చేసుకోడానికి న్యాయస్థానాలు అక్కరలేదు. అయితే ఈ పరిస్థితులలో రైట్ ఆఫ్ ప్రాపర్టీ నితీసివేయమని కోరుతున్నాను. దానికి నాన్-అఫీషియల్ రిజల్యూషను పెడదాము. వారు ప్రతిపాదిస్తే నేను బలపరుస్తాను. మిత్రులు శ్యామలరావుగారికి మీ ద్వారా చెపుతున్నాను. We are ready to support for the benefit of poorer sections ond weaker sections అన్ని విధాలా వీకర్ సెక్షన్సుకి ఏమి చేపట్టారు? ఇళ్ళ కార్యక్రమంలో మీరు చేసినది ఏమిటి? ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాము క్రింద రు. 400 అయితే అందులో రు. 200 నందములో జనతా పార్టీ ఉన్నప్పుడు గోధుమలు ఇచ్చారు. గా మెన్నొకడిది, సోగాకడిది, మీరు దానిని
12-00 noon ప్రతిపాదన చేసారు మీరు ఇవ్వవలసిన 200 రూపాయలుఇంతవరకు ఇచ్చారా మీరు ఇవ్వవలసిన 200రూపాయలు ఎంతవరకు యిచ్చారు. మీరు ఇవ్వవలసిన క్యాష్ కాంపొనెంట్ ఇంతవరకు ఇచ్చారా ఇప్పుడు చెప్పండి అని అడుగుతున్నాను ఈనాడు మీరు మన మంత్రిగారి ఇంటిలో ఉన్నటువంటి సోఫా కుర్చీ ఖరీదుకూడా కానటువంటి ఇండ్లు కట్టిస్తున్నారు. వాటిని ఇండ్లు అంటున్నారు కాని దానికంటే చెట్టుక్రింద ఉంటే బాగుంటుంది ఎందుకంటే చెట్టుక్రింద గాలి అయినా ఉంటుంది. మనం కట్టించిన కొంపలు ఏ విధంగా అయిపోతున్నాయో చూడండి వర్ధన్నపేట వెళ్ళండి, చిన్న పెండ్యాల వెళ్ళండి, పెద్ద పెండ్యాల వెళ్ళండి, మా ఊరురండి, మీ ఊరికి రండి, ఎక్కడ చూసినా అవే కనబడతాయి. 400 రూపాయల గుడిసెలు 200 రూపాయలు మీరు ఇంతవరకు ఇవ్వలేదు. ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం విరమించాలని ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఆలోచించడంలేదని మీరు అంటున్నారు. కాని మీరు చూడలేదు. ప్లానింగ్ కమిషన్ వారి రిపోర్టు వచ్చింది. Food for Work programme is meant for the direct involvement of labour కేవలం లేబర్‌కు డైరెక్టుగా చెందాలి మీరు కాంట్రాక్టర్స్ ద్వారా పని చేస్తున్నారు. కాబట్టి ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం బందు చేస్తామంటున్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం వచ్చిన తరువాత దీనిని విరమించాలను కొంటున్నారు. This is a popular programme of the Janata Government, we cannot withdraw అనే ఆలోచనకు వచ్చి మంత్రి పవార్ గారు

No, No, we are not going to withdraw అని అన్నారు కాని దానికి ఒక సాకు. ఏది చేసినా యుక్తితో చేస్తారు. ఎందుకంటే నటనా చాతుర్యం మీ కాంగ్రెసుకు ఉన్నంత మాకు లేదు. ఎందుకంటే మేము అధికారం అనుభవించ లేదు కాబట్టి. మీరు ప్లానింగ్ కమీషన్‌తో రిపోర్టు ఇప్పించారు. ప్లానింగ్ కమిషన్‌వారు ఈ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం డైరెక్టుగా లేబర్‌కు పోవాలిగాని కాంట్రాక్టర్ల ద్వారా వినియోగించకూడదు. కాబట్టి ఇది మిస్‌యూజ్ క్రింద వస్తుంది అనే ఒక నెపం పెట్టి అన్ని రాష్ట్రాలకు బందు చేద్దామనే ప్లానుతో ఒక రిపోర్టు ఇటలే బయటపెట్టారు మీరు ఇది మీరు విరమింపబోయే కార్యక్రమానికి నాంది అని మనవిచేస్తున్నాను. ఇక పికట్ పెన్స్ పేరుతో చెబుతున్నారు. ఇండ్లు ఇస్తామంటున్నారు స్థలాలుముఖ్యమంత్రిగారు 29వ తారీఖున వచ్చారు. కరువుకాట కాల గురించి చెప్పారు. నామాటే జి.ఓ. అన్నాడు, నా రాతే రాత అన్నాడు, నా పలుకే పలుకన్నాడు. ఆ మాటకు తిరగులేకన్నారు, మూడున్నర కోట్లు ఇస్తాన న్నాడు 29 సెప్టెంబరు 1979లో ఈవేళ మనం కొత్త బడ్జెట్‌లో ఉన్నాము. రేపు మార్చి రాబోతుంది కాని ఒక్క పైసా పంపలేదు. నేను అప్పుడే అన్నాను మీ మాటలు ఒకరీతి, చేతలు ఒక రీతిగా ఉన్నాయి, మీరు ఇచ్చేది పొరపాటుగా మాట్లాడుతున్నారు. ఇది చాలా విచిత్రంగా ఉంది. మీరు జి. ఓ. ఇస్యూ చేస్తానని మాట ఇవ్వండి అని అంటే మాట ఇచ్చారు గాని జి. ఓ. ఇస్యూ చేయలేదు. ఆ రోజు మా కాంగ్రెసు సభ్యులకు కోపం వచ్చింది. ముఖ్యమంత్రిగారిని మేము అని, ఇవి ఇవ్వమని అడుగుతే నీవు ముఖ్యమంత్రిగారిని విమర్శిస్తావా అన్నారు. ఏవి మూడున్నరకోట్లు అని వరంగల్ శాసన సభ్యులను మీ ద్వారా అడుగుతున్నాను ? ఎంతికి వస్తాను పలికి చైర్మన్‌షిప్పో లేక మంత్రి పదవో సంపాదించుకోవాలనే ఆ ఉపన్యాసం. ఆ బహిరంగ సభలో చెప్పిన ఎం. ఎల్. ఏ. లను అడుగుతున్నాను. ఎంత డబ్బు వచ్చింది కరవుకి ? ఈరోజు ఎనలేని కరువు ఉంది. మంచినీటి ఎద్దడి అక్టోబరునుంచి ఉంది. మంచినీటికి ఇచ్చిన డబ్బెంత అని అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి మంచినీటి బడ్జెట్‌ను మీరు వినియోగించుకోలేకపోయారు. ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయికి సెంట్రల్ ఎసిస్టెంటు ప్రోగ్రాం క్రింద మీరు నయాపైస కూడా ఉపయోగించు కోలేదు. ఎడిషనల్ సెక్రెటరీని పెట్టవచ్చు ఇంకెవరికైనా పెట్టవచ్చు. మీరు ఈ రోజు ప్రజల కేటో చేస్తామంటున్నారు. కాని మా మేడారం సమ్మక్క మీద ఎంత భక్తి ఉందో మీ మీద కూడా అంతే భక్తి ఉంది ప్రజలకు మూఢజనం, చదువురాని జనం కాబట్టి చేస్తున్నారు. కాని శ్రీమతి ఇందిరాగాంధి గారు బ్రహ్మాండమైన మెజారిటీతో పార్లమెంటులో కూర్చున్న పది రోజులకే కేరళ ప్రజలు తీర్పు ఇచ్చారు, తెలివిగల ప్రజలు, చదువు వచ్చిన ప్రజలు తీర్పు. మీ ఆర్థిక ప్రణాళిక లేదు, ఇది బోగస్, మీరు చేసేది ఏమిలేదు అని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో కూడా చెప్పారు. కాబట్టిఎక్కడైతే అమాయకత్వం ఉందో, ఎక్కడైతే చదువు సంధ్యా లేవో అక్కడప్రజలు మీకు ఓటువే స్తున్నారు. తెలిసిన వాళ్ళు ఎవరూ వేయరు. తక్కువ డబ్బు

సంపాదించుకొనే వాళ్లు మీ వెంట ఉన్నారు. బ్లాక్ మార్కెట్ దార్లుఉన్నారు.. వాళ్ళ ఆస్తులు తగ్గాలి. మీ ఎం ఎల్. ఏ. లు, చాలా మంది ఉన్నారు ఈ వేళ మనం చూస్తున్నాం. రాష్ట్రపతి సంజీవరెడ్డిగారి లాంటి వారు ఒక ఆర్డినరీ ఎం.పి. వద్దకు పోయి కంగ్రాట్యులేషన్స్ చెప్పవలసిన పరిస్థితి ఏర్పడింది. దానికి కారణం ఆయన అనుకున్నాడు పార్లమెంటును రద్దు చేస్తే ఏమి వస్తుంది అని ముగ్గురు కలిసారు, మూడు తీర్లు చేసారు, దాని ప్రతిఫలం అనుభవించి తుదకు ఒక సాధారణ ఎం. పి.కి కంగ్రాట్యులేషన్సు చెప్పవలసిన పరిస్థితి ఈనాడు అత్యున్నత స్థానంలో ఉన్నటువంటి సంజీవరెడ్డిలాంటి వారికి లభించడం చాలా బాధాకరమైన విషయం, విచారకరమైన విషయం. ఎందుకంటే మనందరం కలిసి ఎక్కడో ఉన్నాయనను ఏకగ్రీవంగా ఎన్నుకొంటే అలాంటిది చేయడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఇకపోతే కరువు పనుల క్రింద అసలు తేనేలేదు. హరిజనులకు ఇళ్ళ స్థలాలు లేవు. అధ్యక్షా! ఒక రిస్ట్రిక్షన్ ఉంది. అది ఏమంటే ఛౌస్ సైట్స్ తీసుకోవద్దు. మా వద్ద డబ్బు లేదు అనే ఒక ఆర్డర్ కూడా మీ ముందు చూపిస్తాను. Director of Social Welfare, Govt. of A P. to all Collectors; G.I. 753579 dt. 14—7—79. In this Office letter cited instructions were issued to stop the practice of taking advance possession of lands in view of the heavy financial implications, not for want of any other thing. జులైలో ఒక ఆర్డర్ ఇచ్చారు. అడ్వాన్స్ పొజిషన్ తీసుకోవద్దు, మా దగ్గర డబ్బు లేదు హరిజనుల ఇండ్ల స్థలాలు కేటాయించడానికి అని వాళ్లు ఆర్డర్స్ ఇచ్చారు. ఆ ఆర్డర్ యొక్క నెంబరు మీకు చూపుతున్నాను. అయితే బడ్జెట్ సెషన్ జరుగుతోంది. బడ్జెటు సెషనులో ఎం. ఎల్. ఏ.లు అడుగుతారేమో కాబట్టి వెంటనే విత్‌డ్రా చేయాలని చెప్పి నిన్నగాక మొన్న ఫస్టు ఫిబ్రవరినాడు విత్‌డ్రా చేసారు. The matter has been re-examined by the Government. Instructions issued in the matter earlier are hereby cancelled. The Collectors are authorised to take the advance possession of lands wherever the need is presing. అది జూలై, ఇప్పుడేమో ఫిబ్రవరి. ఎన్ని నెల లతర్వాతండి ? ఇప్పుడు బడ్జెట్ కాగానే మళ్ళీ జూన్‌లో ఒకసారి కూర్చుంటాము. ఒకసారి కూర్చుంటామో లేదో మళ్ళీ స్టాప్.

ہم دیتے نہیں دلاتے نہیں مگر بولتے ہیں - ایسی پرستھی میں ہمارا بجٹ ہے -

ఇక తాలూకాల విషయంలో చూస్తే మన ఛీఫ్ మినిస్టరు గారు—

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— డిపార్టుమెంటు డిమాండ్స్ వచ్చినప్పుడు మాట్లాడవచ్చు.

శ్రీ సి హెచ్. జంగారెడ్డి:— ఒక రెండు నిముషాలు అధ్యక్షా ?

Mr. Deputy Speaker:— I am sorry, I cannot give you more time at the cost of other Members.

శ్రీ సి.హెచ్. జంగారెడ్డి:— అధ్యక్షా, మంత్రి బాగారెడ్డిగారు, జనార్ధన రెడ్డిగారు, ముఖ్యమంత్రిగారు మీటింగ్ పెట్టారు, మీటింగ్‌లో 6 తాలూకాలు ఉంటే 14 తాలూకాలు చేస్తామన్నారు. చాలా సంతోషం. వర్ధన్నాలుగులో ఏడు చేసారు. నేను అప్పుడప్పుడు హైదరాబాదు వస్తుంటాను. అప్పుడు మా పిల్లవాడు ఎప్పుడు తిరిగివస్తావు నాన్నా అంటే పది రోజులకు వస్తానంటాను. అతనుకూడా నా వెంబడి వస్తానంటాడు. వచ్చేటప్పుడు 10 పైసలు అడిగితే 5 పైసలు ఇస్తాను. మరి మన ముఖ్యమంత్రిగారు తాలూకాలు అంటే ఏమిటను కొంటున్నారో ఎం.ఎల్.ఏ.లు అడిగిన వెంటనే చాక్‌లెట్లు పంచినట్లు పంచారు. కరీంనగర్ జిల్లాలో 14 సమితులు ఉంటే 20 సమితులు చేసారు. మా వరంగలు జిల్లా ప్రజలు అనుకున్నారు మాది ఇంత పెద్ద జిల్లా, 14 సమితులు ఉన్నాయి, మేమేం తీసిపోయామా అని మా కలెక్టరుగారు కూడా 19 తాలూకాలు ప్రపోజు చేసారు. సమితిలో పెడితే ఫుడ్ ఫర్ వర్క్ తప్ప పైసలు ఎక్కడున్నాయి? నాలుగణాల దావతేకు పన్నెండణాల రిక్షా కిరాయి.

తాలూకాల పునర్నిర్మాణం ఇవన్నీకూడా రాజకీయ కుతంత్రాలు. కాబట్టి ఇవి కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ ల బెనిఫిట్స్ కొరకు చేయవద్దు, వారు వలుకు బడిని ఉపయోగించుకోవద్దు అని మనవిచేస్తూ తాలూకా పునర్ వ్యవస్థీకరణ సంఘాన్ని వేసి దానిద్వారా మాత్రం ఈ పని జరపాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి.హెచ్. శ్యామలరావు:— అధ్యక్షా, మాకు సి. పి. ఐ, మరియు సి. పి. ఎం. సభ్యులెవరో తెలుస్తుంది కాని లోక్‌దళ్, జనతా పార్టీల సభ్యులు ఎవరెవరో అర్థం కావడంలేదు. కాబట్టి ఒకసారి సభకు పరిచయం చేస్తే బాగుంటుంది. తరువాత ప్రతిపక్షాలకు ఈ మధ్య పార్లమెంటు ఎన్నికల తరువాత జరిగిన వైఖరిలో మార్పు క్రింద ఏదైనా షాక్ ట్రీట్‌మెంట్ ఇప్పించే ఏర్పాటు కూడా తమరు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

(Interruptions from Opposition Benches) .

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి (ముషీరాబాద్):— అధ్యక్షా, ఐ—కాంగ్రెసులో ఎవరెవరు ఏ గ్రూపుకు సంబంధించిన ఎం. ఎల్. ఏ, లు ఉన్నారో కూడా పరిచయం చేస్తే బాగుంటుంది.

Mr. Deputy Speaker:— Let ws utilise the time of the Houes.

شری امان اللہ خاں (چندرائن گٹہ) :- جناب اسپیکرصاحب جو بجٹ پیش کیا گیا ہے اس میں میں سمجھتا ہوں کہ کوئی نئی بات پیش نہیں کیگئی - ہمارا تجربہ یہ ہے کہ گزشتہ دو سال سے اسی انداز میں بجٹ پیش کیا جاتا رہا ہے- بجٹ میں

لاکھوں اور کروڑوں روپیہ کی جو اسکیات رکھی جاتی ھیں ان کے متعلق ھمارا تجربہ یہ رھا ھے کہ فینانس منسٹر صاحب جو بجٹ بناتے ھیں وہ ان کے انتظامیہ کے مشورہ سے ھی بناتے ھیں اور تجاویز مکمل کرتے ھیں لیکن انتظامیہ کے عہدہ داروں اور آئی - اے - ایس - آفسروں کو یہ معلوم نہیں ھوتا کہ عوام کے مصائب کیا ھیں اس لحاظ سے بجٹ کو دیکھا جائے تو معلوم ھوتا ھے کہ شہر حیدر آباد کے مسائل کو یکسر نظر انداز کردیا گیا ھے - پرانے شہر کا حال یہ ھے کہ وھاں ایسا ماحول پیدا ھوگیا ھے کہ انسان تو انسان جانور بھی نہیں رہ سکتے- ڈرینیج اور سربراھی آب کے لئے کروڑوں روپیہ کی اسکیات بنائی گئی لیکن عظیم تر شہر حیدر آباد جو آندھرا پردیش کا دارالخلافہ ھے اسکے لئے کچھ بھی نہیں کیا گیا - شہر کے دوسرے حصوں میں بڑی بڑی عمارتوں کو دیکھ کر بعض لوگ یہ سمجھتے ھیں کہ حیدر آباد کے لوگ بڑے آرام و آسائش کی زندگی بسر کرتے ھیں - حالانکہ پرانے شہر میں جو سلمس ھیں انکو دور کرنے کے لئے کچھ نہیں کیا گیا بلکہ اس مسئلہ کو بجٹ میں نظر انداز کردیا گیا - صرف تقریروں اور الفاظ کے ذریعہ یہ ثابت کرنے کی کوشش کیجاتی ھے کہ حکومت غریبوں کی ھمدرد ھے مسلمانوں کے ساتھ ھمدردی کرناچاھتی ھے لیکن بجٹ کو دیکھیں تو معلوم ھوگا کہ مسلمانوں کے ساتھ ناانصافی کیگئی ھے- جو ھریجن اور گریجن ھیں انکو ضرور سہولتیں دیجائیں لیکن میں کہونگا کہ جو پسماندہ مسلمان ھیں وہ بھی اسی زمرہ میں آتے ھیں - ۲۰ نکاتی فارمولے کے تحت جو نئی نئی اسکیات لائی جارھی ھیں اور اسکے تحت غریبوں کو زمینات جو تقسیم کیجارھی ھیں وہ ذات پات کی بنیاد پر تقسیم نہ کیجائیں بلکہ افلاس اور غربت کی بنیاد پرتقسیم کیجائیں - کیونکہ مسلمان بھی ھندوستان کے شہری ھیں - ایک ھندو بھی رکشاراں ھوسکتا ھے اور ایک مسلمان بھی رکشاراں ھوسکتا ھے- جب ایک ھندو کو دیتے ھیں تو مسلمان کو بھی دینا چاھئیے - لیکن گورنر صاحب کے خطبہ یا بجٹ اسپیچ میں ایسی کوئی بات نہیں ھے- میرے ایک ساتھی ایم - ایل - اے نے کہا سٹ ون کی اسکیم جو شہر میں چلائی جارھی ھے- وہ سارے آندھرا پردیش میں چلائی جانا چاھئے - لیکن میں انہیں یہ بتلانا چاھتا ھوں کہ یہ اسکیم محض نمود و نمائش کے لئے ھی ھے- گرایجویٹ کی جانب سے درخواستیں دیجاتی ھیں - انٹرویوز ھوئے ھیں بورڈ کی تجاویز ھوئی ھیں لیکن یہ کہہ کے بجٹ نہ ھونے کی وجہ سے یہ ا سکیات نہیں لی جاسکتیں درخواستوں کو رجکٹ کردیا جاتا ھے- اس عظیم تر حیدر آباد میں جو انڈسٹریز قائم کیجاتی ھیں وہ معمولی قسم کی ھوتی ھیں - مثلاً پیتاے بنانا چاک پیس بنانا - کاڑی کی ڈبیاں بنانا - وغیرہ - اس طرح کی چھوٹی موٹی صنعتوں سے غریبوں خصوصاً اقلیتوں اور مسلمانوں کو کوئی مدد نہیں مل سکتی- بلکہ پنجاب کی طرح یہاں بھی بھی صنعتی ادارے قائم کرنا چاھئے - محض تقریریں کرنے سے مسلمان خوش ھونے والے نہیں ھیں - وزیر اعظم نے آندھرا پردیش کا دورہ کرتے ھوئے کل ھی سنگاریڈی

میں تقریر کرتے ہوئے ہریجنوں - پسماندہ طبقات اور مسلمانوں کے ساتھ ھمدردی جتاتی لیکن یہاں کی پالیسیوں میں تضاد نظر آتا ہے - مرکزی حکومت کی ھدایات کے باوجود آندھرا پردیش میں ان پروگراموں کو کیوں روبہ عمل نہیں لایا جاتا - ھندوستان کی (۹) اسمبلیوں کو اس بنیاد پر برطرف کردیا گیا کہ وھاں لا اینڈ آرڈر کی حالت کی حالت ٹھیک نہیں تھی لیکن یہاں پرکانگریس آئی کی حکومت میں الکشن کے زمانے میں چیف منسٹر صاحب اور ھوم منسٹر صاحب کی جانب سے عمداً ایسا ماحول پیدا کیا گیا جسکی وجہ سے ھندو مسلم فسادات ھوئے - حیدرآباد میں (۱۰) دن تک کرفیو لگارھا - اور ھوم منسٹر صاحب کے گھر پر راوڈیز جمع ھوتے رہے - دونوں طرف کے راوڈیز اور ایک معمولی بات کو بہانہ بنا کر یہاں کے امن کو درھم برھم کیا گیا - میں مطالبہ کرتا ھوں کہ ان راوڈیز کو اور خصوصاً محبوب عالم اور ابراھیم وغیرہ کو گرفتار کرنا چاھئے -

12-10 p. m. سنه ۱۹۷۶ میں اربن سیلنگ کا جو قانون لایا گیا تھا - اسکو ٹھیک طریقہ پر نافذ کرنا چاھئے - اور سارے کے سارے فاضل اراضیات گورنمنٹ اپنے ھاتھ میں لیکر غریبوں میں تقسیم کرنا چاھئے - آج پرانے شہر میں ھزاروں لاکھوں ایکر زمین غنڈوں کے قبضہ میں ہے - وہ اگر ان سے حاصل کرلی جائے اور غریبوں میں تقسیم کردی جائے تو ۱۰-۱۲ دن کے اندر ھزاروں آدمیوں کا فائدہ ھوگا - سنا گیا ہے کہ اگر انر ڈالا جائے تو پرمشن مل جاتی ہے - غریبوں کے نام پر ووٹ حاصل کرکے آنے والے کیا ان چیزوں پر غور کرسکتے ھیں - اسکے علاوہ شہر حیدرآباد میں جھونپڑیوں کو بنانے کے لئے فی کس چارسو روپیہ جو تقسیم کئے گئے میں پوچھنا چاھتا ھوں کہ ان میں مسلمانوں کا تناسب کیا ہے - میں آپ کے دریعہ سے حکومت سے مطالبہ کرتا ھوں کہ مسلمانوں کے ساتھ انصاف کیا جائے - آج حیدرآباد سے لا اینڈ آرڈر برخواست ھوچکا ہے - اس کو پھر سے برقرار رکھنا ضروری ہے -

آپ نے مجھے جو وقت دیا ہے میں اس کا مشکور ھوں -

శ్రీ బి. సమ్మయ్య :—అధ్యక్షా, విధానసభలో ఫిబ్రవరి 22వ తేదీన ఆర్థిక శాఖా మాత్యులు శ్రీ రాజారామ్‌గారు ప్రవేశపెట్టిన 1980-81 సంవత్సరపు బడ్జెట్‌ను సంపూర్ణంగా సమర్థిస్తూ తద్వారా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. ఈ బడ్జెట్‌లో రాష్ట్రంలో ఉన్నటువంటి వనరుల దృష్ట్యా, యిక్కడున్నటువంటి అవసరాల దృష్ట్యా దీనిలో ఎలాట్ చేసి ఫండ్స్ కొంత ఎక్కువలు తక్కువలు ఉండవచ్చు గాని బలహీనవర్గాలను రాష్ట్రంలో ఉన్న అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ బడ్జెట్‌ను చేశారు అనడానికి నిదర్శనం బడ్జెట్ ప్రసంగంలో చివరి పేజీలో ఒక పేరా వున్నది. భూమి శిస్తు విధానాన్ని మార్చదల్చుకున్న విధంగానే, పన్నుల విధానంలో ఎన్నో మార్పులు చేయ్యాల్సిన అవసరముంది.

పన్నుల భారం బలహీనవర్గాల వారిపై తక్కువగా పడేట్లుగానూ, తగు స్తోమత గల వారు, సంపన్నులూ, రాష్ట్రాభివృద్ధి కృషిలో మరింత ఎక్కువగా పాలు పంచుకునే విధంగానూ పన్నుల విధానాన్ని అభ్యుదయకరంగా మార్చవలసి వుంది. అయితే ఈ లక్ష్యసాధనతో పాటు అదనపు వనరుల సమీకరణ లక్ష్యాన్ని మనం విస్మరించకూడదు. ఆ విధంగా సమీకరించిన వనరులు సక్రమంగా వినియోగం కావాలనీ, వాటి లాభాలు సమాజంలోని అత్యంత బలహీన వర్గాలకు లభింప జెయ్యాలనీ కూడ మనం గుర్తుంచుకోవాలి. అందుకోసం వాశారు. అందువల్ల ఈ వనరులను అందరికి సరిగా ఉపయోగపడేట్లు చూడవలసిన బాధ్యత కూడ ఈ నాడు ప్రభుత్వం మీద వున్నది. ఈ ప్రభుత్వంలో ఈ ప్రజాస్వామ్యంలో కేవలం లెజిస్లేటర్సదే బాధ్యత అనుకోవడం కాదు. ఎగ్జిక్యూటివ్ కూడ బాధ్యత వహించవలసిన అవసరం వున్నది. ఈనాడు ఎగ్జిక్యూటివ్‌కు లెజిస్లేషన్‌కు కో-ఆరిడేషన్ లేకపోతే ఈ విధానం సరైనది కాదు. ఈ విమర్శలు చేసేది శాసనసభ్యుడికే సంబంధించినది అనుకోవడం సరైనది కాదు. కాబట్టి, ప్రభుత్వ యంత్రాంగంలో నున్న అధికారులు కూడా శాసనసభ-ప్రజా ప్రతినిధులతో, మంత్రులతో సహాక రించవలసిన అవసరమున్నది. ఈనాడు యీ ప్రభుత్వంపై చేసిన విమర్శల నన్నింటినీ దృష్టిలో పెట్టుకొని వాటిని ఏవిధంగా సవరించాలి ఏవిధంగా సహాక రించాలి ; ఏవిధంగా ప్రభుత్వ ప్రతిష్టను పెంచాలి-అనేది ఆలోచించి సరిచేయవల సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉన్నది. ఒకనాడు ప్రభుత్వ అధికారులు సక్రమంగా చేశారు అనే పేరు వుంటే, యీనాడు అధికారులు అలసత్వం వహి స్తున్నారు అనేది సహించరానిది, అందువలన, వారు ప్రజా కార్యక్రమాలకు సంబంధించి ఎతో సహాకరించవలసిన అవసరమున్నది. ఈనాడు సభ్యులు చేసిన విమర్శలు చాలా ఉన్నాయి. వెంకయ్యనాయుడు గారు యీ శాసనసభను రద్దు చేయమని కోరారు. దేశంలో 9 రాష్ట్రాలలో శాసనసభలు రద్దు అయినవి కాబట్టి. అక్కడ జనతా ప్రభుత్వాలు వుంటే అవికూడా రద్దయినవి కాబట్టి యీ రాష్ట్రంలో కూడా రద్దు కావాలని వారు కోరడం సబబుకాదు. ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు, అక్కడ మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికలలో అక్కడి ప్రజలు యిచ్చిన తీర్పును దృష్టిలో పెట్టుకుని అక్కడ శాసనసభలను రద్దుచేయడం జరిగింది. ఇక్కడ, ఆంధ్రప్రదేశ్‌లో, 42 సీట్లకు 41 సీట్లు—అత్యధిక మెజారిటీ వచ్చినప్పుడు-యీ రాష్ట్ర శాసనసభను రద్దు చెయ్యమనడం సబబు కాదు. వారు అత్యాచారాలు జరిగాయని అంటున్నారు. మొన్న 25 వ తేదీనాడు బీహారులో జరిగిన అత్యాచారాలకు, యావత్ దేశం విచారిస్తున్నది, వ్యతిరేకిస్తున్నది, గర్హిస్తున్నది. చెర్చిలో 13 మంది హరిజనులను సజీవ దహనం చేసిన సంఘటన ఆనాడు వున్నప్పుడు......

12-20 a. m.

(ఇంటరప్షన్స్)

ఆ నాడువారు కోరలేదు. ఈనాడు ఇందిరాగాంధీగారు వెంటనే అక్కడికి హోంశాఖా మంత్రిగారిని పంపించి సరియైన చర్య తీసుకోవడం కూడా జరిగినది. పర్యవేక్షణ చేయడం జరిగినది.

(షేమ్ షేమ్ అని ప్రతిపక్షం నుండి అనేకమంది సభ్యులు)

హరిజనులపై అత్యాచారాలు జరిగితే చూసి వూరుకోలేని ప్రభుత్వమిది అని యావత్ దేశానికి తెలుసు. ఆ నాడు అరుణాచల ప్రదేశ్‌లో జనతా ప్రభుత్వంలో జరిగినవి అనేకం ఉన్నాయి. క్రైస్తవులు మతపరంగా పెడితే; ఆడవాళ్ళను బహిరంగంగా వుంచి కష్టపెట్టిన సంఘటనలు ఉన్నాయి, జనతా ప్రభుత్వానికి అయిదు సంవత్సరాలు పరిపాలనకు అవకాశం యిస్తే వారు నిలుపుకోలేక, వారి అసమర్థతవలన దిగిపోవలసి వచ్చింది దేశ ప్రజలు దిగిపొమ్మనలేదు. పరిపాలన చేసే సామర్థ్యం లేదని నిరూపించుకున్నారు తప్ప వారిని ఎవరూ వెళ్లిపొమ్మని చెప్పలేదు. సుస్థిరంగా వున్న యీ ప్రభుత్వాన్ని రద్దుచేసి రాష్ట్రపతి పాలన విధించాలని వారు చేసిన అభ్యర్థన ప్రజాస్వామ్య విరుద్ధమైనదని మనవిజేస్తున్నాను.

ఏ దేశ ఆర్థిక వ్యవస్థ అయినా చక్కగా వున్నగనడానికి, కరెన్సీ ప్రింటు చెయ్యడానికి ఆధారము ఆ దేశం లోని బంగారు నిల్వలేనని తమకు తెలుసు. దానిపైననే చెయ్యవలసి ఉంటుంది. ఊరికే ప్రింట్ చేస్తే రూపాయలు రావు. మన దేశ ఆర్థిక పరిస్థితి ఇంతగా దెబ్బతినడానికి జనతా ప్రభుత్వమే కారణము. ఏనాడూ బజారులో బంగారు నిల్వలు వేలం వేసిన సంఘటనలు చరిత్రలో కనబడవు. వారు పాడు చేసిన యీ పరిపాలనా విధానాన్ని ఇందిరాగాంధీ గారు ఇప్పుడు సరి చెయ్యడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందో ఆలోచించవలసిన విషయం.

(ఇంటరప్షన్)

అయితే, జంగారెడ్డి గారు చెప్పారు. మంగళసూత్రం కూడా దొరకలేదనే మాట వాస్తవం. అయితే, ఇందిరాగాంధీ గారు గెలిచిన తరువాత, అత్యధిక మెజారిటీతో గెలిచిన తరువాత దేశంలో వున్న ప్రజలందరికి కూడా ఒక ధైర్యము వచ్చింది, ఈ దేశంలో తిరిగి శాంతిభద్రతలు సక్రమంగా ఉంటాయని, కూలి చేసుకునే బీద వాడికి, పరిశ్రమలలో పనిచేసే వాడికి, వ్యవసాయ కూలీకి కష్టానికి తగిన రేటు వస్తుందనే ధైర్యం ఇందిరాగాంధీ గారు వచ్చిన తరువాతనే వచ్చింది ఆ మాట ప్రతిపక్షం వారు కూడా కాదనలేరు. ఇది అందరికి తెలుసు, ఇంక, ఆ రోజున మొరార్జీ దేశాయ్‌గారు ఒక మాట అన్నారు— పది సంవత్సరాలలో నిరుద్యోగ సమస్యను పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. ఆ నాడు వారు ఆ ప్రకటన చేసిన తరువాత ఈయన పది సంవత్సరాలయినా వుండగలడా? అని దేశంలో ఒక ఆలోచన వచ్చింది రెండున్నర సంవత్సరాలలో వారు వెళ్ళిపోయారు, ఈ రెండున్నర సంవత్సరాలలో యీ సమస్యను వారేమీ తీర్చలేకపోయారు, ఆ కార్యక్రమం ఏమీ జరగలేదు. ఆనాడు వారు ఆ కార్యక్రమం అమలు జరపడానికి వారికి సంపూర్ణ అధికారం, మెజారిటీ పార్లమెంటులో ఉన్నాయి, ఈనాడు జంగారెడ్డిగారు రైట్ ఆఫ్ ప్రాపర్టీ తీసెయ్యాలని అభ్యర్థించడం చాలా అసమంజసంగా వుంది. ఆనాడు చెయ్యదలచుకుంటే పార్లమెంటులో ఆ మహా కార్యం ఎందుకు చెయ్యలేదు? అది చెయ్యాలనే ఆలోచన వారికానాడు ఎందుకు రాలేదు? అందువలన, వారికి యీనాడు ఇందిరాగాంధీ గారి ప్రభుత్వం రైట్ ఆఫ్ ప్రాపర్టీ రిమూవ్ చెయ్యాలని చెప్పే అవకాశం లేదు, వారు వానఫిపియల్ రిజల్యూషన్ తీసుకురావలసిన అవసరం లేదు. వారు తెచ్చినా, దానిని సపోర్టు

చెయ్యవలసిన అవసరం మాకు లేదు, వారు చెయ్యని వాటిని ఇందిరాగాంధీ ప్రభుత్వం చెయ్యాలని చెప్పడం, అపాదించడం సరియైన పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. ఆనాడు వారికి సంపూర్ణమైన అధికారం వున్నది. పరిపాలన వారి చేతిలో వున్నది, ఆనాడు వారు చేయకుండా, యీనాడు చెయ్యాలని చెప్పడాన్ని ప్రజలు గమనిస్తున్నారని, అది సమంజసము కాదని మనవి చేస్తున్నాను.

ఇంక, ఫుడ్ ఫర్ వర్క్ విషయంలో 400 రు.లకు బదులు 200 రు.లు సెంట్రల్ గవర్నమెంటు యిచ్చారు అన్నారు. ఆ నాడు ఇందిరాగాంధీ గారు నిల్వ చేసి ఉంచినది గోడౌన్స్ నుంచి వారి ప్రభుత్వము యిచ్చినది, అది అందరికి తెలుసునని, ప్రభుత్వాధికారులకు, ప్రజలకు తెలుసునని, వీరు సమకూర్చిన నిల్వ లేమీ లేవని ఆ క్రెడిట్ ఇందిరాగాంధీ గారికే పోతుంది తప్ప మరొకరికి కాదని, జనతా ప్రభుత్వము సాధించానని చెప్పుకోదగినది ఏమీ లేదని మనవి చేస్తున్నాను.

ఇంక, కొన్ని విషయాలు నాకు బాధాకరంగా ఉన్నాయి. ఈనాడు ప్రతిపక్షం చాలా వీక్‌గా ఉన్నది అసలు అపోజిషన్ లేదని బయట ప్రజలు అనుకుంటున్నారు. పాలకపక్షం వారి ఉపన్యాసం గురించి ప్రతిపక్షం వారు మాట్లాడుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. మా పాలకపక్షం సభ్యుల సంగతి మేము చూసుకుంటాము. మా విషయం వారు మాట్లాడవలసిన అవసరం లేదు. వారికి మా సపోర్టు అవసరం లేదు. అపోజిషన్ పార్టీల వారు వారి విద్యుక్త ధర్మాన్ని వారు నిర్వర్తించుకోవాలి, వారి పార్టీలోని వ్యవహారాలు వారు చూసుకోవాలి. మా పార్టీలోని మెంబర్సు చేత మాట్లాడించడానికి ప్రయత్నించడం గాని, రెచ్చగొట్టించడం గాని, ప్రోత్సహించడంగాని మంచి పద్ధతి కాదని నేను యీ సందర్భంలో మీద్వారా వారికి మనవి చేస్తున్నాను.

12.30 p.m. ఏదో అవకాశము కోసము కొట్లాటను పెట్టడానికి జరిగిన వ్యవహారమని ప్రజలు గ్రహిస్తారు. ప్రతిపక్షము వారి కర్తవ్యాన్ని నెరవేర్చడము లేదని ప్రజల దృష్టిలో రుజువవుతుంది. 30 సంవత్సరాల కాలములో కాంగ్రెసు ప్రభుత్వము ఏమి చేసింది అని కొంతమంది అడిగినపుడు చాల బాధగా వుంది. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత హరిజనులకు, గిరిజనులకు శాసన సభలలో ప్రాతినిధ్యం కల్పించారు. చదువు సంధ్యలలో, ఉద్యోగాలలో అవకాశము కల్పించిన విషయం తెలియనిది కాదు. శాసన సభలలో గాని, పార్లమెంటులో కాని ఇందిరా కాంగ్రెస్ కాని, అంతకుముందు వున్న నేషనల్ కాంగ్రెస్ కాని ఏ కాంగ్రెసు ప్రభుత్వాలు అధికారములో వున్నప్పటికి అవి హరిజనులకు, గిరిజనులకు ఎంతో కొంత అభివృద్ధి జరిగింది. ఈనాడు జరిగిన అభివృద్ధితో సంతృప్తితో వున్నామని కాదు. ఇంకా జరగవలసినది చాల వుంది. దానికి వనరులు సమకూర్చుకోవాలి తప్ప ఈ పార్టీలో వుండి ఈనాడు ఇందిరా కాంగ్రెసు ఏమి చేసినది అని అడిగే మాట సరియైనది కాదని మనవి చేస్తున్నాను. ఎవరు ఏమి చేసినా కూడ ఇందిరా కాంగ్రెసు పేరుతో ఓట్లు వస్తాయి. ఏమీ చేయవలసిన అవసరం లేదనే మాట సరియైనది కాదు. నా లాంటివారు కూడ గెలిచి శాసనసభ్యునిగా వచ్చే అవకాశం కలిగినది అంటే ఇందిరా కాంగ్రెసు ప్రభావము తప్ప మరొకటి

కాదు. ఇక్కడకు వచ్చిన తరువాత ఇందిరా గాంధీగారిని కాదని, వారి ప్రతిష్టను దెబ్బ తీసేవిధంగా ఉపన్యాసాలను చేస్తే ఇందిరా గాంధీగారికి ద్రోహం చేసినట్లె అవుతుంది. విరుద్ధమైన అభిప్రాయాలు వుండవచ్చు. వాటిని చెప్పడానికి అవకాశాలు వున్నాయి. ప్రత్యేకమైన స్థలాలు వున్నాయి. ఇందిరా గాంధిగారికి అల్టిమేట్ గా ఎఫెక్టు అవుతుందనే దృష్టితో పెట్టుకొని శాసన సభ్యులు చాల జాగ్రత్తగా వ్యవహారించవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈనాడు వ్యక్తిగతముగా దూషణలు, నిందారోపణలు చేయడం ముఖ్యమైనది. ప్రజాసేవ కొరకు కార్యక్రమాలను ఏ విధంగా తీసుకుపోతున్నారు, మనము ఏ విధమైన సలహాలను యివ్వాలనేది ముఖ్యము కాని కేవలము ఒక మంత్రిమీదనో, వ్యక్తిగత దూషణలు చేసినంత మాత్రాన ప్రజలకు ఉపయోగకరమైన కార్యక్రమాలను చేస్తున్నామని సంతృప్తిపడ్డం వల్ల ప్రయోజనం లేదు ఎవరో వజ్రం కొంటేనో బట్టలు కొంటేనో ముఖ్యము కాదు. ఈనాడు ప్రధాన సమస్యలు మంచి నీటి సమస్య, గృహ నిర్మాణ సమస్య, రోడ్ల సమస్య ఇట్లా ప్రజా సమస్యలను వదిలి పెట్టి వ్యక్తిగత దూషణలకు పోతే మనకువున్న కాలాన్ని దుర వయోగం చేసుకొన్నట్లు కాగలదు. ఇక్కడ ప్రవేశపెట్టిన బడ్జెటు 53 కోట్ల 63 లక్షల లోటు బడ్జెటుగా వుంది. ఆ లోటును పూర్తి చేసుకొని మనముందు వున్న కార్యక్రమాలను, ఇదివరకు తలపెట్టిన కార్యక్రమాలను అమలు చేయడానికి ఏ విధంగా కృషి చేయాలనే దానిపైన శ్రద్ధ వహించవలసిన అవసరము వుంది. ఎవరు ఉపన్యాసమును మొదలు పెట్టినా హరిజనులు గిరిజనులు, బలహీన వర్గాలు అని మొదలుపెడతారు. వారి దైనందిన సమస్యలను ఎంతవరకు తీర్చగలిగామనేది హృదయంమీద చేయి వేసుకొని ఆలోచిస్తే తెలుస్తుంది కేవలము శాసనసభలో ఉపన్యాసాలను యిచ్చి, వెనుక వారి కార్యక్రమాలను వ్యతిరేకించడం సరియైనది కాదు. అనావృష్టి పీడిత ప్రాంతాల సహాయ కార్యక్రమాలక్రింద ప్రతి బ్లాక్ 15 లక్షల సహాయం అందిస్తామని చెప్పారు. అనావృష్టి దినదినము పెరుగుతున్నది కాబట్టి అనావృష్టి ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను చేపట్టడానికి ఎంత డబ్బు అయినా ప్రభుత్వం ఖర్చు పెట్టి ముందుకు తీసుకపోవాలి. గ్రామాలలో నీటి ఎద్దడి చాల వుంది తీర్చవలసిన అవసరం ఎంతైనా వుంది. బోర్స వెల్స్ కాని, ఓపెన్ వెల్స్ కాని వేసి నీటి ఎద్దడి తొలగించవలసిన అవసరము వుంది. రవాణా విషయం. వరంగల్లు జిల్లాలోని మా పరకాల నియోజక వర్గములో 18 మైళ్ళ రోడ్డు ఒకటి వుంది. అడవిలో వున్న భూపాలపల్లి - ఆజంనగర్ రోడ్, దానికి చుట్టు ప్రక్కల 25 గ్రామాలు వున్నాయి. మెయిన్ రోడ్ కి రావాలంటే 18 మైళ్ళ దూరము రావాలి. తగిన నిధులను కేటాయించి ఈ రోడ్ ని వేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ యన్. నరసింహా రెడ్డి:- దేవరకొండ తాలూకాలోని నేలడుగులో 20 మందికి కలరా సోకిన వార్త వచ్చింది. అక్కడకు వెంటనే డాక్టర్లను పంపి వైద్య సహాయం అందించాలని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker;— Now we shall take up non-official Resolutions.

Sri S. Jaipal Reddy:— What about half-an-hour discussion on "Food for Work" programme.

Mr. Deputy Speaker:—We will take up on the next non-official day.

## NON—OFFICIAL BUSINESS

(b) Non—official Resolutions:

### re; Steps to improve the living Conditions of the Agricultural Labourers.

12-40 p. m. శ్రీ పి. సుబ్బయ్య: — ఈ నాన్ అఫీషియల్ రిజల్యూషన్ మీద మాట్లాడుతూవుండగా టైము అయిపోయి సభ వాయిదా పడినది. తిరిగి ఇప్పుడు కంటిన్యూ చేస్తున్నాము. మేము ఈ తీర్మానమును ఎందుకు తీసుకురావలసి వచ్చినది చెప్పాను ప్రభుత్వం సక్రమమైన భూసంస్కరణలను అమలుజరిపి వున్నే వానికే భూమి దఖలు కాకుండా పోయే పరిస్థితులలో ముందు 11 లక్షల 8 వేల ఎకరాలు అని చెప్పి, ఆఖరుకు 2 లక్షల 57 వేల ఎకరాలకు తెచ్చే పంచలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం వున్న కారణముచేత ఈ తీర్మానమును తీసుకురావలసి వచ్చింది. మిగులుభూమి విషయం మాత్రమే కాదు. బంజరు భూమి విషయం వుంది. లక్షల ఎకరాల బంజరు భూమి వుంటే అది పేదలకు పంపకం కాలేదు. ఇప్పుడు మనము 1980లో వున్నాము. ఇప్పటికి పంపకము కాలేదు. లక్షల ఎకరాల మిగులు భూమి వుంది. దేవాదాయ, ధర్మాదాయ భూములు దాదాపు నాలుగున్నర లక్షల ఎకరాలు వుంది అదంతా కౌలుదారుల చేతులలో వుంది. ఆ భూమి మీద పేద రైతులకు యాజమాన్యపు హక్కును కలుగజేయాలని కోరినాము ఒక్క మిగులు భూమే కాదు. బంజరు భూమి, దేవాదాయ భూములు కౌలుదారుల చేతులలో వున్నవి అన్నిటికి యాజమాన్యపు హక్కు కలుగచేయడముతో మొత్తము భూ సంస్కరణలు అమలుజరగాలి. ఒక అంతము కాదు అరకొర చర్య తీసుకొని దానిని ప్రభుత్వం కొనసాగిస్తున్నది కాబట్టి ఈ తీర్మానము ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన పరిస్థితి ఏర్పడింది. హౌసింగ్ ఫెసిలిటీస్ అన్నాము. పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలన్నాము. ఎంతమంది పేదవారు వున్నారు? ఎంతమందికి ఇళ్ళ స్థలాలు ఇచ్చామని ప్రశ్న వేసుకుంటే తెలుస్తుంది అసలు విషయం. నూటికి 40 మందికి హౌసింగ్ ఫెసిలిటీస్ కల్పించవలసివుండగా 8 మందికి కూడ కల్పించలేదంటే ఆశ్చర్యపడనక్కర్లేదు. ఇంకా ఎంత దూరములో వున్నామో ఆలోచించండి. పేదవారికి ఇళ్ళస్థలాలు దఖలు కాకుండా మంత్రులు స్టే ఆర్డర్లు ఇస్తున్నారు. ఇది చాల ఘోరమైన విషయం. వాస్తవముగా చెప్పాలంటే నూరు స్టేలు ఇచ్చారు. ఇప్పుడున్న మంత్రిగారికి రిప్రెజెంట్ చేశాము. ఇంతకు ముందున్న మంత్రులకు రిప్రజెంట్ చేశాము. మంత్రులు స్టే ఆర్డరు ఇవ్వకపోతే పేదవారికి ఇళ్ళ స్థలాలు దఖలు అయ్యేవి. టి.బుల్ రెడ్డిగారు ఇప్పుడు ఇక్కడ లేరు. వారి నియోజకవర్గములో మెహాతింప్పుడు

గ్రామములో 150 మంది బెస్తవారు ఉన్నారు వారికి ఈరోజువరకు స్థలాలు ఇవ్వలేదు. వారి విషయం ఏవిధంగా ఆలోచిస్తున్నారు? పేదవారికి ఇళ్ళ స్థలాలు ఇచ్చేదానిలో మంత్రులు స్టే ఇవ్వకూడదు. ఎవ్వరూ సహించకూడదు. 40 శాతానికి ఎన్ని సంవత్సరాలలో ఇస్తారో అర్థము కాదు. ఈ కార్యక్రమములో ప్రభుత్వం విఫలత చెందినది. ప్రైసెస్ అండ్ వేజెస్ అవి ఒక దానితో ఒకటి ముడిపడి వున్నాయి. 0 4 నుంచి 1.3 శాతానికి ఆహార పదార్థాల ధరలు పెరిగాయి. దానితోపాటు కార్మికుల వేతనాలు ఏమైనా పెరుగుతున్నవా వ్యవసాయ కార్మికుల వేతనాలు ఏమైనా పెరుగుతున్నవా? గింజలు యిస్తాము అనే పద్ధతిలో గ్రామాలలో వున్నపుడు ఏ విధంగా వ్యవసాయ కార్మికులు తమ బ్రతుకును కొనసాగించాలో అర్థము కావటంలేదు. వ్యవసాయ కార్మికులకు గతములో యిచ్చిన మినిమమ్ వేజెస్ ఈ రోజున వున్న ధరలను గమనములోకి తీసుకొని దానికనుగుణముగా నిర్ధారణ చేయాలి. ఈ రోజున వున్న ధరల దృష్ట్యా పునర్వ్యవస్థీకరించాలి. ప్రభుత్వం 6 నెలలకు కూడ ఉపాధి కల్పించలేని స్థితిలో వున్నాము. అలాంటివారికి ప్రభుత్వం ఏ విధంగా జీవనభృతి కల్పిస్తుంది? గ్రామసీమలలో వ్యవసాయి కార్మికులకు పని చూపించడం లేదు. వారు దారిద్ర్యముతో జీవనము గడుపుతున్నారు. వారి పేదరికాన్ని నిర్మూలించలేకపోవడానికి బాధ్యత ఈ ప్రభుత్వానిది కాదా? దానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలి. వ్యవసాయ కార్మికులకు 6 మాసాలు పని కల్పించలేకపోతున్నాము. ఇళ్ళ స్థలాలు యివ్వలేకపోతున్నాము వారికి వచ్చే వేతనాలు చాలక కుటుంబమంతా పస్తులు వుంటున్నారు. ప్రభుత్వం వారికి ఎటూ పని చూపించలేదు. పనికి బదులు కుటుంబానికి ఒక కిలో బియ్యము, ఒక రూపాయి యిస్తే వారు బ్రతుకగలరు. సోషలిజం అని ఉపన్యాసాలు చేస్తే లాభము లేదు. వారి జీవనానికి మార్గము చూపించాలి. ఆ మార్గము చూపించలేనపుడు వారు బ్రతకడానికి కనీసములో కనీసముగా ఒక కిలో బియ్యము, ఒక రూపాయి అయినా యిస్తారా అంటే యివ్వలేకపోతున్నాము. వారు ఋణభారముతో బాధ పడుతున్నారు. దానిని వెంటనే రద్దు చేయాలని మనవి చేస్తున్నాను. రిజర్వు బ్యాంక్ డెప్యూటీ గవర్నరుగారు వ్యవసాయశాఖ కార్యదర్శి స్వామినాధన్‌గారు భూములు లేని వారికి, మార్జినల్ ఫార్మర్స్ ఒక ఎకరం మాగాణి, రెండున్నర ఎకరాలు మెట్ట వున్న వారి ఋణాన్ని రద్దు చేయాలని చెప్పారు. వారు ఏమీ అనధికారులు కాదు. బాధ్యతాయుతమైన స్థానములో వున్నవారు చెప్పిన మాటలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వానికి తెలియచేసి వ్యవసాయ కార్మికుల ఋణభారాన్ని పూర్తిగా రద్దు చేయాలని మనవిచేస్తున్నాను. కేరళలో, బెంగాలులో ఏమి చేశారు అని ప్రభుత్వ పక్ష సభ్యులు కొందరు అన్నారు. Beating one's own trumpet. అన్నట్లుగా స్వోత్కర్షగా వుంటుందని చెప్పదలచుకోనలేదు. వారు అడిగారు కాబట్టి వారి దృష్టికి తీసుకువస్తున్నాను. వారికికూడ తెలుసు. తెలిసికూడ అడిగినందుకు తెలియచేస్తున్నాను మొట్టమొదట భూమి మీద హక్కు కలుగచేసినది ఆ ప్రభుత్వాలే. 1¼ లక్షల హాట్ మెంట్ డ్వెల్లర్స్‌కి యింటిమీద యాజమాన్యపు

హక్కును యిచ్చారు. గడిసె చుట్టూ 5 సెంట్ల భూమిని యిచ్చారు. దానిలో కొబ్బరిచెట్లు, సుగంధ ద్రవ్యాలు పండించుకొని వారు జీవించేడానికి ఉపయోగిముగా వుంటుంది

రెండవది–వ్యవసాయ కార్మికులను డి. ఐ. ఆర్. రూల్స్ ఉపయోగించి భూముల నుండి వెళ్లగొట్టారు. కేరళలో వ్యవసాయ కార్మికులకు రోజుకు ఏడురూపాయిలకు తక్కువగాకుండా రేటు నిర్ణయించింది వ్యవసాయ కార్మికులకు సంక్షేమ నిధి ఏర్పాటుచేసి, వారి సంక్షేమం కోసం వినియోగిస్తున్న రాష్ట్రం కేరళ రాష్ట్ర

12-50p.m. మని మనవి చేస్తున్నాను 400 రూపాయలతో–అందులో 200 రూపాయల బియ్యం ఇచ్చి మన రాష్ట్రంలో 2 లక్షల 50 వేల ఇళ్లు కట్టించాము. వాటిలో 80, 85 పర్సెంటు నివాసయోగ్యంగా వున్నాయా అని అడుగుతున్నాను. ఈ సభనుండి ఒక కమిటి వేసి విచారణ చేయిస్తే వాస్తవ విషయాలు తెలుస్తాయి. కేరళలో 10 వేల రూపాయలతో మూడు గదులు కట్టారు. లక్ష ఇళ్లు పర్మనెంట్‌గా ఇచ్చారు మూడురకాల స్కీములు సైట్స్ అండ్ సర్వీసెస్ స్కీము, అర్బన్ పర్మనెంట్ హౌసింగ్ స్కీము, రూరల్ పర్మనెంట్ హౌసింగ్ స్కీము అని ప్రవేశపెట్టారు. ఇక్కడ 200 రూపాయల రొక్కం, 200 రూపాయల బియ్యం అన్నారు. 200 రూపాయల బియ్యం ఇవ్వలేదని శాసనసభ్యులు చెబుతున్నారు. అర్బన్ రూరల్ హౌసింగ్ ప్రోగ్రాముకు 5 వేల రూపాయిలన్నారు, అదికూడా లోన్ అన్నారు కాని సబ్సిడి కాదు బరెల్లు ఇస్తామన్నారు. బ్యాంకులు ఇవ్వటానికి నిరాకరిస్తున్నాయి. ఇండ్లు, బర్రెలు, ఇస్తామని చెప్పటం వారిని ఆకర్షించటానికి ఒక పన్నాగం తప్ప మరొకటి కాదని మనవిచేస్తున్నాను. నిజంగా వారికి సహాయ పడాలని వుంటే ఇతర రాష్ట్రాలలో ఎలా చేస్తున్నారో గమనించి, ఆ విధంగా నైనా చేయాలని కోరుతున్నాను. బెంగాలులో ఎలా చేశారో, గమనించండి అక్కడ భూసంస్కరణలు ఎంత పకడ్బందీగా అమలు జరిపారో పరిశీలించండి. అక్కడ కౌలుదారుకు భూమిపై యాజమాన్యపు హక్కు కల్పించటానికి అన్ని చర్యలూ తీసికొంటున్నారు. ఇళ్ల స్థలాలు ఇవ్వటమేగాక ఇళ్ళు కట్టుకోవటానికి 2 వేల రూపాయలు ఇస్తున్నారు. కౌన్సిలులో గౌరవ సభ్యుడు ఇండ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్ళు కట్టుకోటానికి 2 వేల రూపాయలు ఇవ్వాలని అనధికార తీర్మానం ప్రవేశపెడితే అది ఆమోదించబడింది. అయినా దానిని ప్రభుత్వం అమలుపరచలేక పోయింది,

(కోరం బెల్)

(శ్రీ కె. గోవిందరావు ఇన్ ది చైర్)

రాజేశ్వరరావుగారు చెప్పినట్లుగా మౌలికమైన మార్పులు తీసుకురానిదే వీటిని ఎట్లా అమలు జరపగలరని అడుగుతున్నాను. అధికార పక్షంవారు మమ్ములిన్ని ప్రజలు గెలిపిస్తున్నారు, మేము ఏ పని చేసినా చేయకపోయినా మమ్ములిన్ని గెలిపిస్తున్నారు అని చెబుతున్నారు. ఏదో భ్రమకు లోనై గెలిపించారు కాని, ఆభ్రమ ఎక్కువకాలం నిలవదని వారూ వాస్తవాన్ని గుర్తిస్తారని

మనవిచేస్తున్నాను. మీరు 50 పర్సెంటు వ్యవసాయ కార్మికులు మార్జినల్ ఫార్మర్స్ ఓట్లతో అధికారంలోకి వచ్చారు. మీరుగాని యీ కార్యక్రమాన్ని అమలు జరుపకపోతే ఎవరైతే నిమ్నులను ఆదరించారో మీకు ఓట్లు వేశారో తిరిగి వారు 1-00. p.m.
వేస్తారనుకోవడం కేవలం భ్రమ. మీరు కల్పించిన భ్రమలు అనతి కాలములోనే హారతి కర్పూరములాగా హరించిపోతాయి. ఆ తరువాత, చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకుంటే లాభం లేదని మీ దృష్టికితెస్తూ వెంటనే యీ తీర్మానాన్ని అమలు జరచాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జి. ధనసూర్యవతి :-అధ్యక్షా, ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను. వ్యవసాయ కూలీలు జీవనాధారం లేక తినడానికి తిండి లేక అనేక రకాల కూలీ చేసుకుంటూ వున్ననాడు తింటూ లేనినాడు పస్తులు వుంటూ అనేక యిబ్బందులు పడుతున్నారు. పనిలేని టైములో వారికి పని కల్పించాలి లేకపోతే ఒక కిలో బియ్యం, ఒక రూపాయ భత్యంగా యిస్తే వారు యితరులవద్దకు వెళ్లి అప్పులు తెచ్చుకునే బాధ వుండదు. అని ఆ విధంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం వారికి యిండ్ల స్థలాలు యిచ్చామని చెబుతున్నది. కాని చాలా విచారకరం. ఏదో మొక్కు తీర్చుకోడానికి అనే విధంగా ఆ యిండ్లు నిర్మించారు. ఆ యిండ్లలో పందులు అయినా నివసిస్తాయా అనే అనుమానం వస్తుంది తలుపులు వుంటే కిటికీలు లేవు కిటికీలు వుంటే తలుపులు లేవు. 400 రూపాయలు యిస్తున్నారు అవి ముసలివారు వుండడానికి పరిమితం అవుతాయి. బిడ్డలకు వుపయోగపడే విధంగా కట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. హరిజనులకు తదితర పేద బలహీనవర్గాలకు రుణభారం ఎక్కువగా వుంది. ఆ రుణం వడ్డీ లేకుండా ఇవ్వాలని మనవిచేస్తూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :—అధ్యక్షా, నిజంగా దేశానికి వెన్నెముక లాంటి వారు వ్యవసాయ కూలీలు వ్యవసాయ కూలీలు పని చేయకపోతే వ్యవసాయం మొత్తం ఆగిపోతుంది వ్యవసాయ కూలీల శ్రమను వుపయోగించుకొని వేలాది మంది కోటీశ్వర్లు, ధనవంతులు అయినారు. కాని వ్యవసాయ కూలీలు మాత్రం నామ్‌కే వాస్తే పరిగణించబడుతున్నారు ఇదివరకు ఎక్కడ వున్నారో యిప్పుడు అక్కడే వున్నారు ఉండడానికి యిల్లు లేదు, తినడానికి తిండిలేదు. వారి పిల్లలకు చదువుచెప్పించుకోడానికి అవకాశం లేదు. వారి పిల్లలు ఎక్కడనో జీతానికి వుండి పొట్టపోసుకుంటున్నారు. వారి పరిస్థితి అధ్వాన్నంగా వుంది. వారి ఓట్లతో ఎన్నిక అయి మంత్రులు అయి వారిని గురించి పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ (ఐ) వారు చేయిగుర్తు చూపిస్తే అమాయకులైన వ్యవసాయ కూలీలు తెలియక ఓట్లు వేస్తే అధికారములోకి వచ్చి మీరు వ్యవసాయ కూలీలను గురించి నోరు విప్పి మాట్లాడకుండా వున్నారు. ఇది అన్యాయమైనటువంటి పరిస్థితి. ఇప్పటికైనా తెలివి తెచ్చుకొని వ్యవసాయ కూలీలకు అప్పుల సౌకర్యాలు కల్పించాలి. కూలీ పెంచుతాము, యిండ్లు కట్టిస్తామని చెప్పారు. కట్టే ఇండ్లకు

కొంత బియ్యము, కొంత డబ్బు యిస్తున్నారు. ఆ యిచ్చేదానిలో కూడా ఆఫీసర్లు లంచాలు తీసుకుంటున్నారు. పూర్తిగా వారికి డబ్బు అందడము లేదు. ఈ విధమైన దోపిడికి గురి అవుతున్నారు. అన్ని విధాల దోపిడి చేయబడుతున్నారు. మెజారిటీ వ్యవసాయ కూలీలకు పని దొరకదు. ప్రభుత్వము వారికి పని చూపించనప్పుడు నిరుద్యోగ భృతి లాంటిది యివ్వాలి, లేకపోతే రెండు మూడు సేర్ల ధాన్యము అయినా యివ్వాలి. వ్యవసాయ కూలీల కష్టసుఖాలు పట్టించుకోకపోతే గ్రామాల్లో తిరుగుబాటు వస్తుంది, విప్లవము వస్తుంది. వ్యవసాయ కూలీలు బడుగువర్గాల వారు. హరిజనులు హీనమైనటువంటి స్థితిలో వున్నారు. వారికి యిండ్ల స్థలాలు కేటాయించి, ఎక్కువ రుణ సౌకర్యాలు కల్పించి వ్యవసాయ కూలీ రేట్లు పెంచి మిగతా అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరుతు
12-50 న్నాను. ఈ అవకాశము యిచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:— అధ్యక్షా, మన ముందు వున్నటువంటి నాన్ అఫిషియల్ రెజుల్యూషన్ లక్ష్యాలు అయితే బాగానే వున్నవి. గ్రామ సీమలలో నివసిస్తున్న నూటికి 50 మంది ప్రజలుగా వున్న వ్యవసాయ కార్మికుల —అందులోను ప్రత్యేకంగా హరిజన గిరిజన వర్గాల వారి పరిస్థితులను మెరుగు పర్చాలనే వుద్దేశముతో మిత్రులు ఓంకార్ గారు యీ రెజుల్యూషనును ప్రవేశ పెట్టారు, నేను ఆ లక్ష్యాలతో ఏకీభవిస్తున్నాను. కాని అందులో వారు చేసినటువంటి సూచనలతో ఏకీభవించలేకపోతున్నాను. ఉదాహరణకు యిందులో వారు సూచించినటువంటి వాటిలో మొదటి పాయింటు-Land must be distributed to the poor by bringing about necessary amendments to the existing land ceiling Act which is proved to be unless in practice. అధ్యక్షా, తమకు తెలియనిది కాదు. అధికారములో వున్న కాంగ్రెస్ పార్టీ దేశాన్ని 30 సంవత్సరాల పాటు పరిపాలించి భూసంస్కరణల చట్టాన్ని తెచ్చే నాటికే 25 సంవత్సరాలు పాలించి దేశములో మౌలికమైన మార్పులు తీసుకురాక పోగా దారిద్ర్యాన్ని పెంచి, నిరుద్యోగాన్ని నిర్మూలించకపోవడము వల్ల ప్రజలలో వస్తున్న అసంతృప్తిని మళ్ళించడం కొరకు ప్రత్యేకంగా ఒక పని కట్టుకుని భూసంస్కరణల చట్టం ద్వారా యీ దేశములో భూమి లేని పేద వారికి భూమి వస్తుందనే ఫక్కీలో ఆల్ యిండియా రేడియోలో, సభల్లో సమావేశాల్లో విద్విష్ణంగా ప్రచారం చేసిన విషయము తమకు తెలుసు. తీరా ఈ చట్టము వచ్చిన తరువాత ఎవరికి ఉపయోగపడుతున్నది? తహశీల్దార్లకు, డిప్యూటీ తహశీల్దార్లకు, ట్రిబ్యునల్ ఆఫీసర్లకు, గ్రామ కరణాలకు మాత్రము వుపయోగపడుతున్నవి. నా వూహా ప్రకారము ఒక్కొక్క జిల్లాలో కొన్ని కోట్ల రూపాయలు వారి జేబుల్లోకి వెళ్ళిపోయాయి. గవర్నరుగారి ప్రసంగములో చెప్పడం జరిగింది. ఇన్ని లక్షల ఎకరాల మిగులు భూమి తేలుతుందని లెక్క కట్టాము, రెండు లక్షల ఎకరాలు వచ్చినవి; అందులో లక్ష ఎకరాలు పంచాము, యింకా యిస్తున్నామని

ఏదో చెప్పారు. ప్రత్యేకంగా కృష్ణా జిల్లా సంగతి చెప్పాలంటే మాగాణి పొలాల డిస్ట్రిబ్యూషను జిల్లా మొత్తము మీద వంద ఎకరాల లోపే వుంది. రాష్ట్రం మొత్తం మీద కొన్ని వందల ఎకరాలు వుండవచ్చు. తిరువూరు, మైలవరంలాంటి చోట సొంతం బీడు భూములు, రాళ్లు రప్పలు వున్నవి కొన్ని వచ్చి వుండవచ్చు. 1-10 p. m.
మన రాష్ట్రములో యీ భూసంస్కరణల చట్టము ద్వారా పెద్దపెద్ద జమీందార్ల నుండి మిగులు భూమి పోయింది చాలా స్వల్పం. వాస్తవానికి 35, 40 సంవత్సరాల ఏజ్ గ్రూప్ వుండి మైనరు పిల్లలున్న మధ్యతరగతి కుటుంబాలవారికి ఏమైనా నష్టం జరిగిందేమో గాని జమీందార్లకు నష్టం జరుగలేదు. ఇప్పటికైనా కేవలం భూసంస్కరణల చట్టంద్వారానే పేదవారి బ్రతుకులు బాగు చేయగలమని చేసే ప్రచారానికి ఫుల్ స్టాఫ్ పెట్టమని మనవిచేస్తున్నాను. ఏక పంట పండే మాగాణీ భూమికి 18 ఎకరాల సీలింగు పెట్టి మిగిలినది ఎంతమందికి మీరు పంచారు? మీరు లేనటువంటి పేద వారిలో 1% కు అయినా ఇవ్వలేకపోయారు. ఈవేళ 18 ఎకరాలు ఒక పంట పండించుకునే రైతు కన్నా మా విజయవాడలో పెద్ద పెద్ద హోటల్సు దగ్గర కిళ్ళీ బడ్డీల వారి పరిస్థితి బాగున్నది. వారికి తప్పకుండా రోజుకు 20, 25 రూపాయలు జేబులో వేసుకొని ఇంటికి వెళతామనే నమ్మకం ఉంది. కాని ఈ 18 ఎకరాలు పండించుకునే రైతులకు ఈవేళ ఆ నమ్మకం లేదు. వెనుక బ్రతకలేక బడిపంతులు అన్నారు. ఈవేళ అంతకన్నా అధ్వాన్నమైన పరిస్థితులలో రైతు ఉన్నాడని మనవి చేస్తున్నాను. రైతులు అష్టకష్టాలు పడి ఊడ్పు ఎరువులు వేసిన తరువాత, అన్ని చాకిరీలు చేసిన తరువాత పంట చేతికి వచ్చే సమయంలో దోమవస్తే 24 గంటలలో పచ్చటి పైరు ఎందుకూ పనికిరాకుండా, కోత కోయడానికి పనికి రాకుండా పోతుంది ఆ పరిస్థితులలో ప్రభుత్వం ఏమైనా 100 రూపాయలు ఇస్తున్నదా? ఆ రైతులకు జరిగినటువంటి నష్టాన్ని గురించి ఏమైనా 400 రూపాయలు సహాయం చేస్తున్నదా? ఈవేళ క్రాప్ ఇన్సూ్యరెన్సు లేదు. క్యాటిల్ ఇన్సూ్యరెన్సు లేదు. ఈనాడు ఒక పంట పండించుకునే మాగాణీ భూమిలో ఎకరానికి సంవత్సరానికి ఖర్చులు పోను నికరాదాయం 500 రూపాయలకు మించి రావడం లేదు. అరను జాగ్రత్తగా ప్రతిరోజు చేను దగ్గరకు వెళ్ళి చూసుకునే రైతు అయితే ఆ 18 ఎకరాల మీద 500 రూపాయల చొప్పున 9 వేల రూపాయలు మిగులుతుంది. మొట్టమొదట ఈ సింగిల్ క్రాప్ వెట్ లాండు 18 ఎకరాల మీద 21,600 రూపాయలు నెట్ ఇన్కం వస్తుందనే ప్రాతిపదికతో ఈ చట్టం పెట్టారు అప్పట్లో గుంటూరులో శ్రీ భవనం వెంకట్రామరెడ్డిగారు, భవనం జయప్రదగారు లిటరేచరు డిస్ట్రిబ్యూట్ చేసారు. అది నేను చూసాను. దానిలో ప్రొఫేసర్ కుస్రో అనేవారి ఆర్టికల్ చూసాను. దానిలో 21,600 రూపాయలు నెట్ ఇన్కం వస్తుందని చెప్పారు. ఇప్పటికైనా ఇటువంటి ఆలోచనల వల్ల ఫలితాలు చాలా స్వల్పంగా ఉంటాయని గమనించాలని మనవిచేస్తున్నాను.

చివరకు దారిద్రొంక లేనటువంటి, బస్ సౌకర్యం లేనటువంటి గ్రామాలలో ఒక మధ్య తరగతి రైతు దగ్గరకు నక్సలైట్లు వెళ్లి మెడకాయ తీసి ఒక చెట్టుకు కడుతున్నారు తప్ప హైదరాబాద్‌లో, విజయవాడలో, గుంటూరులో 8, 10 సంవత్సరాలలో కనీసం 40, 50 లక్షలు సంపాదించుకున్నటువంటి వారిని చంపిన పాపాన పోలేదు. ఆ విధంగా 30, 40, 50 లక్షలు సంపాదించుకున్న వారు కొంతమంది ఉన్నారు. కేవలం బ్లాక్ మార్కెట్ ద్వారా, దొంగ డబ్బు చెలామణి చేయడం ద్వారా, డైరక్టుగా కాని ఇన్ డైరక్టుగా కాని అధికారంతో భాగస్వామ్యం పొంది, కంట్రాక్టులు చేసి కోట్లు సంపాదించిన వారు ఉన్నారు. వారిని ఎవరినీ నక్సలైట్లు చంపిన పాపాన పోలేదు. లేక నీతినియమాలు లేకుండా అడ్డగోలుగా కోట్లు సంపాదించిన రాజకీయ నాయకులను కాని నక్సలైట్లు చంపిన పాపాన పోలేదు, రైతు మీద ఏ రకంగా దాడిచేయాలనదే మనస్తత్వం తప్ప మరొకటి కాదు, ఆ క్లాసును స్ట్రెంగుల్ చేయడానికి చేస్తున్నారు. ఈ రోజున గ్రామాల లోని వ్యవసాయ కార్మికులకు సాంఘిక జీవనం చాలా దుర్భరం అవుతున్నది. ఒక వ్యవసాయ కార్మికుని కుమార్తెకు కాని భార్యకు కాని సుస్తీచేసి గవర్నమెంటు జనరల్ హాస్పిటల్‌కు తీసుకొని వెళ్లాలంటే ఏ నేషనలైజ్డు బ్యాంకు కాని కోఅపరేటివ్ సొసైటీ కాని 200 రూపాయలు ఇస్తున్నదా? కాని అతను ఎవరి పనిపాటలలోకి వెళుతున్నాడో ఆ రైతుకు దగ్గరకు వెళితే 200 రూపాయలు చేబదులుగా ఇచ్చే పరిస్థితి ఉంది. అది మా ఏరియాలో ఉంది. తెలంగాణా ప్రాంతం గురించి నాకు తెలియదనుకోండి.

చైర్మన్:— ఈ తీర్మానానికి అనుగుణంగా మాట్లాడితే బాగుంటుంది. రైతాంగం యొక్క శ్రేయస్సు గురించే మాట్లాడకూడదని కాదు. దానికి సంబంధించినంతవరకు మాట్లాడితే బాగుంటుంది.

Sri V. Sobhanadreswara Rao:— I am opposing certain points made in the resolution; I am in agreement with some other points in the resolution. I am bringing that to your kind notice.

శ్రీ సి. జంగారెడ్డి:—పాయింటు ఆఫ్ ఆర్డర్. ఏ రిజల్యూషనును అయినా మూవర్ తన అభిప్రాయం చెప్పిన తరువాత దానిని వ్యతిరేకించేవారు ఉంటే వారు తమయొక్క అభిప్రాయాలను చెప్పవచ్చు కదా?

మిస్టర్ చైర్మన్:—ఇది వ్యవసాయ కూలీలయొక్క స్థితిగతులను మెరుగు పరచడానికి పెట్టిన తీర్మానం. ఇది రెండవదానికి విరుద్ధం కాదు.

శ్రీ సి. జంగారెడ్డి:—వ్యవసాయ కూలీలకు జీతాలు పెంచాలంటే వ్యవసాయదారులమీద బర్డెన్ పడుతుందనే ఇంప్రెషన్ కలిగించడానికి వారు దానిని వ్యతిరేకిస్తున్నారు.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:—అది కాదు. In the beginning itself I have read. You might also be aware of the particular sentence in this resolution for which I could not express my agreement.

ఈవేళ ఆ వ్యవసాయ కార్మికునికి అత్యవసరంగా డబ్బు కావలిస్తే ఏ బ్యాంకు అయినా ఆర్థిక సహాయం చేస్తున్నదా అంటే లేదు. అతనికి ఒక రైతు సహాయం చేస్తున్నాడు. కాని ఈవేళ గ్రామాలలో రైతుకు, కూలి మధ్య లోగడ ఉన్న సంబంధాలు పోయాయి. వారిమధ్య చాలా అగాధం ఏర్పడి ఉంది. ఇది పట్టణాలలో ఉండేవారికి కాని అధికారంలో అందలాలు ఎక్కేవారికి కాని తెలియదు. ఇప్పుడు ఉన్నటువంటి ఈ పరిస్థితిని ఇంకా తీవ్రతరం చేసే ఆలోచనలను విరమించుకోవాలని మనవిచేస్తున్నాను. నూటికి 50 మందిగా ఉన్న వ్యవసాయ కార్మికుల పరిస్థితిని మెరుగుపరచాలన్నప్పుడు ఒక పని చేస్తే బాగుంటుంది. ఈనాటికి కొన్ని వేల ఎకరాలు కల్టివబుల్ కాకుండా ఉన్న భూమి ఉంది. ఆ భూములన్నింటినీ పేదవారికి ఇచ్చి వాటిని సాగులోనికి తీసుకొని రావడానికి ఫైనాన్సియల్ అసిస్టెన్సు ఇస్తే బాగుంటుంది. ఆ విధంగా ప్రయత్నం చేస్తే బాగుంటుంది. ఇప్పుడు ఉద్రిక్తంగా ఉన్న సాంఘిక పరిస్థితిని తీవ్రం చేయడం కోసం వివిధ రాజకీయ పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయి. ఆ విధంగా ఇప్పుడు కొన్ని జిల్లాలలో జరుగుతున్నది. అమెరికాలో కేవలం 4% మాత్రమే వ్యవసాయ రంగంలో పని చేస్తున్నారు. మిగిలిన 96 మందికి వారు ఆహారధాన్యాలు పండించడమే కాకుండా దాదాపుగా ప్రపంచంలో ఉన్నటువంటి ప్రజానీకానికి కూడా గోధుమలు పంపించే పరిస్థితిని మనం చూస్తున్నాము. కేవలము వ్యవసాయ రంగములోనే ఈ ప్రజలందరినీ ఉంచలేము. తప్పకుండా వారిని ఇతర రంగాలకు డైవర్టు చేయాలనేదానితో ఎవరికీ భేధాభిప్రాయం లేదు. దీనిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు, ప్రతి గ్రామంలోనూ కూడా, కుటీరపరిశ్రమలు పెట్టడం ద్వారా, చిన్న పరిశ్రమలు పెట్టడం ద్వారా, వాటిని ప్రోత్సహించడం ద్వారా, ఈ వేళ గ్రామంలో ఉన్నటువంటి, సంవత్సరానికి కొన్ని నెలలు మాత్రమే పనిఉంటే మిగిలిన నెలలలో ఖాళీగా ఉంటున్న వ్యవసాయ కార్మికులకు జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కోసం మనం కృషి చేయాలి. తప్పనిసరిగా వారియొక్క జీవన ప్రమాణాన్ని అట్లాగే ఈ నాటి ధరవరలను తప్పనిసరిగా దృష్టిలో పెట్టుకొని ఒక కుటుంబం కనీసం ఒక మాదిరిగా అయినా ఆరోగ్యకరంగా వారి జీవనం వెళ్ళదీసుకోవాలి అంటే ఆ కుటుంబానికి ఎంత ఆదాయం ఉండాలి అనే లెక్కలో తప్పనిసరిగా వారియొక్క మినిమమ్ వేజస్ నిర్ణయించాలి. ఈ వేళ ఉన్న మినిమమ్ వేజ్ ప్రకారంగా కనుక చూసినట్లయితే డెల్టా ఏరియాల్లో మాత్రం గవర్నమెంటు నిర్ణయించిన మినిమమ్ వేజెస్ కన్నా ఇంకా అధికమైన వేజస్ నే యిస్తున్నారు. ఎక్కడెక్కడైతే ఇవ్వడం లేదో అక్కడ తప్పనిసరిగా ఇచ్చేట్లు అమలు చేయించాలి. అధ్యక్షా, హౌసింగు ఫెసిలిటీస్ విషయంలో ప్రస్తుతం 1-20 p.m.

గ్రామాలలో, శాసనసభ్యులుగా అందరికీ కొన్ని అనుభవాలు ఎదురయి ఉండాలి. దాదాపుగ 10 ఏళ్ళనాడు ఇళ్ళస్థలాలు ఇచ్చినవి కూడా ఈ వేళటికి భరంతు చేసుకోకుండా ఉన్నటువంటివి అనేకమైన ఇళ్ళస్థలాలు ఉన్నాయి, లోగడ ఈ ఇళ్ళస్థలాలకు అర్జీలు పెట్టించేప్పుడు ఆ ఊరిలో ఒక రింగులీడరుగారు అయిఉండేవారు. ఆ యనగారు ఒక అర్జీ తయారుచేయడం, ఎవరైవరైతే 2 రూపాయలు

ఇస్తున్నారో వారి అందరితోను సంతకాలు పెట్టించడం. ఆ అర్జీపైన వెళ్ళి ఆర్. డి. ఓ. భూమి ఎక్వయిర్ చేయడం అందరికి పట్టాలు ఇవ్వడం. అధ్యక్షా, కొంతమంది ప్రభుత్వం నుంచే రెండు ఊరుల్లో ఇళ్ళస్థలాలు పొందిన వారు వున్నారు. వాస్తవంగా 2 1/2 ఎకరాలు పొలం వుండి వేరే ఇల్లు వున్న మనిషికి కూడా స్థలం వచ్చింది. ఇప్పుడు మా గ్రామంలో కొన్నిచోట్ల ఆ తగాదాలు మేము చూస్తున్నాము. అర్జీలు పెట్టాము. వారు వచ్చి చెప్పిన దానిమీదట ఆర్.డి.ఓ. గారికి కంప్లయింట్ కూడా ఇచ్చాము. గవర్నమెంట్ తరఫున యిచ్చిన స్థలాలలోనే రెండుచోట్ల పొందినవారు వున్నారు. నేను ఎందుకు మనవిచేస్తున్నాను అంటే ఆ ఎక్వయిర్ చేసిన పొలాలలో పంటలు వేయడానికి వీలు లేదు; పంటకు పంటనష్టము అవుతూ కనీసం ఈ ఇళ్ళస్థలాలు పొందిన వారు వారి ఇళ్ళ స్థలాలు భరంతు చేసుకొని దాంట్లో ఇళ్ళు వేసుకునే ఆలోచనలు కూడా చాల స్వల్పముగా జరుగుతున్నాయి, జనతా ప్రభుత్వం పుణ్యమా అని ఈ ఫుడ్ ఫర్ వర్క్స్ ప్రోగ్రాము క్రింద ఇళ్ళస్థలాలు భరంతు చేసుకోవచ్చు, దాదాపు ఒక్కొక్క ప్లాటుకి 600, 800, 1,000 రూపాయలు విలువ కలిగినటువంటి బియ్యాన్నిగాని గోధుమలుగాని ఇవ్వడము జరిగింది. ఇంత సహాయం చేసినప్పటికి కూడా ఇళ్ళ స్థలాలు భరంతు చేసుకోనటువంటి మనిషి క్రింద ఈ వేళ ఆ స్థలం ఎందుకు ఉండాలి అని చెప్పి మనం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఆ గ్రామంలోనే ఇంకా ఇళ్ళస్థలాలు లేక బాధ పడుతున్న హరిజనులుగాని, గిరిజనులుగాని వెనుకబడిన ప్రజలు కానివ్వండి, లేకపోతే తతిమా వర్ణాలలో అయినా సరే వాస్తవంగా ఇళ్ళస్థలాలు లేకుండా బాధపడుతున్న పేద వారు ఎవరైతే ఉన్నారో వారికి ఇచ్చే ఆలోచన మనం చేయవలసిన అవసరము ఉందని నేను మనవిచేస్తున్నాను. అట్లాగే ఈ అగ్రికల్చరల్, వ్యవసాయ కార్మికులకు పని లేని రోజులలో ఒక కిలో రైసు గాని, ఒక రూపాయగాని ఇవ్వాలి అనే ప్రతిపాదన మంచిదే. వాస్తవానికి అధ్యక్షా, జనతా గవర్నమెంటే ప్రత్యేకముగా ఈ గ్రామాలలో ఉన్నటువంటి, నూటికి 60 మందిగా ఉన్నటువంటి బిలోది పావర్టీ లైను ఉన్న పేద ప్రజల గురించే ఈ పనికి ఆహారం పథకం పెట్టడం జరిగింది. వాళ్లకు పని లేని రోజులలో కొంత పని చేయించి వారికి ఈ ఆహారధాన్యాలు అందజేసి వాళ్ల కుటుంబ సభ్యులు అందరికి స్టార్వు ఇవ్వవలసిన పనిలేకుండా ఏర్పాటు చేసింది. జనతా గవర్నమెంటు చేసింది ఆ పని అయితే ఇందిరా గాంధీగారు బయలుదేరి నేను ఉంచినటువంటి నిలవలు అన్ని జనతా వారు కరిగించేశారు, కరిగించేశారు అని గోల పెట్టినటువంటి విషయం మీకు తెలియనిది ఏమీ కాదు. ఇది చాల దురదృష్టకరమైన విషయం. ఏ హరిజన ఓట్లతో పేదవారి ఓట్లతో అయితే ఆవిడ అధికారానికి వచ్చిందో—ఈ వేళే కాదు లోగడ కూడా అంతే జరిగింది—అటువంటి వాళ్ళ ఉపయోగము కోసము ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాము క్రింద జనతా గవర్నమెంటు దాదాపు రెండువందల కోట్ల రూపాయల ఆహార ధాన్యాలు పంపించితే, మొట్టమొదటిసారి ఈదేశ చరిత్రలో, ఆహార ధాన్యాల నిల్వలు అన్ని అయిపోయాయని ఇందిరాగాంధీ విమర్శించినసంగతి మీకు

తెలియనిది ఏమీ కాదు. కాని ఇప్పటికయినా ఈ పనికి ఆహారం పథకాన్ని లోగడకన్నా ఇంకా ఎక్కువ స్థాయిలో సమర్థవంతంగా, మనకు వచ్చినటువంటి కొన్ని లోటుపాట్లు లేకుండా కనుక అమలు జరిగినప్పుడు నిప్పనిరిగా పేదవాడికి పని దొరుకుతుంది, పేదవాడికి సహాయం దొరకుతుంది కమ్యూనిటీ ఎసెట్స్‌ని కూడా మనం ఏర్పాటు చేసుకోడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఒటువంటి ఆలోచన చేయవలసిందిగా నేను మనవిచేస్తున్నాను. మీరు నాకు ఈ అవకాశం కలిగించినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఎర్రియ్య (భద్రాచలం) :— అధ్యక్షా, ఈ సంవత్సరం ఏజన్సీ ప్రాంతంలో వర్షాలులేని సందర్భంలో అక్కడ ఉన్నటువంటిరైతాంగానికి అక్కడ ఉన్నటువంటి పేదప్రజానీకానికి చాలపంటలునష్టపోయి చాలఇబ్బందులు పడుతున్న సందర్భంలో ప్రధానంగా అక్కడ మంచినీళ్ళ సమస్య చాల దారుణంగా ఉంది. ఆ ఏజన్సీ ప్రాంతంలో మంచినీళ్లు లేక చాలమంది పేద ప్రజానీకం బాధపడుతున్నారు. అందుచేత మన ప్రభుత్వం అక్కడ మంచినీళ్ల సమస్యను పరిష్కరించవలసినదిగా కోరుతున్నాను. అక్కడ పంటలు పోయిన సందర్భంలో అక్కడ ఉన్నటువంటి బ్యాంకుల ద్వారా రుణాలుగాని ఇతర రుణాలుగాని ఆ రుణభారాన్ని వారు తీర్చలేని స్థితిలో ఉన్నారు. వారికి సరిఅయిన గిట్టుబాటు ధర రావడం లేదు. ప్రభుత్వం వారికి సరి అయిన గిట్టుబాటు ధర ఇవ్వలేని పరిస్థితిలో ఉంది. ఇంతకు ముందు ఈ బడ్జెటు పైన అనేకమంది మిత్రులుమాట్లాడారు. 30 సంవత్సరాలు అయి కాంగ్రెస్ గవర్నమెంట్ ఉన్నా మనకు ఈ మంచినీళ్ళ సమస్య తీరని సమస్యగా ఉంది. అట్లాగే ఏజన్సీ ప్రాంతంలో రోడ్డు సౌకర్యాలు లేవు. బస్సు సౌకర్యం లేదు. హాస్టల్ సౌకర్యం లేదు. అటువంటి సౌకర్యాలు ఏమిలేకుండానే మేము ఇది చేశాము అది చేశాము అని పెద్ద కబుర్లు చెప్పడం మంచిదికాదు. మేము ఇంతవరకు చేశాము, ఇంతవరకు చేయలేకపోయాము, ఇంకా చేయవలసిన కార్యక్రమాలు ఉన్నాయి చేస్తాము అని చెప్పుకోవడం మంచిదిగాని అది చేశాము ఇది చేశాము అని చెప్పడం సమంజసంకాదు. గిరిజన ప్రాంతంలో అక్కడ ఉన్నటువంటి ఫారెస్టు డిపార్టుమెంటువారు చేస్తున్న అన్యాయాలు మీ దృష్టికి తెస్తాను. వారికి గవర్నమెంటు షెడ్యూల్ ఆఫ్ రేట్స్ నిర్ణయించి అమలు జరపలేకపోతున్నది. గత సంవత్సరం నేను కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు గారికి నేను వ్రాసాను. దానిపైని అది రహస్యము ఆ రేటుని ఎప్పుడూ కూడా చెప్పడానికి వీలు లేదు అనిచెప్పి ఆయన నాకు తిరిగి వ్రాస్తే నేను గవర్నరుగారికి వ్రాసిన సందర్భంలో షెడ్యూల్ ఆఫ్ రేట్స్ ఏర్పాటు అయింది. అప్పుడు నేను ఎందుకు ఈ షెడ్యూల్ ఆఫ్ రేట్స్ అమలు జరపడంలేదు అంటే అయ్యా మాకు పెర్సంటేజిలు తీసుకుంటున్నారు, కనుక మాకు వచ్చినటువంటి దాంట్లోనే మేము ఇస్తున్నాము అని క్రింద అధికారులు చెప్పారు. అక్కడ రెండు రేట్లు ఉన్నాయి. రాగింగు, ట్రంకునింగు అన్నటువంటి రేట్లు. 5 క్యూబిక్ మీటరు 10 రూపాయలు ఉంటే అక్కడ కర్రిలు నరికే కూలివాడికి రెండు రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. మిగతా డబ్బుని పట్టేస్తున్నారు. అట్లాగనే వంటచెరకుకి 2—75 పైసలు ఉంటే 2 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. ప్రభుత్వం ఇకనైనా ఈ

గిరిజనులమీద దయయుంచి ఇది లేకుండా చూస్తారని ఆశిస్తున్నాను. అక్కడ పోలీసు డిపార్టుమెంటువారు చేస్తున్న దౌర్జన్యాలు చాలా ఎక్కువగా ఉన్నాయి, కూనవరం బ్లాకులో శింగపురంలో దామయ్య, కన్నమ్మ అన్నటువంటి గిరిజన వృద్ధులు వారి ఇంటిలో ఏవో దొంగ సామానులు ఉన్నాయని చిత్తూరు పోలీసు స్టేషనులో ఉన్నటువంటి పోలీసు ఆఫీసర్సు వారిని తీసుక వచ్చి వారిని చిత్రహింసలు పెట్టి దొంగలించిన సామానులు మీ దగ్గర ఉన్నాయి చూపించమని అంటే వారు ఇంటికి వెళ్ళి చూపిస్తే వారి దగ్గర ఏమీ లేకపోయినా సరే మీరు వెయ్యి రూపాయలు ఇస్తేగాని మిమ్ములను వదలిపెట్టము అని కాన్‌స్టేబిల్సుని పంపించి వారిని చిత్రహింసలు పెట్టిన సందర్భాలు ఉన్నాయి. వారి దగ్గర దాఖలు అని వారి దగ్గర తీసుకొని ఇబ్బంది పెట్టిన సందర్భాలు ఉన్నాయి.

1-30 p.m. Mr. Deputy Speaker:—The same resolution will continue on the next Friday also. Now the House stands adjourned to meet again at 8-30 a.m. on Monday, the 3rd March, 1980.

(The House then adjourned to meet again at half past eight of the clock on Monday, the Third March, 1980).